RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 241 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, డిసెంబర్, 3, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## తెలంగాణ సమాజమే..

# మా కుటుంబం...

- మా తలరాతలు మార్చిన మీరే ఈ ప్రభుత్వాన్ని కూడా కాపాడుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అన్న సీఎం
- ప్రభుత్వంపై జరుగుతోన్న.. విషప్రచారాన్ని తిప్పికొట్టాలి
- తెలంగాణ సమాజమే మా కుటుంబమన్న రేవంత్ రెడ్డి
- ఏడాదిలోనే 50 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ: సీఎం రేవంత్
- గత ప్రభుత్వం ఏ రోజు ఉద్యోగాల భర్తీ చేపట్టలేదు




**హైదరాబాద్,డిసెంబర్,2,తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు.** నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత విద్యా, వైద్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. 7 వేల 750 మంది నర్సులకు నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఏడాదిలోపు వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాల భర్తీ చేశామని చెప్పారు. దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున వైద్యశాఖలో ఉద్యోగాలు భర్తీ చేయలేదని అన్నారు. వైద్యశాఖ బలోపేతం అయితేనే తెలంగాణ సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుంది.

హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో సోమవారం ప్రజాపాలన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. ఇందులో 108 కోసం 136 అంబులెన్స్‌లు, 102 కోసం 77 అంబులెన్స్‌లు ఉన్నాయి. 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, 24 ఫుడ్ సేఫ్టీ అధికారులకు నియామక పత్రాలు అందజేశారు. అదే విధంగా 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను, 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ సహ పలువురు నాయకులు పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108,102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు.

### 8వ తేదీన మూసీ పరివాహక ప్రాంతంలో సీఎం పాదయాత్ర

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్టనున్నారు. మూసీ ప్రక్షాళన నేపథ్యంలో ఆయన పాదయాత్రకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. నవంబరు 8న రేవంత్ రెడ్డి పుట్టినరోజు కాగా ఆ రోజున యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం అనంతరం ఆయన వలిగొండ మండలంలోని మూసీ గ్రామాల్లో పాదయాత్ర చేపట్టనున్నారు.




## తేలని విద్యుత్ బకాయిల

# అంశం..!

### విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ సీఎస్‌ల భేటీ...

- దాదాపు రెండు గంటల పాటు సాగిన అధికారుల సమావేశం
- లేబర్ సెస్ పంపకానికి కుదిరిన అంగీకారం
- డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయం





**తాడేపల్లి,హైదరాబాద్, డిసెంబర్,2,తెలంగాణ పత్రిక :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశాలపై జరిగిన రెండు రాష్ట్రాల సీఎస్‌ల సమావేశంలో మూడు అంశాలు కొలిక్కి రాగా, విద్యుత్ బకాయిల అంశం మాత్రం తేలలేదు. విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ ఏపీలోభేటీ అయింది. ఇరురాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమైంది. రూ.861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఏపీ–తెలంగాణ మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది.

# రైతుల 'ఛలో ఢిల్లీ'...

- ఢిల్లీ వెలుపలే అడ్డుకున్న పోలీసులు
- పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతుల డిమాండ్
- 'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు
- నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు



### రైతుల ఆందోళనతో ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు

పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు. అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు... రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన కారణంగా ఢిల్లీ–నోయిడా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.

## రంగారెడ్డి జిల్లాలో

# లారీ బీభత్సం..



### కూరగాయాల వ్యాపారులపైకి దూసుకెళ్ళిన లారీ - 10 మంది దుర్మరణం..!



రంగారెడ్డి,డిసెంబర్ 02,తెలంగాణ పత్రిక : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజ్ వద్ద నేడు ఘోర రోడ్డు ప్రమాదం చోట చేసుకుంది.. అదుపు తప్పిన లారీ ఇక్కడ కూరగాయల అమ్మేవాళ్లపైకి దూసుకెళ్లింది. ప్రాథమిక సమాచారం ప్రకారం 10 మంది వరకు మృతి చెందారు.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులంతా కూరగాయలు అమ్ముకుంటున్న వారేనని పోలీసులు తెలిపారు. సుమారు 50 మందికి కాళ్లు, చేతులు విరగడంతో అక్కడ భీతావహ పరిస్థితి నెలకొంది. బాధితులంతా నడవలేని పరిస్థితిలో ఉన్నారు.

### మహారాష్ట్ర సీఎం ఎంపికపై బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం!



ముంబయి,డిసెంబర్ 02: మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. మహా సీఎంని ఎంపిక చేసేందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ , బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీని పరిశీలకులుగా నియమించింది. డిసెంబర్ 3 జరిగే బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. ఆ భేటీకి వీరద్దరూ హాజరుకానున్నారు. పార్టీ శాసనసభా పక్ష సమావేశానికి పరిశీలకులుగా వ్యవహరించనున్నారు.. అలానే, శాసనసభా పక్షనేతగా దేవేంద్ర ఫడ్నవీస్ ను ఎన్నుకునే ఛాన్స్ ఉంది. కాగా.. ముంబైలో జరిగే బీజేపీ సమావేశానికి ఆపార్టీ ఎమ్మెల్యేలందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అధిష్ఠనం పేర్కొంది. ఇకపోతే, మహారాష్ట్ర సీఎం ఎంపికపై మహాయుతి పెద్దల కసరత్తు కొనసాగుతూనే ఉంది. సోమవారం జరగాల్సిన మహాయుతి కూటమి భేటీ జరగలేదు.

## పార్లమెంట్‌లో రాజ్యాంగంపై

# చర్చకు తేదీలు ఖరారు

ముంబయి,డిసెంబర్ 02: పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకువిపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే వారం రాజ్యాంగంపై చర్చకు లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరూ అంగీకరించారు. స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం రాజ్యాంగంపై చర్చ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ప్రకటించారు. లోక్‌సభలో డిసెంబర్ 13, 14 తేదీల్లో, రాజ్యసభలో 16, 17 తేదీల్లో జ్యాంగంపై చర్చ జరుగుతుందని స్పష్టం చేశారు. చర్చ అనంతరం రాజ్యాంగంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నట్లు తెలిసింది.పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఐదు జులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది.ఎలాంటి చర్చలూ జరగకుండానే వాయిదాలు పడుతుండటంపై విపక్ష కూటమి ఎంపీలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదానీ వ్యవహారం, మణిపూర్ పరిస్థితి, సంభాల్ ఘటన, అజ్మీర్ ఘటన, నిరుద్యోగంమొదలైన అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరుకుం టు న్నాయని,కానీ ప్రభుత్వానికి మాత్రం వీటిపై చర్చ ఇష్టంలేదని విమర్శి స్తున్నారు. వీటితోపాటు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రెండు రోజులపాటు రాజ్యాంగంపై ప్రత్యేకంగా చర్చ చేపట్టాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని, అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినా ఎప్పుడు చర్చ చేపడుతారనే విషయం మాత్రం ఇంకా వెల్లడించలేదని జైరామ్ రమేష్ మండిపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజ్యాంగంపై చర్చకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో సమావేశమయ్యారు.

# నక్సల్స్ మృతదేహాలను వారి బంధువులకు చూపండి

## హైకోర్టు ఆదేశం...




**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ములుగు జిల్లాలో నిన్న జరిగిన మావోయిస్టుల ఎన్ కౌంటర్ పై పౌరహక్కుల సంఘం నేడు హై కోర్టులో నేడు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.. దీనిపై నేడు విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయవాది వాదించారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసే కాల్చి చం పారన్నారు న్యాయవాది. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు న్నాయన్న న్యాయవాది.. మృతదేహాలను కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం కోసం తరలించారన్నారు. ఎన్‌హెచ్ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది తన వాదన వినిపిస్తూ, అడవిలో పోలీసుల భద్రత దృష్ట్యా మృతదేహాలను వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించామన్నారు.. కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారన్నారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియో తీశారని కోర్టుకు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనల విన్న న్యాయస్థానం అయితే మృతదేహాలను రేపటి వరకు మార్చురీలో భద్రపర్చాలని పోలీసులకు ఆదేశం ఇచ్చింది.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు..

న్యూఢిల్లీ,డిసెంబర్ 02:రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ వచ్చే ఏడాది జనవరిలో భారత్‌లో పర్యటించ నున్నారు. అయితే, ఇప్పటి వరకు తేదీ ఖరారు కాలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు.. పుతిన్ భారత పర్యటనకు వస్తున్నారు. ఈ మేరకు రష్యా రాయబార కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. క్రెమ్లిన్ అధికార ప్రతినిధి యూరీ ఉషాకోవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదికోసారి సమా వేశంలో కావాలని నేతలు ఒప్పందం చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీ నుంచి ఆహ్వానం అందిందన్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో పర్యటన తేదీ ఖరారయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలయ్యాక పుతిన్ భారత్‌లో పర్యటించనుండడం ఇదే తొలి సారి కానున్నది. ఈ పర్యటన పుతిన్‌కు ఎంతో కీలకం కానున్నది.

# గులాబీ "గుబాళించేనా"..!?

**- మండల ఏర్పాటు సాధకులు ఎక్కడ..!?**
**- మండలం ఇచ్చిన పార్టీకి ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేరా..!?**
**-క్యాడర్ ని కాపాడే లీడర్ ఎవరు.!?**
**సీనియర్లంతా "స్క్రిప్ట్" రాస్తున్నారా.!?**
**- గులాబీల "గుంపు" వ్యూహంతో ఉందా..!?**
**వలసల ప్రభావం పార్టీ పై ఉందా..!?**

**కుకునూరుపల్లి, డిసెంబర్ 02,(తెలంగాణ పత్రిక):** ఒకప్పుడు కుకునూరుపల్లి మేజర్ గ్రామపంచాయతీ గ్రామం, నేడు కుకునూరుపల్లి మండల కేంద్రగా ఏర్పడింది. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం మేజర్ గ్రామ పంచాయతీగా ఉండబడే ఈ గ్రామం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఇటీవల నూతన మండల కేంద్రంగా ఏర్పడింది. మండల ఏర్పాటు సాధకులు ఎక్కడ..!? "అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు" అన్న నానుడి తెలంగాణ ప్రాంతంలో ఉంది. అలాంటి పరిణామాలే ఈ మండలం ఏర్పాటు ప్రక్రియలో చోటు చేసుకున్నాయి. కుకునూరుపల్లి మండలం ఏర్పాటు అనేది ఇక్కడి ప్రజల చిరకాల వాంచ. ప్రజల ఆకాంక్షల మేరకు ఇక్కడి నాయకులు కొందరు ఆనాటి సిఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి మండల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. మండలం ఏర్పాటు కోసం అన్ని గ్రామాల ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు తమ నిరసనను ప్రభుత్వానికి తెలిసేలా చేసారు. ఇది ఒక్కరి చొరవతో ఏర్పాటు ఐన మండలం కాదు. ఎవరు కూడా తమ వ్యక్తిగత ఖాతాలో వేస్కునే ప్రయత్నం చేసిన అది పొరపాటే అవుతుంది. అందులో కీలక పాత్ర పోషించిన నాయకులు కొందరు ఇప్పటికి కూడా బిఆర్ఎస్ పార్టీని పట్టుకొని ఉండడం విశేషం. మండల ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, ఆనాటి మంత్రి హరీష్ రావుకి అనుంగు అనుచరులుగా ఉన్న వ్యక్తులు పార్టీ ఓటమితో పెద్దగా కనిపించడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో రవాణా సౌకర్యం లేని కొండపాక మండలానికి వెళ్తుండేవారు. అలాంటి సుదీర్ఘ కాలం సమస్యను నాటి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఆ నాయకులను ఈ మండల ప్రజలు గుర్తు చేసుకోవడం చిత్తశుద్ధితో నాయకులు ప్రజలకు చేసే సేవను సూచించే తార్కణం.క్యాడర్ ని కాపాడే లీడర్ ఎవరు.!?కుకునూరుపల్లి మండలం ఏర్పడ్డాక మండలంలో ఉన్న అన్ని పార్టీలు మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. ఉద్యమ పార్టీ, పదేళ్ళ అధికారంలో ఉన్న పార్టీ హయాంలో మండలం ఏర్పాటుకు కృషి చేసిన పార్టీకి మండల కమిటీ లేకపోవడంతో ఇతర పార్టీల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. పక్క మండల నాయకుల ఆధ్వర్యంలోనే ఇక్కడి పార్టీ వ్యవహారాలు కొనసాగడంతో కార్యకర్తలు నిరుత్సాహ పడుతున్నారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న తరుణంలో మండల పార్టీ కమిటీ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలు అభిప్రాయడుతున్నారు. మండలంలో సీనియర్లుగా ఉన్న నాయకులు నూతన మండల కమిటీ ఏర్పాటుకు ఎలాంటి చొరవ చూపుతారో, మండలం పార్టీ బాధ్యతలు మోసే నాయకుడు ఎవరో భవిష్యత్తులో బిఆర్ఎస్ నాయకుల నిర్ణయమే సమాధానం చెప్పాలి.సీనియర్లంతా "స్క్రిప్ట్ "రాస్తున్నారా..!?ఉమ్మడి కొండపాక మండలంలో ఉన్న కుకునూరుపల్లి నూతన మండలంగా ఏర్పడింది, ఐనా బిఆర్ఎస్ పార్టీకి ఈ ప్రాంతంలో నాయకుల, కార్యకర్తల కొదవ లేదు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. ఇక్కడి శాసనసభ్యుడు, నాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కావడం గమనార్హం. అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన సీనియర్లను పార్టీ ఓటమి నిరాశపర్చింది. ఎంపీటీసీగా, ఎన్ ఆర్ఈజీఎస్ నామినేటెడ్ పదవిలో పనిచేస్తూ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలుగా ఉన్న కోల సద్గుణ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి మంత్రి హరీష్ రావు సహకారంతో పేద ప్రజలకు వైద్య సేవలు అందించే క్రమంలో చాలా కృషి చేసారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల వ్యవహారంలో నిరంతరం శ్రమించి, పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు పంపి వైద్యం చేయించడంలో కృతకృత్యులు అయ్యారు. మరో సీనియర్ నాయకుడు దేవిరవీందర్ దళిత ఉద్యమాలతో రాజకీయాలలోకి వచ్చి, పేద ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో వైస్ఎంపీపీగా కీలకంగా వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేశారు. హరీష్ రావుకి సన్నిహితంగా ఉండే వీరిద్దరూ పార్టీ ఓటమితో పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేదు. రాజకీయంగా వీరు సైలెంట్ అయ్యారని కొందరు అంటుంటే, లేదు రానున్న స్థానిక ఎన్నికలకు సంబంధించి "స్క్రిప్ట్" రెడీ చేస్తున్నారని వీరికి సన్నిహితంగా ఉండే కొందరు అంటున్నారు. వీరు ఎలాంటి స్క్రిప్ట్ తో ముందుకు వస్తున్నారో తెలియాలంటే మరి కొన్నిరోజులు వేచి చూడాల్సిందే.గులాబీల "గుంపు "వ్యూహంతో ఉందా.!? వలసల ప్రభావం పార్టీపై ఉందా.!?పార్టీని నాయకులు వదులుకోవడం సహజం, కానీ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని చెప్పుకోవడానికి కుకునూరుపల్లి మండల బిఆర్ఎస్ "బలగమే" ప్రత్యక్ష సాక్ష్యం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హంగు, ఆర్భాటం చేసిన నాయకులు కొందరు పార్టీ ఓటమి అనంతరం పార్టీ ఫిరాయించారు. స్వరాష్ట్రంలో జరిగిన తొలి పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పేరుతో గెలిచి, ఐదేళ్లు ఒక వెలుగు వెలిగి పార్టీ ఫిరాయించారని కార్యకర్తలు, ప్రజలు చర్చించుకుంటున్నారు . నాయకులు వెళ్లినంత మాత్రాన కార్యకర్తలు పార్టీ మారరన్న దానికి ఇక్కడ బిఆరెస్ పార్టీకి ఉన్న కార్యకర్తల బలమే నిదర్శనం. రానున్న ఎన్నికల్లో ఈ పార్టీపై ఏ పార్టీ కూడా పోటీ కాదని మరొక్కసారి తమ బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చూపడానికి కార్యకర్తలు రంగం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తుంది. ఈ పార్టీలో ఉన్న నాయకులకు అంగ, అర్థ బలాలు కూడా తక్కువేమీలేవు. అధికారం అనుభవించిన వారు పార్టీని వదిలి వెళ్లినా ఇప్పుడున్న నాయకులు పార్టీపై ఉన్న ప్రేమతో అలాగే పార్టీలో కొనసాగుతున్నారు. నాయకులు పార్టీని వదిలి వెళ్లడం సహజమని, వారు పోతే నాయకులను తిరిగి ఎలా తయారు చేయాలో ఉద్యమ పార్టీకి తెలుసని పార్టీ కార్యకర్తలు




బాహటంగానే చెపుతున్నారు. వలసల ప్రభావం ఈ పార్టీపై పెద్దగా లేనట్టుగా కనిపిస్తుందన్న వాదన వినిపిస్తుంది.మండలం ఏర్పాటు చేసిన పార్టీకి ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా.!?బిఆర్ఎస్ హయాంలో కుకునూరుపల్లి మండలంను ఏర్పాటు చేసినా.. ఇక్కడి ప్రజలు రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ స్థానాన్ని బిఆర్ఎస్ కు కట్టబెడతారా.. లేదా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతుంది. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పట్ల కృతజ్ఞత చూపెట్టుకుంటారా లేదా అనేది చూడాలి. ఇక్కడ పార్టీ బలంగా ఉంది, అయితే ఇక్కడ చాలా మంది పెద్ద నాయకులు ఉన్నా కారు పార్టీని నడిపే డ్రైవర్ లేదు. ఒకవేళ కారు పార్టీ లీడర్లు ఏకతాటిపై వచ్చి మండల కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తే మాత్రం, బలం లేని అధికార పార్టీకి గడ్డు పరిస్థితిలు తప్పవు అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. బిఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణ కాలమే నిర్ణయం చేయాలి.

## గణితం జీవితంలో భాగం

**-నంగునూరు మండల విద్యాధికారి దేశిరెడ్డి**






**నంగునూరు, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)**:గణితం జీవితంలో ఒక భాగం అని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరు ఉన్నత పాఠశాల(కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ దేశ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం వేగం, ఖచ్చితత్వాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని చెప్పారు. గణితంలో ప్రతిభ కనబరిచిన వారు మిగిలిన విషయాల్లోనూ ప్రతిభ చూపుతారని తెలిపారు. విద్యార్థు లు ప్రతిభా పరీక్షలను రాయడం ద్వారా తమలోని అభ్యసన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ప్రతిభా పరీక్షల్లో అడుగుతున్న ప్రశ్నల సరళికి అనుగుణంగా విద్యార్థులు పొరపాట్లను సరిదిద్దుకొని మరింత మెరుగైన ఫలితం కోసం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు పెద్ద లక్ష్యం పెట్టుకుని అందుకనుగుణంగా కృషి చేయాలని చెప్పారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, నాగార్జునరెడ్డి, తెలంగాణ గణిత ఫోరం మండల శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ లతో కలిసి గణిత ప్రతిభా పరీక్షా పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, వంశీకృష్ణ, రాజు, అంబిక, చిప్ప దత్తాద్రి, యుగంధర్ రావు, ఎండి అహ్మద్, సంగీత తదితరులు పాల్గొన్నారు ఈ ప్రతిభా పరీక్షలో గడ్డం లిఖిత్ రెడ్డి(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు), పిల్లి శ్రీజ(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెట) మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని, బెజుగామ అనుస్మిత(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్ల మల్యాల) ద్వితీయ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా విజేతలకు ధ్రువ పత్రాలను, మెమెంటోలు అందించారు.

## పేదల విద్యాభివృద్ధికి కృషి చేయడం ప్రశంసనీయం

**-మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ**

**కొండపాక, డిసెంబరు 2, (తెలంగాణ పత్రిక)**:ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు భవిష్యత్తు పోటీ పరీక్షలకు సంసిద్ధులను చేయాలనుకోవడం, అందుకు అయ్యే వ్యయాన్ని స్వచ్ఛందంగా భరిస్తూ ముందుకు రావటం ప్రశంసనీయమని కొండపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ అన్నారు. లీడ్ లైఫ్ సంస్థ వ్యవస్థాపకుడు కోణం శ్రీకాంత్ మిత్ర బృందం చేస్తున్న విద్యా దానము అభినందనీయం అన్నారు. ఆ సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోటీ పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందించడం వారి నిస్వార్థ సేవలకు తర్కాణం అని పేర్కొన్నారు. దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ మాజీ అధ్యక్షుడు పాత్రికేయుడు వడ్లకొండ శ్రీనివాస్ తో కలిసి స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో 6, 7, 8 తరగతి లాగా విద్యార్థులకు ఫైండర్ స్టడీ మెటీరియల్ పరీక్షకు విద్యార్థులకు అందించారు. అందుకు ఉపయోగపడే పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ లైఫ్ సంస్థ ఆర్గనైజర్ పంద రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**- స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.**

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్02(తెలంగాణ పత్రిక)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బండతిమ్మాపూర్ లో కోకాకోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ ను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తుంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, గాలిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**- ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్**
**- విద్య, వైద్యం, ఉపాధి గృహం, భూమి ప్రభుత్వం ఉచితంగా అందించాలి**

**సిద్దిపేట,డిసెంబర్02(తెలంగాణ పత్రిక):**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షకు అధ్యక్షులు బోయిని సదన్ మహారాజు సోమవారం హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సదన్ మహరాజ్ మాట్లాడుతూ ముఖ్యంగా 5 డిమాండ్స్ ను ప్రభుత్వం ముందు పెట్టారు. విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి నీ ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా అందిచాలన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబు, రాష్ట్ర నాయకురాలు బిట్ల జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు, జిల్లా నాయకులు ప్రసన్న, ఎల్లన్న, సతీష్, అంజిబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వాములు పాదయాత్ర

**మంగపేట,డిసెంబర్, 02(తెలంగాణ పత్రిక)**మంగపేట మండలం రమణక్కపేట గ్రామం నుండి మల్లూరు శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దకు పాదయాత్ర చేసిన అయ్యప్ప స్వాములు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి రమణక్కపేట హనుమాన్ టెంపుల్ వద్ద నుండి మల్లూరు హేమచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దకు నడుచుకుంటూ వెళ్లి చింతామణి జలపాతం వద్ద స్నానాలు చేసి మల్లూరు శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో పూజలు జరిపించుకోవడం జరిగింది ఇందులో భాగంగా కన్యాసాములు గురు స్వాములు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వినోద్ గురుస్వామి నాగరాజు గురుస్వామి పూర్ణచందర్ కన్య స్వామి మద్దెల వెంకటేష్ కన్న స్వామి అన్నే బోయిన నరేందర్ కన్నస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది



## రోడ్డుకు డివైడర్ల మధ్యలో ఉన్న కొనో కార్పస్ చెట్లను తీసివేయాలి

**ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)**:రోడ్డుకు డివైడర్ల మధ్యలో ఉన్న కొనో కార్పస్ చెట్లను తీసివేయాలనిఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలోని రోడ్డులో డివైడర్ల మధ్యలో ఉన్న కొను కార్పస్ చెట్లను వెంటనే తీసివేయాలని ఈ చెట్ల వల్ల జరిగే నష్టాలు చాలా ఉన్నాయని శ్వాసకోశ వ్యాధులు, వాటి వేర్లు భూమిలోకి వెళ్లి భూగర్భ జలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఎన్నోసార్లు వినతి పత్రాలు, ఎమ్మార్వో , ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, ఎఫ్డిఓ, కలెక్టర్, ఎమ్మెల్యే ఎంపీ లకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా ఎవరు స్పందించకపోవడం బెల్లంపల్లి ప్రజల ప్రాణాల మీద శ్రద్ధ,లేకపోవడమేనని తెలిపారు. బెల్లంపల్లి 34 వార్డులలో గెలిచిన ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు కూడా స్పందించి కోన కార్పోస్, చెట్లను నరికి వేసే విధంగా బెల్లంపల్లి పట్టణ ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కౌన్సిలర్స్ సమావేశం ఏర్పరచుకొని ఈ చెట్టు నరికే విధంగా సహకరించగలరని కోరడం జరిగింది. లేనియెడల ఎంసిపిఐయు తరఫున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



## జన్మదిన వేడుకలో పాల్గొన్న సోలిపేట

**- చిన్నారిని ఆశీర్వదించిన సోలిపేట**

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్02(తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మండలం గోసాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నర్సింలు మనుమరాలు జన్మదిన వేడుకను అక్బర్ పేట- భుంపల్లి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన అత్తూ ఇమామ్

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక)**:గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బండ తిమ్మాపూర్ లో సోమవారం కోకాకోలా కంపెనీ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తూ ఇమామ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# ప్రకృతి విధ్వంసం తక్షణ మేలుకొలుపే మార్గం

ప్రపంచ మానవాళి ఇప్పుడు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ప్రకృతి విధ్వంసం. పర్యావరణ మార్పుల ద్వారా ఎదురవుతున్న సమస్యలు, అకాల వర్షాలు, వరదలు, విపరీతమైన ఎండలు,మారుతున్న రుతువులు ఇదీ ప్రస్తుతం ప్రపంచ పరిస్థితి. ఎడారుల్లో వరదలు వస్తున్నాయి, హిమాలయాల్లో మంచు మాయమవుతున్నది. ఓవైపు నగరాలు మునిగి పోతున్నాయి. మరోవైపు గ్రామాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. రుతువులు గతి తప్పుతున్నాయి. కరోనా వంటి కొత్త జబ్బులు భయపెడు తున్నాయి. వీటన్నింటికీ మూలం అంతరిస్తున్న అడవులు, కనుమరుగవుతు న్న పచ్చదనం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కృషి హైదరాబాద్ సిగలో మరో కలికితురాయి చేరింది. 2020 సంవత్సరానికిగాను హైదరాబాద్ మహానగరం 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్'గా గుర్తింపు పొందింది. ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనాభా విపరీతంనైజేషన్, అర్బోర్ డే ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్‌కు ఈ పురస్కారాన్నిచ్చాయి. జనాభా పెరగటమే కాదు, పెరుగుతున్న ప్రజల అవసరాల కోసం జరుగుతున్న అభివృద్ధి ప్రకృతికి గొడ్డలిపెట్టు అవుతున్నది. సహజ వనరులను విచక్షణారహితంగా వాడుతున్నా రు. మరి ఈ విధ్వంసా నికి అంతం లేదా, పౌరులుగా మన బాధ్యత ఎంతన్నది ఒక్కసారి ప్రతీ ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. మన వంతుగా ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు, పర్యావరణాన్ని కాపాడుకునేం దుకు ఎలా నడుం బిగించామన్నది ముఖ్యం. ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణ హితానికి పాటుపడాలి. నడిచే ప్రకృతి పాఠశాల: పద్మశ్రీ జాదవ్ పయంగ్ సమాజ హితాన్ని కోరుతూ చేసే నిస్వార్థ ప్రయత్నం ఆలస్యంగానైనా గమ్యాన్ని ముద్దాడుతుంది. పద్మశ్రీ, ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన జాదవ్ మొలాయ్ పయంగ్ ప్రయాణమే ఇందుకు తిరుగులేని ఉదాహరణ. పర్యావరణ మార్పులు తద్వారా ఎదురయ్యే సమస్యలపై ఎవరూ మాట్లాడని సమయంలోనే ఆయన ఆచరణ మొదలుపెట్టారు. దేశానికి ఈశాన్య ప్రాంతం మజులీలో ఆయన చేసిన ప్రకృతి యజ్ఞం ఓఅడవినే సృష్టించింది. ఫలితం గురించి ఆశించకుండా ప్రయత్నాన్ని మాత్రమే కొనసాగించారు. ఈ అవిరళ శ్రమలోఆయన ఎక్కడా ఫలితంపై ఆశ వీడలేదు, గుర్తింపును ఆశించలే దు. పనిచేస్తూ వెళ్తే వాటంతటవే అవార్డులు వచ్చాయి. అమాయకపు మొఖం, బోసి నవ్వుతో కనిపించే అరువై నాలుగేండ్ల పయంగ్ ఆశయాల ప్రయాణం బ్రహ్మపుత్ర నది అంతటి విశాలమైనది. ఇటీవల నా అసోం పర్యటనలో ఆయనతో కొంత సమయం గడపటం, అత్యంత స్ఫూర్తిదాయకమైన ఆయన అనుభవాలు పంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నా. స్వయంగా 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్'లో పాల్గొని మమ్మల్ని జాదవ్ పయంగ్ ఆశీర్వదించటం మా భవిష్యత్ కార్యక్రమాలకు ఆక్సిజన్‌లా భావిస్తున్నాం. నలభై ఐదేండ్ల కింద ఆయన యుక్త వయస్సులో ఉన్నప్పుడు అసోం మజులీ తీరంలో కొన్ని పాములు, ఇతర నీటి జంతువులు చనిపోయి ఉండటాన్ని గుర్తించిన పయంగ్ అప్పుడే ప్రమాదాన్ని పసిగట్టారు. తీరం కోతకు గురికావటం, జంతువులు, సరీ సృపాలకు నిలువ నీడలేదని గుర్తించి కొన్ని వెదురు మొక్కలు నాటి సంరక్షించారు. అలా పెరిగిన వెదురువనం క్రమంగా చిన్న జంతువులకు ఆవాసంగా మారింది. ఇది గుర్తించిన జాదవ్ క్రమంగా బ్రహ్మపుత్ర నదీతీరం వెంట మొక్కలు నాటుతూ వెళ్లారు. అలా ముప్పై ఏండ్ల పాటు ఏకంగా 1,360 ఎకరాల్లో అడవిని పెంచారు. అనతికాలంలోనే సమీప మైదాన ప్రాంతాలన్నీ పచ్చదనం పరుచుకోవటం మొదలైంది. కొన్నేండ్ల తర్వాత అటుగా వచ్చిన అటవీ అధికారులే ఆశ్చర్యపోయారు. జాదవ్ కృషిని గుర్తిస్తూ ఆయన పేరు పైనే మొలాయ్ అడవిగా (మొలాయ్ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్) అధికారికంగా నామకరణం చేశారు. జాదవ్ పెంచిన చిట్టడవి క్రమంగా చిక్కటి అడవిలా విస్తరిం చింది. ఉడతలు, జింకలు, రైనోలు, ఏనుగులు, బెంగాల్ టైగర్‌లతో పాటు వందలాది రకాల పక్షులు, జంతు జాలా నికి ఆవాసంగా మారింది. ఏటా సీజన్‌లో వందకు పైగా ఏనుగుల గుంపు మొలాయ్ అటవీ ప్రాం తంలో కొన్ని నెలల పాటు సేద తీరుతాయి. అసోం అడవుల్లో వేటగాళ్ల బుల్లెట్లకు బలవుతున్న రైనోలు ఇక్కడ మాత్రం స్వేచ్ఛగా విహరిస్తాయి. దివంగత అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉడతను పెంచుకుంటే వెళ్లిపోతుంది, పక్షిని పెంచుకుంటే ఎగిరిపోతుంది. కా నీ, చెట్టును పెంచితే ఆ రెండూ మన ఆవరణలోనే వచ్చి చేరుతాయనే నానుడి మొలాయ్ అడవితో నిజమైంది. ఒంటరి ప్రకృతి సైనికుడిలా జాదవ్ పయంగ్ చేసిన కృషిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2015లో దేశంలోనే అత్యున్నత 4వ పౌర పురస్కారం పద్మశ్రీతో సత్కరించింది. మాతో గడిపిన సమయంలో ఆయన జీవన పయనాన్ని నెమరువేసు కున్నారు.బ్రహ్మపుత్ర నది, అసోం, మజులీ, అడవితో తన అనుబంధాన్ని పంచుకున్నారు. పర్యావరణ మార్పులు, మానవాళికి పొంచి ఉన్న ముప్పుపై ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలని అన్నారు. పర్యావరణ విద్యను తప్పనిసరి చేయటమే కాదు, ప్రకృతి పాఠాలు తరగతి గది నుంచి బాహ్య ప్రపంచానికి మారాలని ఆకాంక్షిం చారు. కేవలం పుస్తకాల్లో ఉన్నది బోధించకుండా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నేటి పౌరులకు అర్థమయ్యేలా చేయాలని జాదవ్ పయంగ్ చెప్తున్నారు.

# సర్వం కోల్పోయిన మాకు న్యాయం చేయండి

- ప్రజావాణిలో ముంపు గ్రామస్తుల దరఖాస్తులు
- కొంత సమయం ఇవ్వండి న్యాయంచేస్తాం
- అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ హామీ

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):**గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడాల గ్రామస్తులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతిపత్రం అందించారు. కొండపోచమ్మసాగర్ ముంపు గ్రామమైన మామిడాల గ్రామస్తులు తమకు పరిహారం కింద ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో మాట్లాడుతూ మాకు ఏడు సంవత్సరాలు నుండి రేపు మాపు అని టైంపాస్ చేస్తున్నారని, న్యాయంగా మాకు రావాల్సిన పరిహారాన్ని మాకు అందించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఇప్పటికీ చాలాసార్లు ఏడు సంవత్సరాల నుండి ఎమ్మార్వో, ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి మేము అలసిపోయామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మాయందు కనికరించి మాకు పరిహారం ఇప్పించాలని వారు అన్నారు. నెల రోజుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము పుట్టిన స్థలం పాటలు సంపాదించిన స్థలాన్ని కోల్పోయిన న్యాయం చేయరా అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇల్లులు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే పరిహారం ఇప్పించారని వారు అన్నారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన పరిహారం ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం కాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము కాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు. గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం చేయకుండా మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు.



ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమీదుతో గోడు వెళ్లబోసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తామని, అధికారులను, మమ్మల్ని నమ్మండని జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ వారికి హామీ ఇచ్చారు. మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై కలెక్టర్ తో మాట్లాడుతానని అన్నారు. మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయంగా రావలసిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం ఇప్పిస్తామని అడిషనల్ కలెక్టర్ అన్నారు.

# రాజకీయ లబ్ది కోసం మాల, మాదిగల మధ్య వైషమ్యాలు పెంచొద్దు

**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదగ**

**నంగునూరు, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక):**తమ రాజకీయ లబ్ది కోసమే ఎమ్మెల్యేలు జి. వివేక్ వెంకటస్వామి, మల్లు రవి, కే ఆర్. నాగరాజులు మాల, మాదిగ, ఉప కులాల మధ్య వైషమ్యాలు పెంచుతున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ సాధించిన 15 శాతం రిజర్వేషన్లను మాలలు 60 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏకపక్షంగా అనుభవిస్తున్నారని చెప్పారు. దళితుల్లోనీ మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అందడం లేదని వాపోయారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని, అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లను అందరూ సమానంగా పంచుకోవాలని 30 ఏళ్లుగా మందకృష్ణ ఉద్యమం చేస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. కేవలం మాలల్లో ఉండే కొంత మంది ఇలాంటి మనువాద నాయకులు రిజర్వేషన్లు మొత్తం మేమే అనుభవిస్తాం అనే పద్ధతిలో సభలు సమావేశాలతో మాలలను రెచ్చ గొడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా లోకూర్ కమిషన్ ను 1965 లో వేసిందని తెలిపారు. పంజాబ్ లో 1975లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేసిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉషా మెహ్రా కమిషన్ వేసి అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని లేఖలు రాశారని చెప్పారు. రాహుల్ గాంధీ కూడా వర్గీకరణకు అనుకూలంగా ఢిల్లీలో నిర్వహించిన వేదికలపై వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. 2024 ఎలక్షన్ మేనిఫెస్టోలో వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వర్గీకరణ చేసి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని



అసెంబ్లీలో ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న ఈ ఎమ్మెల్యేలు పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ మాల, మాదిగలు మరియు వారి ఉప కులాల మధ్యన చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, మండల కార్య నిర్వాహక అధ్యక్షుడు లింగాల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి బొక్కల రాజు, కందికట్ల కిషన్, దేవులపల్లి మహేందర్, నాగిల్ల రవీందర్, దేవులపల్లి నరసింహ, దమ్మగల్ల బిక్షపతి, దేవులపల్లి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి అవశేషాల యాజమాన్య పద్ధతి పై ప్రదర్శన

**నంగునూరు, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక):**తోర్నాలలోని వ్యవసాయ పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లి గ్రామంలో సోమవారం "ప్రొద్దు తిరుగుడు సాగులో వరి అవశేషాల యాజమాన్య పద్ధతి పై ప్రదర్శన" నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, డాక్టరు ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ వరి అవశేషాలను పోలంలో కలియదున్ని ప్రొద్దుతిరుగుడు సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. వరి అవశేషాలను పంట పొలాల్లో కాల్చి వేయడం వలన గాలి కాలుష్యంతో పాటు మొక్కలో ఉండే పోషకాలు నశిస్తాయని చెప్పారు. వరి కొయ్యకాలును శ్రెడ్డర్ యంత్రంతో ముక్కలుగా చేస్తే మొక్కలోని పోషకాలు నేలలో చేరుతాయని తెలిపారు. దీనివల్ల ఎరువుల మోతాదును తగ్గించవచ్చని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్త (ఆగ్రో) డాక్టర్ డి.శ్వేత మాట్లాడుతూ జీరో టిల్లేజ్ పద్ధతిలో ప్రొద్దు తిరుగుడు సాగులో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. ప్రస్తుత కూలీల కొరతను అధిగమించడానికి యాంత్రీకరణ ప్రాముఖ్యత తెలిపారు. వ్యవసాయ




శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి మాట్లాడుతూ పంటల వైవిధ్యంలో నూనె గింజల పాత్ర, ప్రత్యామ్నాయ పంటలు, వరి పొలాల్లో నూనె గింజల ఉత్పత్తి గురించి క్లుప్తంగా వివరించారు. జీరో టిల్లేజ్ పద్ధతిలో ప్రొద్దు తిరుగుడులో కలుపు నివారణ, నీటి యాజమాన్యం పద్ధతులను రైతులకు వివరించారు. రైతుల సందేహాలకు శాస్తవేత్తలు సమాధానాలు ఇచ్చారు. చివరిలో రైతుల పొలాలను సందర్శించి ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతులకు ప్రొద్దు తిరుగుడు విత్తనం అందజేసారు. ఈ కార్యక్రమంలో కోదండరాజ్ పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సిఎమ్ఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఎంతో మేలు



**కొండపాక, డిసెంబర్ 2, (తెలంగాణ పత్రిక):**సిఎమ్ఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ అన్నారు. సోమవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో పుట్ట మల్లేశం యాదవ్ అనే లబ్ధిదారుడికి రూ.37500 లు సిఎమ్ఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ఆపద్బంధులాగా ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, నాయకులు పుట్ట చంద్రం, బసవరాజు నవీన్ చందు, పబ్బోజు శ్రీధర్, చిక్కుడు సాయికిరణ్, తిరుపతి సాయి ముదిరాజ్, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రత పాటించాలి

**-జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**

**కొండపాక, డిసెంబర్ 2,(తెలంగాణ పత్రిక):**కొండపాక మండల కేంద్రంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం సోమవారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి హాజరు అయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు శుచి, పరిశుభ్రత పాటిస్తూ వంట చేయాలని అన్నారు. ప్రభుత్వం సూచించిన వంటల మెనూను తప్పకుండా పాటించాలని తెలిపారు. భోజనం వండే ముందు ప్రతిరోజు కిచెన్ షెడ్ పరిసరాలను శుభ్రం చేయాలని, వంట వండే పాత్రలను ప్రతిరోజూ వేడి నీరుతో కడగాలని అన్నారు.ప్రతి నిత్యం బియ్యంను పరిశుభ్రము చేసిన తర్వాత మాత్రమే వంటకు ఉపయోగించాలని స్పష్టం చేశారు. పురుగులు, పుచ్చి పోయిన వాటిని వాడకూడదని అన్నారు. పరిశు భ్రంగా వున్న కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని అన్నారు. పురుగులు ఉన్న వాటిని, మురిగిన వాటిని వాడొద్దని పేర్కొన్నారు. వంట నూనె, ఉప్పు, పసుపు, కారం పొడి మొదలైనవీ నాణ్యమైన వాటిని ఉపయోగించాలని సూచించారు. ఎక్స్పైరీ దాటిన వస్తువులను



వాడొద్దని అన్నారు. ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాలకు కొత్త వంట పాత్రలు సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన బిల్లులు ఇప్పటికే చెల్లించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మధ్యాహ్న భోజన టేస్ట్ కమిటీ వేయాలని తెలిపారు. ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు కమిటీ రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ దిలీప్ నాయక్, హెచ్ఎంలు పెద్ది విఠల్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డు పొందిన విద్యార్థి




**కుకునూరుపల్లి, డిసెంబర్ 2, (తెలంగాణ పత్రిక):** హైదరాబాద్ కు చెందిన డాక్టర్ అమృత్ రావ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో కుకునూరుపల్లి సెయింట్ ఆన్స్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు స్నేహ, కార్తీక్, చరణ్, అశ్వికతో పాటు పాఠశాలకు అవార్డును బహుకరించారు. రాష్ట్రస్థాయి అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ అవార్డును విద్యార్థులకు కైవసం చేసుకోవడం పట్ల కరస్పాండెంట్ చంటి సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుదాం.. పర్యావరణం రక్షిద్దాం.. అనే కార్యక్రమంలో జిందాల్ సంస్థ పదివేల మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం గిన్నిస్ బుక్ స్థాయికి చేరడంతో సర్టిఫికెట్, జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో అమృతరావు ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ జ్యోత్స్నారావు, సీఈవో మున్సి జిందాల్, వర్గల్ ఎంఈఓ సునీత, సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన తొగుట మండల విద్యార్థులు



**తొగుట, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):**తొగుట మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగుట మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుండి పదవ తరగతి విద్యార్థులు ముగ్గురు చొప్పున, అలాగే కేజీబీవీ నుండి, టీజీడబ్ల్యూఆర్ఐఈఎస్ నుండి టీఎంఫ్ (తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం) తొగుట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో ఉన్నత పాఠశాలల విభాగం నుండి విజేతలుగా ప్రథమ, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ హైస్కూల్ గుడికందుల విద్యార్థులు పవన్ కుమార్, స్రవంతి తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట, వెంకట్రావుపేట విద్యార్థులు అక్షయ్ కుమార్, శ్రీకాంత్ లు విజేతలుగా నిలిచారు. అలాగే టీజీడబ్ల్యూఆర్ఐఈఎస్ విభాగం నుండి విజేతలుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ తులసి, కళ్యాణి, శిబ్బలు విజేతలుగా నిలిచారు.

ఈ విజేతలందరికీ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ తొగుట ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలల మ్యాథ్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):** రాయపోల్ మండలం టెంకంపేట గ్రామానికి చెందిన రమేష్ కు రూ.19500 రూపాయలు, ములుగు మండలం సింగన్నగూడ గ్రామానికి చెందిన రాములుకు రూ. 33000 రూపాయలు విలువగల సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు అయ్యాయి. సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరి యాదవ రెడ్డి చేతుల మీదుగా పంపించేశారు. ఈ కార్యక్రమంలో టెంకంపేట మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మనాయక ఫంక్షన్ హాల్ కోసం కబ్జాచేసిన భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలి

**స్వాదినం చేసుకున్న భూమిని గురుకులాలు, హాస్టల్స్ విద్యార్థుల కోసం కేటాయించాలి.**

**ఏ ఐ ఏఫ్ బి ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

**చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 02** ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు పద్మనాయక ఫంక్షన్ హాల్ స్ పై అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పిర్యాదు చేశారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ పద్మనాయక ఫంక్షన్ హాల్ ఏలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఆరోపించారు. దీనపై రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారులతో ఈ భూమి పై సమగ్ర విచారణ చేయగలణి డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తెలితే తక్షణమే ఈ భూమిని అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ గురుకులాలకు, హాస్టల్స్ విద్యార్థులకు స్వంత భవనాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్ లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ ఫంక్షన్ హాల్ కు నగరపాలక సంస్థ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు. ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాలు గా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ లకు రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ నిధుల నుండి 30లక్షలు కేటాయించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిధులను వెనక్కు తీసుకోవాలని కోరారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు మూడు హాల్స్ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మూడు హాల్స్ కు పార్కింగ్ స్థలం లేదు. ఫంక్షన్ హాల్కు పర్మిషన్, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి ఏమి లేవని అన్నారు. కానీ ఇవి ఏవి పట్టించుకోకుండానే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల అధికారుల తీరు పై అనేక అనుమానాలు వస్తున్నాయిణి అన్నారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనుమతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్



పై రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని , ప్రభుత్వ భూమి అని తేలితే తక్షణమే ఆ భూమిని జిల్లాలో అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ గురుకులాలకు లేదా హాస్టల్స్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, బద్రినేత, నాయకులు మహేష్,రాము పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ త్వరగా పూర్తి చేయాలి



**మెట్టుపల్లి, 02,నవంబర్, ( తెలంగాణ పత్రిక ).** మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలించారు. త్వర త్వరగా పూర్తి చేయాలని డాటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు .ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ,మేనేజర్ వెంకటలక్ష్మి, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తెలంగాణ మ్యాస్ ఫోరం పక్షాన ప్రశంసా పత్ర%శీ% అందజేత

**ప్రధానోపాధ్యాయురాలు ఎం .శాంత కుమారి**

**నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** నర్సంపేట జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ నర్సంపేట లో తెలంగాణ మ్యాస్ ఫోరం నర్సంపేట మండల శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ మరియు రెసిడెంట్షియల్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలోగణిత ప్రతిభ పరీక్ష పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ పాఠశాల విభాగంలో ఎన్ సహర్ష జడ్పిహెచ్ఎస్ బాయ్స్ నర్సంపేటకు ప్రథమ బహుమతి, సిహెచ్ శ్రావణి జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ నర్సంపేట ద్వితీయ బహుమతి , జె.వర్షిత జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ నర్సంపేట వారికి తృతీయ బహుమతి ,ఏం మణిచందన జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ నర్సంపేట వారికి కన్సోలేషన్, మరియు రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కే. అఖిల టీజీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ నర్సంపేట కి ప్రథమ బహుమతి, ఏం రాంచరణ్ తేజ్ టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నర్సంపేట ద్వితీయ బహుమతి, కే మేఘం టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేట, కి తృతీయ బహుమతి జె .జోస్టన్ టి జి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేట కి కన్సోలేషన్, బహుమతులు రావడం జరిగింది. వీరి అందరికీ తెలంగాణ మ్యాస్ ఫోరం పక్షాన ప్రశంసా పత్రాన్ని మరియు బహుమతులను జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం శాంత కుమారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో జరిగే గణిత ప్రతిభ పరీక్షల్లో నర్సంపేట మండలం తరపున బహుమతులు పొందాలని ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో టిఎమ్ఎఫ్ నర్సంపేట మండల శాఖ అధ్యక్షులు ఎస్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలపిల్లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ఉన్నారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట టిఎంఎఫ్ మండల అధ్యక్షులు పాత శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... నర్సంపేట మండల గణిత ప్రతిభ పోటీలకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శాంత



కుమార్ కి అదేవిధంగా మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు అందరికీ మరియు మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందానికి అందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి రాజేష్ మహిళా కార్యదర్శి సుధావాణి టీఎంఎఫ్ నర్సంపేట మండల బాధ్యులు, సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# జగిత్యాల మతశిశు కేంద్రం లో ట్రాన్స్ జెండర్స్ కీ అందనున్న చికిత్స




**జతెలంగాణ దినపత్రిక ప్రతినిధి** గిత్యాల జిల్లా మతశిశు కేంద్రం లో మధ్యాహ్నం 3:30 నిమిషాలకి తెలంగాణ ప్రభుత్వం వారిచే తగు సూచలన మేరకు వికలాంగుల వయో వృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సధికారిత శాఖ వైద్య ఆరోగ్య శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ప్రారంభించారు

# తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది

**- రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు- 66 మోసాలు**

**- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ యేటు పోయింది**

**- రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు- నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైంది**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని బి ఆర్ ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో కాంగ్రెస్ కి ఓటు వేస్తే ప్రజలను అంతకు మించి ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు 66 మోసాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ యేటు పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు భరోసా సరిగా రాలేదని



యసంగి పంటకి రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తా అన్న 2500, చదువుకున్న విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఏమైనట్టు అని ప్రశ్నించారు. గృహజ్యోతి అమలు సరిగ్గా లేదని చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్ గాని, రేషన్ కార్డు గాని మంజూరు చేయలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, నీలం చిన్న రాజులు, రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, లింగరావు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకమారి రాజేష్ కు కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా ప్రధానం

**-నిట్ 22వ స్నాతకోత్సవంలో డీఆర్డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ చేతుల మీదుగా పట్టా ప్రధానం**

**పాలకుర్తి,డిసెంబర్02 (తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుకమారి రాజేష్ వరంగల్ లోని ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి పిహెచ్ డి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. నిట్ లో జరిగిన 22వ స్నాతకోత్సవంలో డీఆర్డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామాత్, నిట్ డైరెక్టర్ బి ద్యాదర్ సుబిదీ చేతుల మీదుగా కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'సం మితాహరుస్టిక్ అల్గరితం టు డిజైన్ న్యూరల్ నెట్వర్క్ ఫర్ మెడికల్ ఇమేజ్ డిటెక్షన్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను పి.హెచ్డి పట్టాను అందుకున్నాడు. అనంతరం తల్లిదండ్రులు చిలుకమారి సమ్మయ్య స్వరూప లతో నిట్ ప్రాంగణంలో తన మధుర క్షణాలను పంచుకున్నాడులిబీటెక్ కంప్యూటర్ సైన్స్ హైదరాబాదులోని ప్రైవేట్ కళాశాల, ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ నేషనల్



ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిక్కిం, పీహెచ్ డీ కంప్యూటర్ సైన్స్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో విద్యను అభ్యసించాడు. ప్రస్తుతం రాజేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ– అమరావతి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తున్నాడు.

# బంగ్లాదేశ్లో హిందువులపై దాడులను నిరసిస్తూ కామారెడ్డిలో ర్యాలీ

**- హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 4 న గాంధీ గంజ నుండి ఉదయం 10 గంటలకు**

**- జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు తరలి రావాలి**

**- హిందూ ఐక్య వేదిక నాయకులు**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,** బంగ్లాదేశ్ లో గత కొంత కాలంగా హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కామారెడ్డిలో బంగ్లాదేశ్ లోని హిందువులకు మద్దతు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు హిందూ ఐక్య వేదిక నాయకులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వి హెచ్ పి జిల్లా అధ్యక్షుడు నిత్యానందం, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు గందే శ్రీనివాస్, పవన్ కుమార్ శర్మ లు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ, ఇస్కాన్ స్వామీజీ చిన్మయి ప్రభుదాస్ అరెస్టు ను ఖండిస్తూ, బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆగలని కామారెడ్డిలో ర్యాలీ



నిర్వహించనున్నమని అన్నారు. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 4 న గాంధీ గంజి నుండి ఉదయం 10 గంటలకు ప్రారంభమై జిల్లా కేంద్రంలోని పుర విధుల గుండా ర్యాలీ ఉంటుదని అన్నారు. జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు మీ ర్యాలీకి తరలి రావాలనీ పిలుపునిచ్చారు. హిందూ ఐక్యత చాటి చెప్పి బంగ్లాదేశ్ హిందువులకు మద్దతు తెలపాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ఐక్య వేదిక నాయకులు శ్రీకాంత్, భరత్, శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్ , లింగారవ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం సక్రమంగా జరపాలి డిబిఎఫ్

**- డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్**

**- జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్02(తెలంగాణ పత్రిక):** ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం ఏదో ఒక గ్రామంలో పకడ్బందీగా జరపాలని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరవేణు లు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య ఏకసభ్య కమిషన్ సిఫారసు మేరకు పౌర హక్కుల దినోత్సవాన్ని ఆర్ఐ, కానిస్టేబుల్ లు పాల్గొని నామమాత్రంగా జరుపుతూ తద్వారా సమాజంలో అసమానతలను అశాంతిని అరికట్టి



కుల,మత బేధాలను పాటించవద్దని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కానీ పౌర హక్కుల దినోత్సవంలో తప్పకుండా స్థానిక తహసిల్దార్,ఎస్ఐలు పాల్గొని పకడ్బందీగా ప్రణాళిక బద్ధంగా జరపాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రణాళిక బద్ధంగా జరిగేలా ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

# అయ్యప్ప దేవాలయంలో కోటి హరిద్ర గౌరమ్మల పూజ

**నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** నర్సంపేట పట్టణం యందు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణం యందు ఆర్యవైశ్య మహిళా విభాగ్ నర్సంపేట అధ్యక్షులు శింగిరకొండ రజని మాధవ శంకర్ ఆధ్వర్యంలో కోటి హరిద్ర గౌరమ్మ ల పూజ కార్యక్రమంలో అర్చకులు నరసింహమూర్తి చే పూజ నిర్వహణలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా పసుపుతో అలంకరించిన గౌరమ్మ కు వాసవి మాత విగ్రహానికి నూతన వస్త్రాలు గాజులు పూలు బతుకమ్మలతో అలంకరిస్తూ పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షులు శింగిరికొండ రజిని, కార్యదర్శి చందా స్రవంతి కోశాధికారి ఉమ్మడి పద్మ శింగిరికొండ మాధవ్ శంకర్ గుప్తా, దొడ్డ రవీందర్, చెకులం కృష్ణమూర్తి శ్రీరాముల శంకరయ్య బాదం అనిల్ ఇరుకుల్ల వీరలింగం సైఫా సురేష్ దొడ్డ వేణు మల్యాల రాజు శింగిరికొండ వేణుగోపాల్



తదితర ఆర్య వైశ్య కమిటీ సభ్యులు ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# 10.విద్యార్థులకు మెటీరియల్ అందజేత..

**స్పాన్సర్లను అభినందించిన ఇంచార్జి హెచ్ఎం**

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 2:** మండలంలోని కోమటిపల్లి జడ్పీహెచ్ఎస్10వ, తరగతి విద్యార్థులకు ఆత్మకూరివాగ్దేవి-రాంగోపాల్(యుఎస్ఎ)స్పాన్సర్,వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ సోమవారం అందజేశారు. హెచ్ఎం గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచడానికి మెటీరియల్ అందజేయడం పట్ల వాగ్దేవి-రాంగోపాల్ తో పాటు రోటరీ క్లబ్,ఇందుకు సహకరించిన ఎ.బలరాం సార్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్,



రుద్రపాటి రాజయ్య మద్ది మాధవ్ సట్ల రంగయ్య బలరాం డి దయాకర్ పిఇటి ఎల్పుగొండ మధుకర్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కూన గోవర్ధన్ కు సన్మానం

**మెట్టుపల్లి, 02,నవంబర్, ( తెలంగాణ పత్రిక ).** మెట్ పల్లి పట్టణంలోని మున్నూరు కాపు (రామ్ నగర్) సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు. సోమవారంహా పట్టణంలోని క్లబ్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు లను పూలమాలలు ,శాలువా తో సన్మానించారు. మున్నూరు కాపు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని కూన గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలోహా అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, సభ్యులు బొడ్ల



రాజేష్, బెజ్జంకీ నవీన్, కృష్ణ బాబు, ఒద్యటి వేణు గోపాల్, సంగు సంజీవ్, దోమకొండ రమేష్, ఆగ సురేష్, చౌడరాపు సంజీవ్, అందె మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తిపై విమర్శలు

**కోట్లాది రూపాయల అస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి**
**పోచారం కుటుంబ సభ్యుల జోలికి వస్తే ఖబర్దార్**
**కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక...**

**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 02 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికే సమావేశం నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు ద్రోణవల్లి సతీష్ రోడ్డు మీద తిరుగుతున్న వ్యక్తికి పోచారం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ బిక్షపెడితే ఇప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు బీర్కూర్ మాజీ జడ్పిటి సభ్యులు ద్రోణవల్లి సతీష్ చేసిన వ్యాఖ్యలపై సోమవారం మల్లాపూర్ లో కాంగ్రెస్ ప్రజాపతినిధులు,నాయకులు, కార్యకర్తలు మీడియా సమావేశం నిర్వహించి ఆయన చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి తన కుమారుల కంటే ఎక్కువగా ద్రోణవల్లి సతీష్ కు ప్రాముఖ్యత ఇస్తే అది ఆసరాగా తీసుకొని మండలంలో నియంత పాలన సాగిస్తూ,చిన్న చితిక నాయకులను,కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడింది వాస్తవమా కాదా అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. 1994 కంటే మీ ఆస్తులన్నీ ఎన్ని? ఇప్పుడు కోట్లాది రూపాయల ఆస్తులు రావడానికి కారణం పోచారం శ్రీనివాస్ రెడ్డి కాదా అంటూ మాజీ జెడ్పిటి సభ్యులు ద్రోణవల్లి సతీష్ కు సూటి ప్రశ్న వేశారు. అన్నం పెట్టిన అన్నదాతను విమర్శిస్తావా పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు నీకు చేసిన అన్యాయం ఏమిటి 30 ఏళ్ల పాటు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంట తిరిగి తన పేరు చెప్పుకొని ఆస్తులు సంపాదించుకోలేదా రాజకీయ గురువైన పోచారం శ్రీనివాస్ రెడ్డిని వదిలివేసి,ఆయన కుటుంబ సభ్యులపై ఆరోపణలు,విమర్శలు చేయడానికి నీకు నోరు ఎలా వచ్చింది అంటూ కాంగ్రెస్ నాయకులు,ద్రోణవల్లి సతీష్ ను ప్రశ్నించారు. ఉమ్మడి బీర్కూరు మండలాన్ని 30 ఏళ్లుగా నీ చేతిలో పెడితే నువ్వు ఏం చేశావు,ఎంతమంది కార్యకర్తల పై దాడులు పాల్పడ్డావు. అంటూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పార్టీకి దూరమైతే నీకు పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు,ఇసుక మాఫియా చేసి ఆస్తులు సంపాదించుకోలేదా కోట్లాది రూపాయల కాంట్రాక్టర్ పనులు చేసి ఎన్ని డబ్బులు వెనుక వేసుకున్నావో మాకు తెలుసు అంటూ కాంగ్రెస్ నాయకులు, ద్రోణవల్లి సతీష్ పై ఘాటు వ్యాఖ్యలకు దిగారు. మండలంలో ఏ నాయకుడిని,ఏ కార్యకర్తలు ఏది ఎదగనివ్వకుండా నియంత పాలన చేసిన వ్యక్తివి నువ్వు కాదా అంటూ వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మండలంలో ఏ కార్యకర్తకు ఎక్కడ విలువ ఇచ్చావు ఎవర్ని గౌరవించావు అంటూ వారు ప్రశ్నించారు. మండలంలో నియంత పాలన సాగించి పోచారం శ్రీనివాసరెడ్డి కి చెడ్డ పేరు తీసుకురావడానికి పాల్పడ్డా ద్రోణవల్లి సతీష్,పోచారం కుటుంబ సభ్యులపై ముఖ్యంగా భాస్కర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అంటూ మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. పోచారం పుణ్యమాని మార్కెట్ కమిటీ చైర్మన్గా,జెడ్పిటిసి సభ్యులుగా పదవులు చేయడమే కాకుండా ఉమ్మడి బీర్పూర్ మండలాన్ని మీ చేతిలో పెట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి చివరి సమయంలో ద్రోహం చేస్తావా ఇది నీ గుండె మీద చెయ్యి పెట్టుకుని చెప్పు అంటూ వారు ఆరోపణలకు దిగారు. 30 ఏళ్ల పాటు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంట తిరిగి ఒక జిల్లాలోని నాయకుడిగా గుర్తింపు వచ్చిందా లేక నీ సొంత బలంతో నాయకుడిగా గుర్తింపు వచ్చిందా ఒక్కసారి ఆలోచించుకో ఉమ్మడి మండలంలో ఏ నాయకుడిని రాజకీయంగా ఎదిగనివ్వకుండా అడ్డుపడి,వారి జీవితాలతో ఆడుకున్న ఘనత నీది అంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. రెండు పడక గదులు



నిర్మించింది నీ సొంత డబ్బులతోనా లేక పోచారం శ్రీనివాసరెడ్డి మంజూరు చేస్తే వచ్చిన ఇండ్లను నిర్మించలేదా ఇప్పుడు నేనే మండలంలో రెండు పడక గదులను నిర్మించాలని గొప్పగా చెప్పుకుంటున్నాం అది ఎంతవరకు సమంజసం అంటూ మండల కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయ బిక్ష పెట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను ఎప్పటికీ మర్చిపోకుండా నీవు రుణపడి ఉండాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. లేనిపోని ఆరోపణ చేస్తే సహించేది లేదంటూ మరో మారు కాంగ్రెస్ నాయకులు,సతీష్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దుర్గం శ్యామల,వైస్ చైర్మన్ యామ రాములు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్,మాజీ మండల అధ్యక్షుడు రఘు,మాజీ ఎంపీటీసీ సభ్యులు సందీప్,మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్,మాజీ సర్పంచ్ సానెపు గంగారం,తిమ్మాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ. యువజన నాయకులు శశికాంత్,దుంపల రాజు,కోర్మే రఘు,సాహెబ్ రావు,మాజీ మండల అధ్యక్షుడు విట్టల్,బీర్కూర్,నసుల్లాబాద్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ సంపదను కాపాడాలి

**యువత సామజిక బాధ్యత తీసుకోవాలి,**
**అగ్ని ప్రమాదాలు సంభవిస్తే సమాచారం ఇవ్వలి,**
**అడవిలో నిప్పు -అరణ్య జివాలకు ముప్పు**
**పోస్టర్ విడుదల,జైనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్,**
**ఇ.రమేష్ రేంజ్ అధికారి, జ్ఞానేశ్వర్**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్, లింగాపూర్ డిసెంబర్ 02:తెలంగాణ పత్రిక** అటివి సంపదను కాపాడుకోవాలని అడవి ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేయాలని రహదారి వెంట రాకపోకలు సాగించేవారు బీడీలు, సిగరెట్లు తాగి రహదారుల పక్కన పాడవేయద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇ. రమేష్, రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్ సూచించారు, సోమవారం లింగాపూర్ రైతువేదికలో ఏర్పాటు చేసిన ఆ అడవిలో నిప్పు అరణ్య జీవాలకు ముప్పు,అటవీ చట్టం 1967, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972, అవగాహన కల్పించారు,వారు మాట్లాడుతూ అడవులలో మంటలు వ్యాపించిన ప్రాంతమంతా జీవవైవిద్యం తద్వారా పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుంది, ఆ ప్రాంతంలో నెల సారవంతాన్ని కోల్పోతుంది, ఆ మట్టిలోని మొక్కలు పోషకాలని ఆవిరై, సరైన మొక్కలు పెరిగే అవకాశాలు తక్కువగా, భూమిలోని సూక్ష్మజీవులన్నీ నశించిపోతాయని అన్నారు, ఈ నేపథ్యంలో అడవి ప్రాంతం లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు చెలరేగిన అటవీ సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని వివరించారు, అటవీ సంపద అనేది సహజ సంపద అని ప్రజలు, యువత సామజిక బాధ్యత తీసుకొని అడవిలో నిప్పులు మంటలు చెలరేగితే మానవత దృకృతులతో స్పందించి ఎవరికి వారే ఆర్పి వేయాలని అన్నారు, అటవీ సంపదను ప్రతి ఒక్కరూ సంరక్షించి తమవంతుగా బాధ్యతగా తీసుకొని రక్షించాలని ఇది రాబోయే రోజులలో తమ వారికి ఇచ్చే ఒక గిఫ్ట్ అని అన్నారు, అటవీ విషయంలో ఎలాంటి సమాచారం ఉన్న ప్రజల వెంటనే అటవీ అధికారులను గాని,పోలీస్ అధికారులను సమాచారం అందించాలని కోరారు, అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లు నరకడం గాని, మట్టి తీసుకోవడం గాని, వన్యప్రాణాలను



వేటాడడం గాని, వన్య ప్రాణాలకు విద్యుత్ తీగలు పెట్టడం గాని చట్టరీత్యా నేరమని అలాంటివారు పట్టుపడితే అటవీ సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, అలాగే రైతుల పత్తి గాని, కంది గాని పద్దులు నష్టం చేస్తే రైతులు బిట్ అధికారులకు సమాచారం అందచేగలరని అన్నారు,ఈ కార్యక్రమం లో లింగాపూర్ ఎసై గంగన్న, ఇంచార్జ్ ఎంపీఓ రజనీకాంత్, సెక్షన్ అధికారులు అనూసూయ, బగవంతరావు, బిట్ అధికారులు మహేష్, హరిత, శ్రీకాంత్, విద్యుత్ అధికారులు లక్ష్మణ్, స్కూల్ పిల్లలు, గ్రామస్థులు పాలుగోన్నారు.

## మధ్యాహ్న భోజనం ఏజెన్సీ తో సమీక్ష సమావేశం





**కోరుట్ల (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 2.**కోరుట్ల మండలం లోని ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత, మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులకు మండల విద్య వనరుల కేంద్రం(ఏం ఆర్ సి )కోరుట్ల నందు మధ్యాహ్న భోజనం పై సమీక్ష సమావేశం జరిగింది. ఇందులో మండల అభివృద్ధి అధికారి రామక్రిష్ణ గారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ను విద్యార్థులకు అందించాలని, వంట పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,నీటినిల్వలు ఉండ కుండా చూడాలని, త్రాగునిటీ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఏజెన్సీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,సి. ఆర్. పిలు, సి.సి.ఓలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- రాష్ట్ర అధ్యక్షులుగా కొంగల వెంకట్ ,**
**కార్యదర్శిగా చవాన్ సుభాన్ సింగ్**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 ఆదివారం రోజున కామారెడ్డి పట్టణంలో రాష్ట్ర విద్య మహాసభలు నిర్వహించడం జరిగిందని, ఆ సందర్భంగా సోమవారం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు. వీరందరూ సమక్షంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చవాన్ సుభాన్ సింగ్, అసోసియేట్ అధ్యక్షులుగా గద్వాల జిల్లాకు చెందిన ఆర్ హనుమన్లు, సంగారెడ్డి జిల్లాకు చెందిన కుర్రి చంద్రశేఖర్, కామారెడ్డి జిల్లాకు చెందిన ఎం కాన్సీరామ్, నారాయణపేట జిల్లాకు చెందిన డి పరంధాములు, రంగారెడ్డి జిల్లాకు చెందిన బసప్ప, కామారెడ్డి జిల్లాకు చెందిన బాదావత్ చంద్రశేఖర్, నిజాంబాద్ జిల్లాకు చెందిన సట్ల యాదయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వారం లక్ష్మీనారాయణ లను ఎన్నుకున్నామన్నారు. ఉపాధ్యక్షులుగా కామారెడ్డి జిల్లాకు చెందిన





క్యకయ్య, సంగారెడ్డి జిల్లా నిమ్మల కృష్ణయ్య, కరీంనగర్ జిల్లా సందనగిరి మల్లేశం, మెదక్ జిల్లా పేర్క నరేష్, కామారెడ్డి జిల్లా పవర్ హీరలాల్, రాజన్న సిరిసిల్ల జిల్లా మారంపల్లి రాజన్న , నిజాంబాద్ జిల్లా గంధం విజయలక్ష్మి, కరీంనగర్ జిల్లా నూనె రమేష్, కామారెడ్డి జిల్లా పాండురంగం, హైదరాబాద్ విజయకుమార్, మేడ్చల్ బాలయ్యలను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నామన్నారు. సహాయ కార్యదర్శిగా పోతుల నారాయణ, ముఖేష్, ఎర్రోళ్ల అమృత, ఈ రాజన్న, బురక్ గణేష్, నీరడి సాయన్న, బోరు కృష్ణయ్య, రాథోడ్, సురేందర్లను ఎన్నుకున్నామన్నారు. మహిళా కార్యదర్శిలుగా మెదక్ జిల్లాకు చెందిన కె ఉమారాణి, హైదరాబాద్కు చెందిన మీనా కుమారులను ఎన్నుకోగా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా నారాయణపేట జిల్లా సాయప్ప, నాగర్ కర్నూల్ జిల్లా గట్టయ్య, నిర్మల్ జిల్లా లింగన్నలను ఎన్నుకోవడం జరిగిందని, ఈ నూతన కమిటీ 2024 నుండి 2026 రెండు సంవత్సరాల కాల పరిమితితో పని చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మరోసారి అవకాశం ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతామని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# నూతనంగా విధుల్లోకి చేరిన

## కానిస్టేబుల్స్ కు దిశా, నిర్దేశం చేసిన పరకాల ఏసిపి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)**నూతనంగా విధుల్లోకి చేరిన కానిస్టేబుల్స్ కు, ఏసీపీ కిషోర్ కుమార్ దిశా, నిర్దేశం చేశారు. సోమవారం పరకాల పట్టణంలో పరకాల ఏసిపి కార్యాలయంలో ఇటీవలే నూతనంగా వీధిలోకి చేరిన కానిస్టేబుల్ లకు వారు చేయవలసిన విధుల గురించి వారికి దిశా నిర్దేశం చేసి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. కొత్తగా విధుల్లోకి వచ్చిన సిబ్బంది అందరూ క్రమశిక్షణతో, అంకితభవంతో, పనిచేయాలని, స్టేషన్లో చేయవలసిన విధులను సీనియర్ల నుండి నేర్చుకోవాలని, ప్రతి పనిని శ్రద్ధగా, ప్రతి పనిని శ్రద్ధగా చేస్తూ పోలీస్ స్టేషన్ కు మంచి పేరు తేవాలని. తెలిపారు.



ఈ కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్, శాయంపేట సిఐ రంజిత్ రావు, శాయంపేట సీఐ,పరకాల ఎస్ఐలు రమేష్, శివ కృష్ణ, దామెర, శాయంపేట ఎస్సై ప్రమోద్, దామెర ఎస్సై అశోక్, ఆత్మకూర్ ఎస్సై పరమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన గురుకుల బాట ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తోంది

**బిఆర్ ఎస్ జిల్లా నాయకులు జంపన్న**

**ఏటూరునాగారం( ములుగు) డిసెంబర్2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , భూక్య జంపన్న, బడే నాగజ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ నాయక్ అలాగే ప్రతినిధులు స్థానిక కార్యకర్తలం అందరం జాకారం లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో పర్యటించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు అన్నంలో పురుగులు ఉన్నాయని, దోమలు కుడుతున్నాయని, నాణ్యమైన ఆహారం కరువైందని అనేక సమస్యలు మాతో చెప్పుకున్నారు. మా నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతులు, మేధావి మేము కూడా సభ్యత సంస్కారం గల వాళ్ళం. అధికారులతో, ముఖ్యంగా ఉపాధ్యాయులతో ఎలా మెలగాలో తెలిసిన వాళ్ళం. కానీ, రాష్ట్ర ప్రభుత్వ గురుకులాలను బాగు చేయడం పైన



పెట్టాల్సిన దృష్టి ఆ సమస్యలు వింటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, మా వంతు కృషి చేస్తున్న రాకేష్ రెడ్డి లాంటి వాళ్ళను మమ్మల్ని బదనం చెయ్యాలని చూస్తున్నారు. కానీ, నిజానిజాలు ప్రజలు గమనిస్తూనే ఉంటారుమా పార్టీ పిలుపు మేరకు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యం తో.. వస్తూ వస్తూ పిల్లల మీద ఎంతో ప్రేమతో, పెద్ద మనసుతో చలికాలం కాబట్టి విద్యార్థులకు దుప్పట్లు పంచము , అలాగే పరిశుభ్రత కోసం స్వయంగా మేమే మా బృందం అంతా బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ చేయడం జరిగింది. ఈ క్రమంలో పిల్లలతో ఎంతో ఆప్యాయంగా మెలగడం జరిగింది. ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు సైతం ఎంతో సంతోషంగా మాతో పాల్గొన్నారు. ఇదే దృష్టి సమస్యల పరిష్కారం మీద పెట్టి ఉంటే బాగుండేది. ఎవరెన్ని కుట్రలు చేసినా, మా పార్టీ నాయకత్వం గురుకులాల సమస్యలు వెలికితేయడం లో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.

# వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**డా. తిరునహరి శేషు**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక )** వరంగల్ మహా నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని



To
ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

Sir,
వరంగల్ నగర అభివృద్ధి సంక్షేమం విషయంలో ఈ విషయాలను ప్రజావేదిక మీ దృష్టికి తీసుకొస్తుంది.

1. వరంగల్ నగర అభివృద్ధికి చీఫ్ మినిస్టర్ అష్యూరెన్స్ డెవలప్ మెంట్ ఫండ్ క్రింద 2025 - 26 బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలను కేటాయించాలి: కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరంగల్ నగర అభివృద్ధికి ప్రతి బడ్జెట్ లో 300 కోట్ల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు మూడు బడ్జెట్ లలో నిధులు కేటాయించినా ఖర్చు చేయలేదు. 2024- 25 బడ్జెట్ లో హైదరాబాద్ నగర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వము పదివేల కోట్ల రూపాయలను కేటాయించింది.
2. వరంగల్ నగరంలో ఉన్న పేదలకి అదనంగా 10000 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి. 2014లో తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కేసీఆర్ వరంగల్ నగర పర్యటనకి వచ్చి నగరంలో ఉన్న పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తా అనే హామీ ఇచ్చారు. కానీ నగరంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వలేదు కట్టిన ఇళ్లను కూడా పేదలకు పంచ లేదు.
3. వరంగల్ మహానగరంలో శిల్పారామాన్ని ఏర్పాటు చేయాలి.

డాక్టర్ తిరుణహరి శేషు
ప్రజా వేదిక
రాష్ట్ర చైర్మన్
9885464877
tseshu87@gmail.com

ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసారు. వరంగల్ నగరానికి మాస్టర్ ప్లాన్ ఆమోదించినందుకు, అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలివినందుకు, మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ భూసేకరణకు నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అలాగే గత ప్రభుత్వం వరంగల్ మహానగర అభివృద్ధికి ప్రతి బడ్జెట్ లో 300 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి నిధులు కేటాయించలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగర



అభివృద్ధికి బడ్జెట్ లో పదివేల కోట్ల రూపాయలు కేటాయించిన విధంగానే మహబూబ్ నగర్ అభివృద్ధికి 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామనే హామీ ఇచ్చిన విధంగానే వరంగల్ నగర అభివృద్ధికి కూడా 5000 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలని ప్రజా వేదిక మీకు విజ్ఞప్తి చేస్తుంది. అలాగే నగరంలో పేదల సంక్షేమం కోసం పదివేల అదనపు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని నగరంలో శిల్పారామం ఏర్పాటు చేయాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు డాక్టర్ రమేష్, చారి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం..!

## విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు..!!



**టేక్మాల్ డిసెంబర్ 02:** తెలంగాణ పత్రిక టేక్మాల్ మండల పరిధిలోని బోడ్మట్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులు. సోమవారం ఉదయం 9 గంటల ఐదు నిమిషాలకు ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే హాజరై విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్రేయర్ చేశారు. బోడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం ఉపాధ్యాయుల సంఖ్య ఏడు మంది ఉన్నారు. అందులో ముగ్గురు మాత్రమే ఉపాధ్యాయులు తొమ్మిది గంటల ఐదు నిమిషాలకు పాఠశాలకు హాజరయ్యారు. మరో నలుగురు ఉపాధ్యాయులు ఉదయం 9. 45 నిమిషాలకు తమ విధులకు హాజరై నిర్లక్ష్యం చూపుతున్న ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రభుత్వం చూస్తుంటే మరోవైపు ఉపాధ్యాయులు అంకిత భావంతో తమ విధులను సక్రమంగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలను తుంగలో తొక్కుతూ. అందుకు భిన్నంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్య వైఖరి వివరిస్తూ తమ విధులకు హాజరవుతు. విద్యార్థుల పట్ల విద్యార్థుల చదువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి వారి భవిష్యత్తు గురించి ప్రత్యేక శ్రద్ధ ఉపాధ్యాయులు చూపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల సిబ్బందికి అవాహన సదస్సు,






**ములుగు డిసెంబర్2 తెలంగాణ పత్రిక (ములుగు జిల్లా ప్రతినిధి** )జిల్లా బాలల పరిరక్షణ వారి ఆధ్వర్యంలో ఈ రోజున మల్లంపల్లిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్స్‌కు, జిల్లాలోని యోగా టీచర్లకు ఏఎన్ఎమ్స్,మరియు ఆశా వర్కర్లకు, ప్రత్యేక అవగాహన కార్యక్రమంనిర్వహించబడింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ అండ్ పంచాయతీ సెక్రెటరీ రాజు, హాజరయ్యారు. జ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దత్తతపై అవగాహన కల్పించబడింది.ముఖ్యంగా సమాజం లో ఎంతో మంది వివాహం జరిగి చాలా సంవత్సరాలైనా కూడా సంతానం లేకుండా బాధపడుతున్నారని, కావున చట్ట బద్ధమైన ప్రక్రియ ద్వారానే దత్తత తీసుకోవాలని లేనిచో జైలు శిక్ష మరియు జరిమానా ఉంటాయని తెలిపారు. రక్తబ్బంబంధీకుల పిల్లాలనుబెవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే తప్పకుండా రిలేటిక్ అడాప్షన్ ప్రక్రియ ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని అప్పుడే దత్తత తీసుకున్న తల్లి తండ్రులకు మరియు ఆ బిడ్డకు చట్టపరమైన హక్కులు వర్తిస్తాయని అన్నారు.దత్తత ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలు వివరిస్తూ మార్గదర్శకాలు అందించబడినవి.డైలీ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ మాట్లాడుతూ , బాల్యవివాహాలు చేయడం వల్ల పిల్లల జీవనానికి కలిగే అనర్థాల గురించి చర్చించబడింది. బాల్యవివాహాల నివారణ కోసం అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి పిల్లల హక్కులను రక్షించే దిశగా పునరుద్ధరణ చర్యలకు నాంది పలికింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఆయుర్వేద డాక్టర్ ఏఎన్ఎం,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ప్రజావాణి నిర్వహించని పిట్లం విద్యుత్ శాఖ అధికారులు...







**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :** మండల కేంద్రంలోని అసిస్టెంట్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ప్రతి సోమవారం విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని నిబంధన ఉన్నది. అయినప్పటికీ సోమవారం కార్యలయంలో 11 గంటలు దాటిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించక పోవడం, ఏ ఒక్క అధికారి కూడా లేకపోవడం శోషనీయం. కరెంటు సమస్యల కొరకు రైతులు, లబ్దిదారులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకొడానికి విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరు కార్యలయంకు వచ్చి అధికారులు ఎవరు లేకపోవడంతో తిరిగి వెలుతురుతున్నారు. ఉండవలసిన అధికారులు లేకపోవడం ఒక సమస్య అయితే, విద్యుత్ శాఖ అధికారులు ఎక్కువ శాతం ఇంచార్జిలు ఉండడంతో వారు సమయపాలన కూడ పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఏడి అరవిందు్క వివరణ కొరగా ఆయన మాట్లాడుతూ పిట్లం విద్యుత్ శాఖలో ఏడి, ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్లు ఇంబార్జుగా ఉన్నారని, అదే విధంగా పూర్తి స్థాయి సిబ్బంది లేదన్నారు. అందువల్ల ప్రజావాణి కార్యక్రమంను మండల కేంద్రంలోని సెక్షన్ ఆఫీస్లో నిర్వహిస్తున్నమని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే దీక్షా దివస్, ఎన్ని తపస్సులు చేసిన ప్రజలు నమ్మరు

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చెట్ పెల్లి రాజేశ్వర్



**మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చెట్ పెల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే దీక్షా దివస్ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని తపస్సులు చేసినా ప్రజలు నమ్మరు అని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి తెలంగాణలో ఉన్న ప్రజలు, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పోరాటం చేస్తే, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియమ్మతో తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ రాష్ట్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే, కేసీఆర్ నా పోరాటంతోనే తెలంగాణ వచ్చిందని, ప్రజలకు చెప్పి, ప్రజలను మోసగించి ముఖ్యమంత్రి అయ్యారని, ముఖ్యమంత్రి అయి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పారని, ఎంపి ఎలక్షన్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేక పోయిందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని దీక్షలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెసు పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేశారని, రుణమాఫీ చేస్తామని చెప్పిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, కొంతమందికి రుణమాఫీ అయిందని, రానున్న రోజుల్లో పూర్తి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం సాధ్యమని అన్నారు.

# సీఎం కప్ నిర్వహణపై సమావేశం



తొగుట, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):తొగుట మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ నిర్వహణపై ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ మండల జిల్లా స్థాయిలో సీఎం కప్ నిర్వహణపై ఎంపీడీవో సలహాలు సూచనలు అందజేశారు. గ్రామస్థాయిలో 7, 8 తేదీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో 10, 11, 12 తేదీల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. కబడ్డీ, కోకో క్రీడాంశాల్లో క్రీడాకారులు ఓపెన్ టు ఆల్ ప్రకారం పాల్గొనవచ్చని, అదేవిధంగా వాలీబాల్ క్రీడాంశంలో ఒకటి 1.1.2007 రోజున పుట్టిన వారు, ఆ తర్వాత పుట్టిన వారు అర్హులని తెలిపారు. కబడ్డీ క్రీడాంశంలో మహిళల విభాగంలో 75 కిలోల కంటే తక్కువ బరువు బరువును కలిగి ఉండాలని, అదేవిధంగా పురుషుల్లో 85 కిలోల లోపల బరువులు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంపీఓ, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిడీలు పీఈటీలు, వివిధ గ్రామాల సెక్రటరీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేపట్టిన

## విజయోత్సవాలకు నిరసనగా. బిజెపి మండల పార్టీ. ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ. నిర్వహణ. రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి సమక్షంలో. మండల పార్టీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో.



**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవాలకు నిరసనగా 6 అబద్ధాలు 66 మోసాలు అనే కార్యక్రమం పేరుతో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీ వలిగొండలో రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి మొదలై వివిధ గ్రామాల మీదుగా వెలువర్తి గ్రామంలో ముగించడమైనది. గ్రామాలలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , కిసాన్ మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం ,మండల కార్యక్రమం ఇన్చార్జి బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ చందా మహేందర్ గుప్తా, జిల్లా సెక్రెటరీకొప్పుల యాదిరెడ్డి,పార్టీ నాయకులు , బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య , సీలోజు శ్రీరాములు, వలిగొండ మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, అశోక్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శీను వాస్, కిసాన్ మోర్చా జిల్లా సెక్రెటరీ కందుల తానేష,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దయ్యాల వెంకటేశం,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం ,మందుల నాగరాజు, బైరు మల్లేశం ,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు కొత్త రామచంద్రం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఎలిమినేట్ వెంకటేశం , బీజేవైఎం మండల అధ్యక్షుడు మందటి రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అమనగంటి శివ, శివరంజన్ రెడ్డి, పబ్బూ రమేష్ , కీర్తి వెంకటేశం, మంద నరసింహ, పాండు, నరేందర్ రెడ్డి, జంగయ్య, కుమారస్వామి, అంబరీష ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మై ఆటో మై సేఫ్ అంశంపై అవగాహన కల్పించిన కామారెడ్డి డి.ఎస్.పి





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,**కామారెడ్డి పట్టణంలో మై ఆటో మై సేఫ్ అనే అంశంపై ఆటో డ్రైవర్లకు కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవర్లను దేశించి ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేస్తూ, మీరు ఒకరు బాగుంటేనే మీ ఇల్లు అంతా బాగుంటుందని మీకు జరగరాని రెండు విషయమేదైనా జరిగితే మీ కుటుంబం రోడ్డు పాలవుతుందని అందుకోసం తగిన జాగ్రత్త తీసుకొని ఆటోలను నడిపించాలన్నారు. ఆటోకు ఉండాల్సిన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండడము, మొదలగు వాటిపై సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ, ఎస్ఐలు, సిబ్బంది, సుమారుగా 120 మంది ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.

# కష్టాల్లోతోడుగానిలుస్తున్నజి

## AJ= ఫౌండేషన్ అధినేత.



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 2.వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుక్క నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. తన రెండు కిడ్నీలు చెడిపోగా హైదరాబాదులోని మేడిపల్లి జెపి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించి.. ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.10000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టాల్లో ప్రతి ఒక్కరికి తోడుగా నిలుస్తానన్నారు. ఆయన వెంట ఏజేఆర్ టీం సభ్యులు రెడ్ల రేపల్లె గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు





**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 02,(తెలంగాణ పత్రిక):** గజ్వేల్ మున్సిపాలిటీ కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, సైన్స్ టీచర్ రాజు తెలిపారు. సిద్దిపేటలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాఠశాలకు చెందిన విద్యార్థిని మనోజ్ఞ ట్రాన్స్పోర్టేషన్ కమ్యూనికేషన్ అంశాలపై చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు వారు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న విద్యార్థి మనోజ్ఞను, అందుకు కృషి చేసిన సైన్స్ టీచర్ రాజును పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం సోమవారం అభినందించారు.

# కేజీబీవీ నీ తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

## - ప్రత్యేక అధికారిణి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారినీ తనూజ





**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్02(తెలంగాణ పత్రిక):**దుబ్బాక పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారిణి,జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ సోమవారం ఎంఈవో జోగు ప్రభుదాస్, ఎంపిడిఓ భాస్కర్ శర్మ, తహసీల్దార్ సంజీవ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సంధర్బంగా 6,10వ తగరతికి విద్యార్థులతో మాటామంతీ జరిపారు.అనంతరంవిద్యార్థులతో కలిసి భోజనం చేశారు.స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించి రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

### 2028 ఒలంపిక్స్ లో మెడల్స్ సాధించడమే లక్ష్యంగా విద్యార్థులకు ప్రోత్సాహం
### గ్రామాల్లో 7,8 తేదీలలో సీఎం కప్ క్రీడా పోటీలు
### -కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 02:**ఒలంపిక్ క్రీడలలో మెడల్స్ సాధించే దిశగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ఈనెల 7, 8 తేదీలలో గ్రామాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్, సీనియర్ ఆటగాడు కమిటీలో సభ్యులుగా ఉంటారని ,అనంతరం మండల స్థాయికి వచ్చిన క్రీడాకారులతో ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయిలో సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలు ప్రత్యేక అధికారి అధ్యక్షతన, ఎంపీడీవో కన్వీనర్ గా, తహసిల్దార్, ఎంఈఓ, స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరపున ఒకరు సభ్యులుగా ఉంటారని చెప్పారు. మండల స్థాయి క్రీడా పోటీల అనంతరం జిల్లా స్థాయిలో ఈ నెల 16 నుండి 21 వరకు 5 రోజులపాటు సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా కమిటీ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ,ఎస్పీ వైస్ చైర్మన్ గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కోవైస్ చైర్మన్ గా ఉంటారని, స్పెషల్ ఆఫీసర్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, డిఈఓ, జిఎం ఇండస్ట్రీస్, మున్సిపల్ కమిషనర్, ఎస్జీఎఫ్ డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, డిపిఆర్ఓ, సీఈవో, డి ఐ ఓ ఆధ్వర్యంలో ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు.అన్నిస్థాయిలో క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రత్యేకించి పోటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ముఖ్యంగా 2028 లో నిర్వహించనున్న ఒలింపిక్స్ లో రాష్ట్రం నుండి మెడల్స్ సాధించే దిశగా క్రీడాకారులను తయారు చేయాలని ఆమె ఆదేశించారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా నూతన స్పోర్ట్స్ అధికారి నర్సిరెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజా ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా కేంద్రంలోఘనంగా ఆరోగ్య ఉత్సవాలు
### వర్చువల్ విధానంలో పారా మెడికల్ నర్సింగ్ స్కూల్ ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రారంభోత్సవం.
### మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు.
### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెడికల్ ప్రిన్సిపల్స్ రవీందర్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి






**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ పద్దతిలో పారామెడికల్, నర్సింగ్ స్కూల్, ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి, డి సి హెచ్ ఎస్ సూపరిండెంట్ శివ దయాల్ , ప్రొఫెసర్ శాంత కుమారి,, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి శాంత కుమారి, వైస్ ప్రిన్సిపల్ వాణి పద్మజ వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో పెట్టుబడి పెట్టిన బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### ప్రజా సంఘాలనాయకులు వెలిశాల క్రిష్ణమాచారి



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 02:**తెలంగాణ పత్రిక కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలలు,మౌళిక వసతుల నిమిత్తం పనులకు ఖర్చులు పెట్టిన వారికి ఇంతవరకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించలేదు మండలంలోని పాఠశాలలు, గోలేటి, కాలని, పాఠశాలలో ఖర్చులు పెట్టిన అభ్యర్థులు మాయ రేకులగుడ, కైర్గుడలోని విజయ నక్కలగుడ జానకి, రాంపూర్ సునిత పాసిగాం రమాదేవి, తుంగెడ సమీర అను వాళ్ళు పాఠశాలలోని లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి 6,7 నెలలు గడుస్తున్న కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని దీంతో అప్పులు తెచ్చి పెట్టి నందున యాజమానుల ఒత్తిడి తీవ్రంగా ఉందని దీనివల్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారని సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాల నాయకులు వెలిశాల క్రిష్ణమాచారి తో కలిసి జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ డే సందర్భంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది, బిల్లులు పెండింగ్లో ఉండడంతో అప్పులు తీర్చలేక తరచు గొడవలు అవుతున్నాయి, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టినందున తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైన స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లింపులు చెయ్యాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని అన్నారు.

# సీఎం కప్ నిర్వహణపై సమావేశం



తొగుట, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):తొగుట మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ నిర్వహణపై ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ మండల జిల్లా స్థాయిలో సీఎం కప్ నిర్వహణపై ఎంపీడీవో సలహాలు సూచనలు అందజేశారు. గ్రామస్థాయిలో 7, 8 తేదీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో 10, 11, 12 తేదీల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. కబడ్డీ, కోకో క్రీడాంశాల్లో క్రీడాకారులు ఓపెన్ టు ఆల్ ప్రకారం పాల్గొనవచ్చని, అదేవిధంగా వాలీబాల్ క్రీడాంశంలో ఒకటి 1.1.2007 రోజున పుట్టిన వారు, ఆ తర్వాత పుట్టిన వారు అర్హులని తెలిపారు. కబడ్డీ క్రీడాంశంలో మహిళల విభాగంలో 75 కిలోల కంటే తక్కువ బరువు బరువును కలిగి ఉండాలని, అదేవిధంగా పురుషుల్లో 85 కిలోల లోపల బరువులు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంపీఓ, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిడీలు పీఈటీలు, వివిధ గ్రామాల సెక్రటరీలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ అభ్యుసుడ్ పోస్టర్ ఆవిష్కరణ..




( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 2: మండల కేంద్రంలోని జి జె సి లో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య సూచన మేరకుఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ మర్సకట్ల అనిల్ కుమార్ అధ్యాపకులు కవిరాజ్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, రామ్మూర్తి,సుధాకర్,బాబు, సతీష్,ప్రదీప్,లక్ష్మణ్,గౌరీ శంకర్ సైద,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సేవా భావం పెంపొందించుకోవాలి...

### స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య..




**కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక)**ప్రతి ఒక్కరు సేవా భావం పెంపొందించుకోవాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు.సోమవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న జలగం వీరస్వామి ప్రియ శిష్యుడు హుస్నాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ధరావత్ తిరుపతి నాయక్ పాఠశాల హెచ్ఎం కోట కనకయ్య,తన గురువు జలగం వీరస్వామితో కలిసి పాఠశాలలోని 25 మంది ఎస్ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... ధరావత్ తిరుపతి తన గురువు జలగం వీరస్వామి కోరిక మేరకు విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం దాత తిరుపతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి మిత్ర బృందం రమేష్ నాయక్, శీను నాయక్, భాస్కర్ నాయక్, రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశబోయిన వెంకన్న,ఎస్.నరేష్ కుమార్,జి.గోపికృష్ణ,టి. భార్గవి,ఎండి ఫాహీమ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఓరిగంటి సత్యనారాయణకు ఘన నివాళులు



**తుంగతుర్తి : డిసెంబర్ 2. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి** :తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. వారి పార్థివ దేహానికి పూలమాల అర్పించిన పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్స్ అసోసియన్ ఆల్ ఇండియా. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనం న్యూస్. రెంటాల కరుణకుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ముత్యాల బాలకృష్ణ, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జానీ, టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా స్టాపర్ పోతురాజు వెంకన్న, గ్రేట్ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ యాకన్న, సత్యనారాయణ మరణ వార్త తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు కంటతడి పెట్టించింది ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి రిటైర్డ్ ఉద్యోగి అయినా సత్యనారాయణ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సమస్యల కొరకు పోరాడారు. ఓరిగంటి సత్యనారాయణ ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం.ఆయన మరణ వార్త అందరికీ తీరని బాధాకరమైన విషయం. ఆయన మరణ వార్త తెలుసుకొని పలువురు నాయకులు పూలమాలలతో నివాళులర్పించిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.సుదర్శన్, రెడ్డి,అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పి. సంతోష్, కోశాధికారి సంపత్ రావు, కార్యదర్శి పుల్లయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ యాదగిరి, సుధాకర్, రాజయ్య, దాసు,రామచంద్ర రెడ్డి, రామచంద్రయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉద్యోగులు, నాయకులు, తదితరులు, వచ్చి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సైబర్ నేరాలపై మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన




**రాయికల్ డిసెంబర్ 2(తెలంగాణ ప్రతిక) :** రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగిత్యాల జిల్లా సైబర్ నేరాల నియంత్రణ కోఆర్డినేషన్ సెల్ పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఐ సుధీర్ రావు పోలీసు శాఖ కళాబృందంచే అవగాహన సమావేశాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించి సైబర్ నేరాలను నియంత్రించడానికి తగు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుధీర్ రావు మాట్లాడుతూ ట్రాఫిక్ పైన అవగాహన కల్పించారు లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని మరియు ఎట్టి దుర్వ్యసనాలకు అలవడకుండా చక్కగా విద్యాభ్యాసం చేసి విద్యార్థులు తమ జీవితాలను సార్ధకం చేసుకోవాలని ఎస్ఐ తెలిపారు.అనంతరం పోలీస్ కళాబృంద గాయకులు పిల్లల్లో నైతిక సామాజిక విలువలు సూచించే పలు పాటలు పాడి విద్యార్థినీ విద్యార్థులను అలరించారు . ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవేందర్, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ పుప్పాల దేవేందర్, ప్రొగ్రాం కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్, మనోహర్ రెడ్డి, ఉపన్యాసకులబృందం , పోలీస్ కళాబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 తెలంగాణ పత్రిక సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు .జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృకృథానికి ప్రజలు యువజన సంఘాల నాయకులు హర్షిస్తున్నారు.

# ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ పేరిట అక్రమ వసూళ్లు

### లక్షల్లో వసూలు చేస్తున్న ఓ జర్నలిస్ట్



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 02 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు యూనియన్ పేరిట అక్రమ వసూలు చేసుకుంటూ నేను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నానని హైదరాబాదులో జరిగే రాష్ట్ర మహాసభలు ఉన్నాయని వసూళ్లకు తిరుగుతూ కాదేపురం గంగారం అనే వ్యక్తి యూనియన్ సభ్యులకి ఎలాంటి సమాచారం లేకుండా ఇష్టరీతినా వసూలు చేస్తూ ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం పట్ల ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు ఈ తీరు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమ వసూళ్లకు పాల్పడిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న పై రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుశెట్టి హనుమాన్లు ఉపాధ్యక్షులు కోటగిరి సతీష్ సీనియర్ పాత్రికేయులు ఎర్రవట్టి పోషిరాం,లక్ష్మణ్ నాయక్ సునీల్ రాథోడ్,డప్పు రమేష్ ఎస్సీ ఎస్టీ యూనియన్ విలేకరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చండి సారూ..!



తెలంగాణ పత్రిక ఖమ్మం ఏనుకూరు (డిసెంబర్ 2) ఏన్కూర్ మండలం లోని తూతక్క లింగన్నపేట గ్రామపంచాయతీలో ఇందిరానగర్ కాలనీవాసులు తాగునీటి సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారు తాగునీటిని వెంటనే అందించాలని స్థానిక స్పెషలాఫీసర్ కు వినతి పత్రాన్ని అందజేశారు గ్రామంలో గత 20 రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు రాక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రభుత్వ అధికారులకు అనేకసార్లు విన్నవించిన నిమ్మకి నీరు ఎత్తినట్టు ఉంది తప్ప పట్టించుకున్న పాపాన్నిపోలేదు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇందిరా నగర్ కాలనీ వాసులకు మిషన్ భగీరథ తాగునీరు వెంటనే అందించాలని కాలనీవాసులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు, కార్యదర్శి రేపాకుల నరసరావు ,రేపల్లె నరసింహారావు భూక్య లక్ష్మ పంతగారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైన భీమారం విద్యార్థులు

### అభినందించిన మండల ఎం.ఈ.ఓ మధుసూదన్ రెడ్డి



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక) భీమారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పుప్పాల రచన, చిలువేరి రుచిత ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోషియేషన్ జూనియర్స్ అండర్-19 క్రీడా పోటీల్లో ప్రతిభ కనపరచి నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ తెలుపగా వీరిని మండల విద్యాధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్తేరు రాణీ, నవ్య, గ్రామ మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ-రఘు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఏఏపి చైర్మన్ డిండిగల లావణ్య, మాజీ ఉపసర్పంచ్ బసవరాజుల రాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నాంపల్లి లక్ష్మి-నర్సయ్య, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

## జగిత్యాల మాత శిశు కేంద్రంలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ప్రారంభం

### హర్షం వ్యక్తం చేసిన ట్రాన్స్ జెండర్స్



జగిత్యాల జిల్లా : తెలంగాణ దినపత్రిక ప్రతినిధి02౼12౼2024 జగిత్యాల జిల్లా మత శిశు కేంద్రంలో సమాన గౌరవం సమగ్ర వైద్యం అందేలా జగిత్యాల ట్రాన్స్ జెండర్స్ కీ ప్రత్యేక గుర్తింపు ఇస్తూన్నా తెలంగాణ ప్రభుత్వంనికి మరియు జగిత్యాల జిల్లా వైద్య సిబ్బందికి జగిత్యాల జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షులు బక్కశెట్టి నిహారిక వారి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా వైద్య సిబ్బంది తో పాటు ప్రశాంతి,రాధికా,రాంబాయి, జానూ,రేణుక,ఆరోహి, రమ్య, మహారెడ్డి, అనూష,సుధ, ఇతర ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు

## భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 51000/ వేల రూపాయల ఆర్థిక సాయం

ఆమనగల్లు డిసెంబరు 2(తెలంగాణ పత్రిక):కడ్తాల్ మండల కేంద్రంలో భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 51000/వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది. సంఘం ఆధ్వర్యంలో త్వరలో నిర్మాణం కాబోతున్న భవనము మరియు భవన ఆవరణలో భగత్ సింగ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని గాను 51000 రూపాయలను మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, ట్రస్ట్ చైర్మెన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా కమిటీ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రొళ్ళ రాఘవేందర్, కానుగుల లక్ష్మయ్య, సత్యం, శివ, మహేందర్, జంగయ్య, వెంకటేష్, శ్రీను, మురళి, శంకరయ్య, మహేష్, నరసింహ, మహేష్, నాయకులు డైరెక్టర్ లాయక్ ఆలీ, మంగళపల్లి నరసింహ, మధు, జంగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

హైదరాబాద్:డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక : సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని మాదగోని సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదగొని సత్యం మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉ



న్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి. ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,యాదగిరి ముదిరాజ్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):వివోఎ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వివోఎ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పట్టూరి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్ లో జరిగిన యూనియన్ సమావేశంలో తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అందరి వివోఏ లకు డ్రెస్ కోడ్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వివోకు సంబంధించిన ట్యాబులు ప్రభుత్వం కొని ఇవ్వాలని కోరారు. అతి త్వరలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అతి త్వరలో వివోఎ లకు తీపి కబురు నూతన సంవత్సరములో చెప్పనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొక్క బిక్షపతి,ప్రధాన కార్యదర్శి విజయ, కోశాధికారి ప్రేమలత, హసన్ పర్తి మండల అధ్యక్షులు కవిత, ప్రధాన కార్యదర్శి సునీత, అయినవోలు మండల అధ్యక్షులు పూలక్క,పరకాల మండల అధ్యక్షులు సాంబయ్య,నడిగూడ మండల అధ్యక్షులు ధనక్క, ఆత్మకూరు మండల అధ్యక్షులు రాధ,శాయంపేట ప్రధాన కార్యదర్శి సుహాసిని,దామెర మండల అధ్యక్షులు హైమ పాల్గొన్నారు.

## మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు సేవలు అభినందనీయం

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామంలో మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు రేండ్ల శ్రీనివాస్ పద్మ మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా పదిమంది ఆడపిల్లలకు ఒక్కొక్కరికి 5000 చొప్పున డిపాజిట్ చేసి బాండులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా వారికి అందజేశారు. కొండయ్య పల్లె గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు గత ఏడు సంవత్సరాలుగా ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ లను చేస్తున్నారు. మా ఊరి మహాలక్ష్మి ట్రస్ట్ ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే మేడిపల్లి సత్య%శీ% అభినందించారు. అదే గ్రామానికి చెందిన తుమ్మల నరెందర్ అనారోగ్యంతో చనిపోగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన వంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సంధ్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మహిళ సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి వంట గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం



జరుగుతుందన్నారు. గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వేముల భాస్కర్ జాగిరపు శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న,రెండ్ల రాజిరెడ్డి,అట్లా రాజిరెడ్డి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల సౌకర్యాలు మెరుగుపరచండి-ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్

కొడిమ్యాల డిసెంబర్ 02. (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీకి సౌకర్యాలను మెరుగుపరిచి విద్యార్థిని విద్యార్థులను ఆదుకోవాలని జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ నేడు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వం లో 2018 సంవత్సరంలో రూపాయలు 37.28 లక్షల రూపాయలతో అప్పటి రోడ్లు భవనాల శాఖ మాత్యులు టి జీవన్ రెడ్డి శంకుస్థాపన చేసి భవన నిర్మాణం చేయడం జరిగింది. అప్పటి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పడమర దిక్కు ప్రహరీ గోడ నిర్మాణం చేయకపోవడం వలన కాలేజీ ఆవరణలోకి పశువులు పందులు కుక్కలు వచ్చి విద్యార్థుల చదువుకు అటంకం జరుగుచున్నది. అంతేకాక ఫ్లోరింగ్ సరియగు విధంగా నాణ్యతతో పని చేయకపోవడం మూల్యాన భవన రూముల్లో సిమెంటు కుంగి పోవు చున్నది అదేవిధంగా గ్రౌండ్లో సిమెంటు సీసీ లేకపోవడం మట్టి వలన



చెట్లు మొలసి వాన కురిసినప్పుడు బురదమయమగుచున్నది ఇంతకుముందు అధికారు లకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రం ఇచ్చిన ప్రయోజనం సూన్యంగా ఉందని ప్రభుత్వ అధికారులు వెంటనే కాలేజీకి నిధులు సమకూర్చి సౌకర్యాలు మెరు గుప రచాలని విద్యార్థులను ఆదుకోవా లని అక్కపెల్లి రవీందర్ ఆర్టిఏ జిల్లా అధ్యక్షులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వినతి పత్రాన్ని స్థానిక ఎంపీ మరియు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా డబుల్ బెడ్ రూం ఇండ్లు

### అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయని, డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ వంజరి వెంకటేష్ కోరారు. ఈమేరకు సోమవారం నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, జిల్లాలోనీ నియోజకవర్గాలలో ఉన్న మున్సిపాలిటీలు మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, రామకృష్ణాపూర్, బెల్లంపల్లి మున్సిపాలిటీల పరిధిలో గత ప్రభుత్వం పేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు నిర్మించడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు కొరకు పేదల నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ గత ప్రభుత్వం పేద ప్రజలకు ఇవ్వలేకపోవడంతో పేద ప్రజల సొంతింటి కళ నెరవేరక పోయిందని ఆరోపించారు. కోట్లు ఖర్చుపెట్టి కట్టినటువంటి రెండు పడక గదుల ఇండ్లు ఇప్పుడు నిరుపయోగంగా ఉండడంతో ఇండ్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ లో పేద ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లుల కోసం దరఖాస్తుల స్వీకరించబోతుంది, దానికంటే ముందు గత ప్రభుత్వం కట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు అర్హులైన నిరుపేదలకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ఈనాటి ప్రభుత్వం మంచి ఆలోచన చేసి, వెంటనే ఈ ఇండ్లను పేద ప్రజలందరికీ అందించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందిస్తూ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మీద సర్వే జరిపిస్తున్నామని, ఖచ్చితంగా పేద ప్రజలకు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు

## పశువర్ధక శాఖ జిల్లా డైరెక్టర్‌గా వెంకటనారాయణ



తెలంగాణ పత్రిక ఖమ్మం : వైరా (డిసెంబర్ 2)పశువర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ కె వెంకటనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించారు మరిన్ని సేవలు అందించాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ,బొడ్డు వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి, డి శేషగిరిరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య కమిటీ సభ్యులు ఈ ప్రభాకర్ జెకె ప్రసాద్ ఎస్ కె సుభాని పాల్గొని సన్మానించరు

## అంబులెన్స్ డ్రైవర్ హల్‌చల్




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 02:నిజామాబాద్ నగరంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ హల్‌చల్ చేశాడు. హైదరాబాద్ రోడ్‌లో సోమవారం సాయంత్రం మద్యం మత్తులో డ్రైవర్ మహమ్మద్ ఇసాక్ అంబులెన్స్ ను అతివేగంగా నడిపి ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. ఆ సమయంలో అంబులెన్స్‌లో పేషెంట్లు లేకున్నప్పటికీ.. సైరన్ వేసుకుని వెళ్తున్నాడు. పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయగా అతిగా మద్యం తాగినట్లు గుర్తించారు. ఆల్కహాల్ శాతం 120 పైబడి వచ్చింది. కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ట్రాఫిక్ సీఐ పబ్బ ప్రసాద్,ఎస్సై సంజీవ్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ..



జగిత్యాల జిల్లా డిసెంబర్ 2(తెలంగాణ ప్రతిక):ఇబ్రహీంపట్నం మండలం ఎర్థండి గ్రామంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అయ్యప్పస్వామి కీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ స్వామి,అయ్యప్ప స్వాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడికి తన వంతు ఆర్థిక సాయం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు మల్లేశం గౌడ్



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:02( తెలంగాణ దినపత్రిక ) నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామం లో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న పోచమ్మ గుడికి తమ వంతు ఆర్థిక సహాయం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు

## గురుకులాల బాట పట్టిన బిఆర్ఎస్ వి నాయకులు

భీమారం డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక): చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో గురుకులాల బాట పట్టారు. సోమావారం బీమారం మండల కేంద్రంలోని కేజీబీవీ గృహంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గురుకుల బాట ఇన్చార్జి చెన్నమల్ల చైతన్య, బిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు బడికెల శ్రవణ్, బిఆర్ఎస్ వై వేముల శ్రీకాంత్ గౌడ్, హాజరైయ్యారు. వీళ్ళని హాస్టల్ లోకి రానివ్వకుండా స్థానిక పోలీస్ లు అడ్డుకొవడం జరిగింది. ఈ సందర్భంగా బాఆర్ఎస్ వి నాయకులు మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థుల కు నాణ్యమైన ఆహారం ఇవ్వకుండా సరైన శుభ్రత పాటించకుండా పిల్లల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆడుకుంటున్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నాశనం అయింది, విద్యాశాఖ మంత్రి ని కూడా ఏర్పాటు చేయకుండా విద్యార్థుల భవిష్యత్తు ను ముఖ్యమంత్రి రేవంత్ అర్ధాంనంతరంగా ముంచుతున్నారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రణీత్ గౌడ్, రాజేష్ నాయాక్, అనిల్, నూతన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# 70 లక్షల విలువైన గంజాయి మొక్కల జప్తు

## - జిల్లా ప్రజల క్షేమం కోసం చెట్టు, పుట్ట, వాగు, వంక, ప్రతీచోట నిఘా ఉంచడం మాత్రం ఖాయం - జిల్లా ఎస్పీ జానకి షర్మిలమాదకద్రవ్యాలు మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయంగా నిర్మల్ పోలీస్ మీకోసం








నిర్మల్ జిల్లా ప్రతినిధి(గ్రని భోజన్న)–డిసెంబర్–2–తెలంగాణ పత్రిక:– బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకునేలా యువత పెడదారిన పడడం మంచిది కాదు అని నవ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కలపాల్సిన అవసరం యువతపై ఉందని అందుకు స్వచ్ఛందంగా నిర్మల్ జిల్లాలో గంజాయి అనే పేరు లేకుండా చేసేందుకు యువకులే 100కు 100% దూరం చేసేలా ఒక శక్తిగా మారాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలో వ్యవసాయ భూమిలో అంటే పత్తి పండిస్తున్న భూమిలో గంజాయి చెట్లను పెంచుతున్నారు అనే పక్కా సమాచారంతో జిల్లా పోలీ సు యంత్రాంగం కదిలింది. వాహనాలతో అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అన్ని పంట పొలాలు పంట చేన్లు ఉండడంతో స్వయంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల కాలినడకన డాగ్ స్క్వాడ్ మరియు పోలీస్ సిబ్బందితో కాలినడకన వెళ్లి పరిశీలించగా దాదాపు 70 లక్షల విలువగల గంజాయి మొక్కలను సప్త చేసి జిల్లా ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. గంజాయి మత్తు మహమ్మారి అని దానిని విక్రయించిన వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం తోపాటు గంజాయిని నిర్మల్ జిల్లా నుండి తరిమికొడదాం అనే నినాదంతో దాదాపు గంజాయి సాగు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**మంగల్ సింగ్ తాండా**

వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తే.. పదోపరకు ఆదాయం వస్తుందని, పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించి, సులభంగా డబ్బు సంపాదించ వచ్చు అనే ఉద్దేశ్యంతో ఒక అడుగు ముందుకేసి తన పొలంలో గంజాయి మొక్కల పెంపకాన్ని అంతర్పంట గా భావించి సాగు చేసి చివరికి పోలీసులకు చిక్కి కటాకటాలు పాలైనారు. వాహనాలు కూడా వెళ్ళలేని ప్రదేశంలోకి, అరణ్యం లో రోడ్లు సరిగా లేని ప్రాంతాలలో గంజాయి సాగు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం తో జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐ.పి.ఎస్ నేతృత్వంలో ప్రత్యేక టీంతో ఆల్లంపల్లి మరియు బాబానాయక్ తండా ప్రాంతాలలో ఎస్పి డా.జానకి షర్మిల ఐ.పి.ఎస్ కి వచ్చిన పక్క సమాచారంతో...! ద్విచక్ర వాహనంపై వెళ్లి కంది మరియు పత్తి పంటలలో కంటికి కనపడకుండా అంతర్ పంటగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను పట్టుకోవటం జరిగింది....

! పట్టుకున్న తర్వాత వాస్తవ పరిస్థితులు
గమనిస్తే చాలా భయానకమైన విషయాలు తెలిశాయి....!
గంజాయి సాగు చేస్తే లక్షల రూపాయలు గడించవచ్చని... అదే ఆశతో చేస్తున్నట్టు ప్రాథమిక విచారణలో తెలిసింది....!

సులభం గా డబ్బు సంపాదనతో పాటు తన అవసరాలకోసం ఏకంగా ఒక గృహపరిశ్రమ తరహాలో నిందితుడు తన పంట పొలంలో గంజాయి మొక్కల పెంపకం చేపట్టారు అని విశ్వసనీయ సమాచారంతో ఎస్పి నేతృత్వంలో ప్రత్యేక టీం వెళ్లి గంజాయి మొక్కలను గుర్తించి వాటి స్వాధీనం చేసుకోవడంతో... సినీ పత్తిలో వెళ్లిన జిల్లా ఎస్పీ... మొక్కలను సుమారు 70 లక్షలు రూపాయలు విలువచేసే గంజాయిని , నిందితులను.. ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి అప్పగించడమైనది...!

**వివరాల్లోకి వెళితే కడెం మండలం లోని ...**

1.టకాడ ఇందల్, అల్లం పల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న బాబానాయక్ తాండ గ్రామా శివారులోని తన యొక్క తండ్రి వ్యవసాయ భూమిలో పత్తి, కంది (తొగరు) పంటలో అంతర పంటగా ఉన్న గంజాయి మొక్కలను గుర్తించినాము. అక్కడే ఉన్న టకాడ ఇందల్ మమ్మల్ని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా,మేము అతన్ని పట్టుకొని ఈ వ్యవసాయ భూమి ఎవరిది అని అడగగా అతడు ఇట్టి వ్యవసాయ భూమి మాదే అని చెప్పగా నేను అట్టి వ్యక్తిని విచారించమని పంచులను కోరగా వారు అట్టి వ్యక్తిని విచారించగా, తన పేరు టకాడ ఇందల్ తండ్రి హరిచంద్, వ. 35సం.లు, కులము: మథుర, వృత్తి: వ్యవసాయం, నివాసం మంగల్ సింగ్తండా, బాబనాయాక్ తండా కడం మండలం. తన నాన్న టకాడ హరిచంద్ పేరు పై బాబా నాయక్ తండా గ్రామ శివారులో సర్వే నెం. 80/136 యందు 2 ఎకరాల 15 గుంటలు మరియు సర్వే నెం 80/ 361 యందు 3 ఎకరాల 15 గుంటలు వ్యవసాయ భూమి కలదు. తన నాన్న వృద్యాప్యం వల్ల ఇంటి వద్దనే ఉంటున్నాడు. తన నాన్న పేరు మీద గల భూమిని తాను గత 4 సం. ల నుండి సాగు చేస్తున్నాడని తాను ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో అట్టి వ్యవసాయ భూమిలో పత్తి మరియు కంది(తొగరు) పంటతో పాటు అంతర పంటగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడని తన వ్యవసాయ భూమిలో చాలా గంజాయి మొక్కలు ఉన్నాయని అట్టి వ్యవసాయ భూమిలో ఉన్న పచ్చి గంజాయి మొక్కలు/చెట్లు చూపించినాడు. అట్టి గంజాయి మొక్కలను పీకించి తర్వాత నేను పంచుల సమక్షంలో నెరస్తుని యొక్క నేరము ఒప్పుదల మరియు జప్తు పంచనామా నిర్వహించి అట్టి గంజాయి మొక్కలను లెక్కించగా అవి మొత్తం 83 గంజాయి మొక్కలు కలవు ఇట్టి గంజాయి మొక్కలను ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషిన్ తో తూకం వేయించగా వాటి బరువు 48.64 కిలోలు కలవు వాటి విలువ 41,50,000/–రూపాయలు కలదు. తనతో పాటు తన గ్రామస్తులైన కసావత్ సజన్ లాల్ గోతి రవీందర్, కచ్చికడ స%శీ%తోష్, బామానే సురేందర్, పేలియ ప్రతాప్ సింగ్ అనువారు కూడా వారి యొక్క వ్యవసాయ భూమిలో గంజాయి సాగు చేస్తున్నారని మీరు నాతో వస్తే చూపిస్తానని చెప్పినాడు. 2.కసావత్ సజన్ లాల్ పత్తి మరియు కంది(తొగరి) చెనులోకి వెళ్ళి ఆ చేను లో గంజాయి మొక్కలను గుర్తించినాము ఆ చేను లో ఉన్న కసావత్ సజన్ లాల్ పారిపోయే ప్రయత్నం చేయగా, మేము అతన్ని పట్టుకొని అట్టి వ్యక్తిని విచారించగా, తన పేరు కసావత్ సజన్ లాల్ తండ్రి మంగల్ సింగ్, వ. 52 సం.లు, కులము: మథుర, వృత్తి: వ్యవసాయం, మంగల్ సింగ్ తండా, బాబనాయాక్ తండా, కదం మండలం, తనకు బాబా నాయక్ తండా గ్రామ శివారులో సర్వే నెం. 80/196 యందు 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. తాను ఎక్కువ డబ్బులు సంపాదిం చాలనే ఉద్దేశ్యంతో తన వ్యవసాయ భూమిలో పత్తి మరియు కంది(తొగరు) పంటతో పాటు అంతర పంటగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నానని చెప్పగా అక్కడ మొక్కలను పీకించి తూకం వేయించగా వాటి బరువు 400 గ్రాములు కలదు వీటి విలువ 1,00,000/–రూపాయలు కలదు.

3. గోతి రవీందర్ యొక్క పత్తి మరియు కంది(తొగరి) చెనులోకి వెళ్ళి ఆ చేనులో గంజాయి మొక్కలను గుర్తించినాము, వాటి విలువ 8 గంజాయి మొక్కలను గుర్తించాము, వాటి బరువు 2. 53 కిలోలు కలదు వీటి విలువ 4,00,000/–రూపాయలు ఉంది.

4. కచ్ కద్ సంతోష్ యొక్క పత్తి మరియు కంది(తొగరి) చెనులోకి వెళ్ళి ఆ చేను లో 16 గంజాయి మొక్కలను కలవు వాటి బరువు 3.49 కిలోలు కలవు వీటి విలువ 8,00,000– రూపాయలు ఉంది.

5.బామానే సురేందర్ పొలం లో వేతకగా కంది(తొగరు) పంటతో పాటు అంతర పంటగా సాగు చేస్తున్న 16 గంజాయి మొక్కలను చూసాము, వాటి బరువు 3.29 కిలోలు కలదు వీటి విలువ 8,00,000– రూపాయలు కలదు

6. పేలియ ప్రతాప్ సింగ్ యొక్క పత్తి మరియు కంది(తొగరి) చెనులోకి వేతకగా 20 గంజాయి మొక్కలను గుర్తించాము వాటి బరువు 4.08 కిలోలు కలవు వీటి విలువ 10 లక్షల రూ. గా ఉంటుంది. ఈ సందర్భంగా ఎస్పి గ్రామస్తులతో మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు రహస్యం గంజాయి లాంటి మత్తు పదార్థాల కోసం వచ్చిన, మీ గ్రామ పరిసర ప్రాంతాల్లో పండిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే 8712659555, 8712659599 సెల్ నంబర్ కు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ప్రజలు, పోలీసులు సమిష్టిగా కల్సి నిర్మల్ జిల్లా నుండి గంజాయి మహమ్మారీని తరిమికొడుదామని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ లో గంజాయి అక్రమ రవాణా నియంత్రణతో పాటు గంజాయి విక్రయదారులు, వినియోగదారులను ఉక్కుపాదంతో అణివేయాలనే లక్ష్యంతో నిర్మల్ పోలీసు అధికారుల పని చేస్తూ ఉంటారు. సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో దేశ అభివృద్ధి కీలకమైన యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చేందుకుగాను



వాహనం సైతం వెళ్లలేని చోటికి కాలినడకన వెళ్తున్న SP జానకి షర్మిల

మత్తుపదార్థాల అక్రమరవాణాకు పాల్పడితే సహించేది లేదని అలాగే చట్ట వ్యతిరేక కార్యాలపాలకు పాల్పడితే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. దేశ భవిష్యత్తుయిన యువతను గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తూ, వారి కుటుంబాలను సమస్యల వలయంలోకి నెట్టివేయడంతో పాటు విధ్యార్థిని విధ్యార్థులు సైతం ఈ గంజాయి ఉచ్చుకు చిక్కికొని వారి భవిష్యత్తు అంధకారం చేసుకోవడంతో పాటు, వారి తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు గంజాయి లాంటి మత్తు పదార్థాల ద్వారా చిద్రమవుతున్నాయి. నేటి సమాజంలో ప్రమాదకారిగా మారిన గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టిడి చేయాలనే లక్ష్యంతో నిర్మల్ పోలీసులు పని చేస్తున్నారు. 8712659555, 8712659599 ఫోన్ నంబర్ ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా ముందుగా వచ్చి గంజాయిని విక్రయిస్తున్న విక్రయదారులతో పాటు నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయిని సేవించే వారి వివరాలు పోలీసులకు సమాచారం అందించడం ద్వారా గంజాయి విక్రయదారులు, వినియోగదారులను అణిచివేసే ధోరణి ప్రారంభమయినది. ఈ తనిఖీల్లో పాల్గొన్న మరియు చాక చక్యంగా వ్యవహరించిన డిఎస్పీ ప్రబాకర్, ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా రావు, కడెం ఎస్ఐ కృష్ణ సాగర్, అర్.ఎస్.ఐ రవి కుమార్, జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది సాయి, సిసిఎస్ సిబ్బంది తిరుపతి, గణేష్, సతీష్ లను, హెడ్ కానిస్టేబుల్ కైలాష్, కానిస్టేబుల్ బీమ్ రావు, షారుక్, హోమ్ గార్డ్ అదికారులు శ్రీనివాస్, వెంకటేశ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## రుణమాఫీ కోసం రైతులు ఆందోళన

# పూసల పాడు సోసైటి ఎదుట రైతులు నిరసన

తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (డిసెంబర్ 2) రైతులందరికీ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైరా మండలం పూసల పాడు సోసైటి ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేసి సిఈఓ కృష్ణకి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ పూర్తి అయింది అని రెండు లక్షల రూపాయలు పైన ఉన్న రైతులకు తర్వాత విడతల వారిగా చేస్తామని ప్రకటించడం తో రెండు లక్షల రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ కాక గందరగోళం ఒత్తిడి కి గురి అవుతున్నారు అని అన్నారు, ఆధార్ కార్డ్, బ్యాంకు అకౌంట్ పేరులో టెక్నికల్ గా అక్షర దోషాలు ఉంటే రుణమాఫీ జాబితాలో పేర్ల లేకుండా చేశారు అని అన్నారు, ఒక రైతు ఆధార్ నెంబర్ మరో రైతు బ్యాంకు అకౌంట్ నెంబరు తో లింక్ చేశారు అని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు అన్నారు ఈ లాంటి టెక్నికల్ సమస్యలు పరిష్కారం చేసి వెంటనే రైతుల ఎకౌంటుకు రుణమాఫీ సొమ్ము జమ్మ చేయాలని కోరారు. తల్లిదండ్రులు పేరుతో పట్టాదారు పాస్ పుస్తకం ఉండి బ్యాంకు లో వారి పేర్ల తో అప్పు ఉండి అట్టి భూమి బిడ్డలు పేరుతో బదలాయింపు జరిగితే భూమి లేదు అనే పేరుతో రుణమాఫీ చేయలేదు అన్నారు,గత కాలంలో పహాణి నకల పైన పంట



రుణాల పొందిన రైతులకు కూడా రుణమాఫీ వర్తించలేదని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు లకు పైన ఉన్న మొత్తం అప్పు చెల్లించారని అన్నారు అనేక గ్రామాల్లో రైతులు రెండు లక్షల లోపు బ్యాంకు రుణం ఉన్న కూడా రుణమాఫీ వర్తించలేదని అంటున్నారని ప్రభుత్వం ప్రతి రైతు బ్యాంకు ఎకౌంటు ని క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోసైటి మాజీ ఉపాధ్యక్షులు ముక్కా గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, గాలి సాంబశివ రావు,శీలం కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవాలపై ప్రజల తిరుగుబాటు

## - హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు ఎందుకు
## - బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంట రాములు యాదవ్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–02 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలపై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకతతో కూడిన నిరసనలు వ్యక్తమవుతున్నాయని, ప్రజా పాలన వాహనాలను ఎక్కడికి అక్కడ ప్రజలు అడ్డుకుంటున్నారనీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గంట రాములు మాట్లాడుతూ,ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఈ విజయోత్సవాలు ఎందుకని, ప్రజల్లో ఒక చర్చ మొదలైందనీ నియోజకవర్గనికి కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటనలకు వచ్చినప్పుడు నిరసనలు వ్యక్తం చేయడం కూడా చూస్తున్నామని, గ్రామాల్లో అయితే సొంత కాంగ్రెస్ పార్టీ నాయకులే హామీలు అమలు చేయకుండా ఈ విజయోత్సవాలు ఎందుకు అంటూ చిదరించుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు. అటు రైతులకు రైతుబంధు, రైతు రుణమాఫీ చేయకుండా, సరిపడా కరెంటు ఇవ్వకుండా రైతులను మోసం చేయడం, ఇటు మహిళ లకు మహాలక్ష్మి కింద నెలకు 2500 ఇస్తానని ఇవ్వకుండా మహిళలను కూడా మోసం చేయడం, విద్యార్థులకు ఏడాది కి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ విద్యార్థి నిరు ద్యోగులను మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలు మీకు కర్ర కాల్చి వాత పెడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్





(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 2 మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో : సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి గారి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపు తప్పి రోడ్డుపై పడడం జరిగింది.

అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనా లను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు . జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు

# తన్నల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కొండ్రపోల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే-నష్ట పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అధికారులకు ఆదేశం...శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 02: దామరచర్ల మండలంలో పనులు మధ్యలో నిలిచిపోయిన కొండ్రపోల్ –కేశవాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఇరిగేషన్ అధికారులు, గ్రామస్థులు, రైతులతో కలసి ప్రాజెక్టు ను పరిశీలించారు.అనంతరం కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ మూడు సంవత్సరాలు అవుతున్నా కూడా నష్ట పోయిన రైతులకు ఎందుకు నష్ట పరిహారం చెల్లించలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరో సంవత్సరం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

బిల్లుల విషయంలో ఏదైనా ఆలస్యం అవుతే సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడతాం కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆపకూడదని అన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఎంత వరకు పూర్తయింది ఇంకా ఎంత వరకు ఉంది అనే ప్రాజెక్టు పూర్తి వివరాలు నాకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య

# 3వ వర్ధంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో ఘన నివాళులర్పిద్దాం

## - ఎఫ్ ఏ ఐ నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్



తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 2 :డిసెంబర్ 4న చైతన్య స్ఫూర్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సి.ఎం. డాఎం కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పిందాం : ఎఫ్ఏఐ నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్డిసెంబర్ 4న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్యగారి 3వ వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్ హైటెక్స్‌లోని హాల్ నెంబర్ – 4లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న డాఎం కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం మరియు ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఏఐ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాఎం కొణిజేటి రోశయ్య విలువలను స్ఫూర్తిని , చైతన్యాన్ని గుర్తు చేసుకుంటూ అందరూ అదేవిధంగా ఎదగాలని కోరుకుంటూ ఈ 'చైతన్య స్ఫూర్తి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని చేయాలని తలపెట్టగానే డాఎం కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం సభ్యులు సీల్‌వెల్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బండారు సుబ్బారావు, ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు మరియు తదితర సభ్యులు ముందుకు వచ్చిన తరువాత ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వచ్చామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టి.జి. భరత్, జీఎమ్ఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు, ఆత్మీయ అతిథులుగా ఆర్యవైశ్య ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ శాసనసభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్లు, వివిధ ఆర్యవైశ్య సేవా సంస్థల నాయకులు, ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని అలాగే ఈ సందర్భంగా విద్యారంగం, సేవా రంగం, బిజినెస్ రంగంలో రాణించి ముందంజలో ఉన్నవారి ప్రతిభను గుర్తించి వారిని డాక్టర్ కొణిజేటి రోశయ్య స్ఫూర్తి అవార్డుతో సత్కరిస్తున్నామని, ఈ సందర్భంగా డాఎం కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం తరుపున ఆర్థికంగా అవసరాలు ఉన్న వారిని గుర్తించి ఆర్థిక సహాయం, వేద పాఠశాల గురుకులానికి మరియు బ్లైండ్ స్కూల్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, ఈ కార్యక్రమంలోనే సుమారు 14 వందల మంది స్పెషాలిటీ వైశ్య వైద్యుల పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నెంబర్ వారి పూర్తి వివరాలతో కూడిన క్యూఆర్‌కోడ్, వారి ఫోటోతో సహా ప్రింట్ చేయబడిన 'నేషనల్ వాసవి డాక్టర్స్ డైరెక్టరీ' అతిథుల చేతులమీదుగా ఈ సమావేశంలో విడుదల చేయడం జరుగుతుందని ఈ డైరెక్టరీలో 11 రాష్ట్రాలలో ఉన్న వైశ్య వైద్యుల వివరాలు అందుబాటులో ఉంచబడ్డాయని ఈ డైరెక్టరీ ప్రచురణకు ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్, సెక్రటరీ జనరల్ కనమర్లపూడి కోటేశ్వరరావు, కమిటీ మెంబర్స్ రమేష్ కె.గ్రంధి, జి. నంబెర్ మల్లు, రాజేంద్రప్రసాద్, డి. నరేష్, డాఎం నాగనంధిని మరియు అన్ని రాష్ట్రాల నుండి కో–ఆర్డినేటర్స్ , డాక్టర్ కో–ఆర్డినేటర్స్ కొన్ని నెలలు శ్రమించి ఈ డైరెక్టరీని రూపొందించడం జరిగిందని, అత్యవసరమైన ఈ డైరెక్టరీని ఎఫ్ఏఐ అవోపావారు అన్ని వైశ్య సంస్థలకు, ట్రస్టులకు, దేవాలయాలకు, అన్నదాన సత్రాలకు, హాస్టల్స్‌కు, వైశ్య పత్రికల వారికి ఉచిత ఆవిష్కరించినరోజే అందజేయబడుతుందని. ప్రతి సంస్థ తరుపున వారి అధ్యకక్షులు,కార్యదర్శి, కోశాధికారులు డిసెంబర్ 4న జరిగే కార్యక్రమంలో పాల్గొని ఈ డైరెక్టరీని తీసుకొని వారి సంస్థలో ఉంచి, సమాజంలోని అందరి సభ్యులకుఈ డాక్టర్స్‌ను వివరాలు అందుబాటులో ఉంచగలరని, డిసెంబర్ 4నాడు ఈ డైరెక్టరీని అన్ని వైశ్య సంస్థలకు ఎఫ్ఏఐ– అవోపా ద్వారా ఉచితంగా ఇవ్వబడుతుంది. వెలకట్టలేనిది ఈ డాక్టర్స్ డైరెక్టరీ అని, వెలకట్టాలంటే అది రూఎం 1200/– పైనే ఉంటుందని, కనిపించే దైవం వైద్యుడని ఎవరైన ఈ డైరెక్టరీ పొందాలనుకునేవారు గోగుల్ ఫామ్‌లో వారి వివరాలు పొందబర్చగలరని దీనికి సంబంధించిన వివరాలు ఈ క్రింది వెబ్‌సైట్‌లో పొందుపర్చామని ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్ తెలియజేశారు. %ఌఌ.ఱుఱ–ఘఱుఱశీజుఞ.శీతీస్ర

## నాగస్నాంపల్లి 128బిజెపి నూతన బూత్ కమిటీ



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:02( తెలంగాణ దినపత్రిక ) కౌడిపల్లి మండలం బిజెపి నూతన బూత్ కమిటీలను ,వేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు నాగస్నాంపల్లి 128బూత్ అధ్యక్షులుగా వది శేఖర్ ముదిరాజ్, గారిని,కార్యదర్శిగావది గణేష్ , వాట్సాప్ ప్రముఖ్ ప్రవీణ్ లాభర్ది ప్రముఖ్ ప్రసాద్,మనకి బాత్ ప్రముఖ్ శ్మనోహర్, బిఎల్ఎ బిక్షపథి, లడ్డు, భగవంత్, శంకర్, ప్రవీణ్, లావణ్య, లక్ష్మినారాయణ కమిటీ సభ్యులగా నియమించడం జరిగింది. మండలం అధ్యక్షులు రాకేష్,బీజేపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేజీబీవీలో తాత్కాలిక టీచర్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 2: కోటగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో తాత్కాలిక టిచర్ కావాలని పాఠశాల స్పెషల్ అధికారి సవితారాణి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చదివి బిఈడి చేసినవారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు కేజీబీవీ పాఠశాల కోటగిరిలో సంప్రదించాలని కోరారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక శాస్త్రం ఇంగ్లీష్ మీడియంలో బోధించాల్సి ఉంటుందన్నారు. ఈనెల మూడు నుండి 5వ తేదీ వరకు దరఖాస్తులను తీసుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవితా రాణి ఒక ప్రకటనలో తెలిపారు.

# టేక్మాల్ లో ఘనంగా ప్రజాపాలన వారోత్సవాలు

# విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### - పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ సుజాత - బహుమతులు అందజేసిన మండల విద్యాధికారి సుజాత- ప్రతిరోజు భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల క్షుణ్ణంగా పరిశీలించాలి





టేక్మాల్ ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ పత్రిక : ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తున్న శుభ సందర్భంగా తొమ్మిది రోజులపాటు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి సుజాత, మండల స్థాయి వ్యాసరచన పోటీ విజేతల కు ప్రథమ బహుమతి విజేత ఎస్ వి. శ్రీజ, 10 వ తరగతి తెలంగాణ మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి విజేత ఈయన 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసంగి, తృతీయ బహుమతి విజేత బి. సంగీత కస్తూర్బా గాంధీ పాఠశాల టేక్మాల్ , వ్యచారిసిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎంఈఓ సుజాత చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అక్కడ పరిసరాలను స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సన్న బియ్యాన్ని కూరగాయల నాణ్యతను కిచెన్ హాల్ లో విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రపరిచి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు. చేసేలా చూడాలన్నారు. కూరగాయలు ఆహార పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ నేలపై ఉంచకుండా పరిశుభ్రమైన స్థానంలో భద్రపరచాలని వాటిపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని ఏ దశలోను ఆహారం కలిషితం కాకుండా అప్రమత్తంతో వ్యవరించాలని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల హాస్టల్ ఎస్ఓ బాలమణి కి సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు భోజనం వండిన తర్వాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని సిబ్బంది ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 40 పెంచి, కోట్ల రూపాయలతో పేద విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అంటూ, పేద విద్యార్థిని విద్యార్థులు చదువులకు ఎంతో ప్రోత్సాహకాలు అందిస్తూ, గతం లాగా కాకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా చదువుకుని తమ అద్భుతమైన భవిష్యత్తుకు బాటలు పరుచుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అడుగులు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విట్టల్ నాయక్, మండల విద్యాధికారి పి సుజాత, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ బాలమణి, ఉపాధ్యాయులు సాంసన్ రెడ్డి, రమేష్ గౌడ్, మల్లికార్జున్, మౌలానా, సి ఆర్ పి సిబ్బంది శ్రీకాంత్ గౌడ్, ధర్మ నాయక్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో పరువు హత్య

## -మహిళా కానిస్టేబుల్‌ను హతమార్చిన తమ్ముడు





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక): –మహిళా కానిస్టేబుల్ దారుణ హత్యకు గురైన సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో చోటు చేసుకుంది.ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుందన్న కోపంతో ఆమె కుటుంబసభ్యులే దారుణంగా హతమార్చినట్లు తెలిసింది.స్కూటీపై డ్యూటీకి వెళ్తుండగా కారుతో ఢీకొట్టి కొడవలితో నరికి చంపేశారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.మహిళా కానిస్టేబుల్‌ను ఆమె తమ్ముడే దారుణంగా హతమార్చినట్లు తెలిసింది.స్కూటీపై వెళ్తున్న ఆమెను కారుతో ఢీకొట్టి ఆపై కొడవలితో హతమార్చాడు.స్వగ్రామం రాయపోల్ నుంచి డ్యూటీకి వెళ్తుండగా మన్నెగూడ రహదారిపై ఆమెను దారుణంగా హతమార్చారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన నాగమణి 2020లో కానిస్టేబుల్‌గా ఎంపికైంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతం ఆమె విధులు నిర్వహిస్తున్నారు.అయితే అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడిని నాగమణి ప్రేమించింది.కులాలు వేరు కావటంతో ఇంట్లోవాళ్లు వారి పెళ్లికి ఒప్పుకోలేదు.దీంతో తల్లిదండ్రులను,కుటుంబసభ్యులను ఎదురించి నెల రోజుల క్రితం ప్రేమించిన వాడిని నాగమణి పెళ్లి చేసుకుంది.దీంతో నాగమణి తమ్ముడు,ఇతర కుటుంబ సభ్యులు ఆమెపై కోపం పెంచుకున్నారు.పెళ్లి తర్వాత నాగమణి భర్తతో కలిసి హయత్ నగర్‌లోనే కాపురం పెట్టింది.అయితే ఆదివారం సెలవు దినం కావటంతో నిన్న స్వగ్రామం రాయపోల్ వచ్చింది.అనంతరం ఇవాళ ఉదయం స్కూటీపై డ్యూటీకి బయల్దేరింది.మన్నెగూడ రహదారి వద్దకు రాగానే వెనుక నుంచి వచ్చిన ఓ కారు నాగమణిని ఢీకొట్టింది.ఈ క్రమంలో నాగమణి స్కూటీ పైనుంచి కిందపడిపోయింది.కారులో నుంచి కిందకు దిగిన యువకుడుకు ఆమెను కొడవలితో కిరాతకంగా హతమార్చాడు.రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ నాగమణి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయింది.అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.ప్రేమ వివాహం నేపథ్యంలోనే నాగమణి హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ప్రధానంగా ఆమె తమ్ముడు పరమేష్‌పై అనుమానం ఉందని ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ వెల్లడించారు.హత్య కేసు నమోదు చేసుకొని అతడి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా,నాగమణి హత్య విషయం తెలుసుకున్న ఆమె భర్త శ్రీకాంత్ అక్కడకు చేరుకొని బోరును విలపించాడు.

# సిఎం కప్ పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలి

## - జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు



నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక): సి.ఎం. కప్ పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించనున్న సి.ఎం. కప్ పోటీలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఒలంపిక్ కార్యదర్శి పి.రఘునాథ్‌రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులు, వివిధ క్రీడాంశాల ప్రతినిధులు, పి.ఈ.టి. / పి.డి.లు, సీనియర్ క్రీడాకారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సి.ఎం. కప్–2024లో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామ స్థాయి, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబచిరి జిల్లా స్థాయిలో అత్యుత్తమ స్థాయి ప్రతిభ కనబరిచిన వారిని డిసెంబర్ 27/7, 2024 నుండి జనవరి 2, 2025 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ క్రీడా అంశాలకు సంబంధించి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, ఎం.జె.పి., మోడల్, కస్తూరిభా గాంధీ విద్యాలయాల పిల్లలలో ఆసక్తి గల వారు పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు తాము పాల్గొనదలచిన క్రీడా అంశం వివరాలను పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ వైస్ ప్రెసిడెంట్ కె. రమేష్, కబడ్డీ కార్యదర్శి రాంచందర్, ఎస్.జి.ఎఫ్. కార్యదర్శులు, పి.డి.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

# -ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

## వర్చువల్ విధానంలో పారా మెడికల్ , నర్సింగ్ స్కూల్ , ట్రాన్స్ జెండర క్లినిక్ ప్రారంభోత్సవం



(తెలంగాణ దినపత్రిక) డిసెంబర్ 2 మెదక్ జిల్లా అభ్యర్థి మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు. పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ మెడికల్ ప్రిన్సిపల్స్ రవీందర్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.వర్చువల్ పద్దతిలో పారామెడికల్, నర్సింగ్ స్కూల్, ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి, డి సి హెచ్ ఎస్ సూపరిండెంట్ శివ దయాల్ , ప్రొఫెసర్ శాంత కుమారి,, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి శాంత కుమారి, వైస్ ప్రిన్సిపల్ వాణి పద్మజ వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు ఆకర్షణ శక్తిగా హెచ్సిసిబి గ్రీన్ఫీల్డ్ పెట్టుబడులు

# వ్యాపార అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి కట్టుబడి ఉన్నాం



**- సమగ్ర విధానం అనుసరిస్తున్న హెచ్సిసిబిని అభినందిస్తున్నాం- బండ తిమ్మాపూర్ లో కోకాకోలా అత్యధునిక గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి - కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రాష్ట్ర మంత్రులు**






గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక): హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్సిసిబి) యొక్క అత్యాధునిక గ్రీన్ఫీల్డ్ ఫ్యాక్టరీని సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లోహౌసోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,హౌబీసీ సంక్షేమం, రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మాత్యులు కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, హెచ్సిసిబి సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్‌తో పాటు కంపెనీకి చెందిన సిబ్బంది, ఇతర సీనియర్ నాయకులు సహా ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు. మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడిలో భాగమైన 49 ఎకరాల ఫ్యాక్టరీ.హౌదీంతో తెలంగాణలో మొత్తం 3, 798 కోట్ల రూపాయలు (యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టడంతో పాటుగా 1000 మందికి ఉపాధి అవకాశాలను హెచ్సిసిబి కల్పించింది. భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్సిసిబి) కి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి, 49 ఎకరాల్లో నిర్మించబడిన ఈ కర్మాగారం మొత్తం రూ. హౌ2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడిని కలిగి ఉంది, ఇందులో రూ. 1,409 కోట్లు (యుఎస్ 170 మిలియన్ డాలర్లు) ప్రస్తుత దేశం కోసం ఇప్పటికే ఉపయోగించబడింది. ఈ సదుపాయం ఏడు అధునాతన ఉత్పత్తి మార్గాలను నిర్వహిస్తుంది, 410 మంది వ్యక్తులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని కల్పించడానికి సిద్ధంగా ఉంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇప్పటికే ఉన్న కర్మాగారానికి అనుబంధంగా తెలంగాణలో హెచ్సిసిబికి ఇది రెండవ ఫ్యాక్టరీ. ఈ రెండూ కలిసి, రూ.3,798 కోట్ల (యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు) సంయుక్త పెట్టుబడితో, 1,000 మందికి పైగా వ్యక్తులకు ఉపాధితో తెలంగాణలో హెచ్సిసిబి యొక్క గణనీయమైన పెరుగుతున్న ఉనికిని నొక్కిచెబుతున్నాయి. హెచ్సిసిబి రాష్ట్రంలో దాదాపు 1,80,000 మంది రిటైలర్‌ల బలమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, ఆర్థిక వృద్ధికి కీలకమైన డ్రైవర్‌గా దాని పాత్రను మరింత పటిష్టం చేస్తుంది. బండ తిమ్మాపూర్‌లోని కొత్త ఫ్యాక్టరీ అధునాతన సాంకేతికతలు, పర్యావరణ స్పృహతో కూడిన పద్ధతులను ఏకీకృతం చేయడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించే ఆటోమేటెడ్ సిస్టమ్‌ల నుండి పునరుత్పాదక శక్తి కార్యక్రమాల వరకు, ఇది దాని పర్యావరణ ప్రభావాన్ని హౌతగ్గించడానికి ప్రాధాన్యతనిస్తుంది. పర్యావరణ అనుకూలమైన శీతలీకరణ వ్యవస్థలు, నీటి పునర్వినియోగ పద్ధతులు, క్లీనర్ ఎనర్జీ సొల్యూషన్‌లతో సహా అదనపు చర్యలు, బాధ్యతాయుతంగా నిర్వహించడంలో హెచ్సిసిబి యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కర్మాగారం వ్యాపార వృద్ధిని, పర్యావరణ శ్రేయస్సుతో సమలేఖనం చేయడానికి హెచ్సిసిబి యొక్క ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, ఇది ప్రాంతం యొక్క పురోగతికి సానుకూలంగా దోహదపడుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "బండ తిమ్మాపూర్‌లో హెచ్సిసిబి పెట్టుబడులు, ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు ఆకర్షణ శక్తిగా వెలుగొందుతున్న తెలంగాణ ఖ్యాతిని నొక్కి చెబుతుందని స్పష్టం చేశారు. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నామని, సమగ్ర విధానం అనుసరిస్తున్న హెచ్సిసిబిని మేము అభినందిస్తున్నామని అన్నారు. ఇది ఉద్యోగాలను తెస్తుందని, కమ్యూనిటీలను ఉద్ధరిస్తుందని, ఈ హౌప్రాంతం అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది" అని అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ "బండ తిమ్మాపూర్‌లో హెచ్సిసిబి పెట్టుబడులు పారిశ్రామిక వృద్ధి పర్యావరణ పరిరక్షణ కలిసి ఎలా సాగుతాయి అనేదానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తాయన్నారు. ఈ అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ తెలంగాణ పారిశ్రామిక ప్రకృతి దృశ్యానికి ప్రధాన జోడింపుగా నిలుస్తుందని, ఈ ప్రాంతం కోసం పర్యావరణ అనుకూల వృద్ధి, సంపదకు తోడ్పడనుంది" హౌఅని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "బండ తిమ్మాపూర్‌లోని హెచ్సిసిబి గ్రీన్‌ఫీల్డ్ సదుపాయం పారిశ్రామిక పురోగతి, సమాజ అభివృద్ధికి మధ్య ఉన్న సమన్వయానికి ఉదాహరణగా నిలుస్తుందని, నైపుణ్యం కలిగిన ఉపాధిని సృష్టించడం, యువత, మహిళలు, గ్రామీణ వర్గాలకు సాధికారత కల్పించే కార్యక్రమాలతో ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పెట్టుబడి పర్యావరణ అనుకూల సమ్మిళిత వృద్ధికి కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుంది" అని అన్నారు.హౌమంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ హౌ"పర్యావరణ అనుకూల పారిశ్రామిక వృద్ధికి ఇది గొప్ప ఉదాహరణఅని, పునరుత్పాదక ఇంధనం, నీటి పునర్వినియోగం వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో పర్యావరణ బాధ్యత కలిగిన తయారీకి ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది" అని అన్నారు. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ పెట్టుబడుల గురించి మాట్లాడుతూ, "హెచ్సిసిబి వృద్ధి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన అడుగని, తెలంగాణ పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని పేర్కొన్నారు. ఈ అత్యాధునిక ఫ్యాక్టరీ అధునాతన తయారీ, పర్యావరణ అనుకూల సాంకేతికతను మిళితం చేసిందని, దీనిని మన పరిశ్రమలో ఒక బెంచ్‌మార్క్‌గా నిలువుతుందని, ఈ ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ట్యాపింగ్ పాయింట్ కనెక్షన్, మిషన్ భగీరథ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపరితల నీటి పైప్‌లైన్‌ను పూర్తి చేయటం, మా ఫ్యాక్టరీ కార్యకలాపాలకు విద్యుత్ లభ్యత కోసం త్వరగా అనుమతిని అందించడం చేశారని చెప్పారు. అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, ఈ నూతన గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీలో మా ఉత్పత్తిని ప్రారంభించటానికి అవి తోడ్పడ్డాయి" అని అన్నారు. తెలంగాణలో అనేక రకాల సామాజిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పరివర్తనాత్మక మార్పును హెచ్సిసిబి కొనసాగిస్తుందని, ఈ ప్రాంతానికి శాశ్వతమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలను సృష్టిస్తుందని, సంస్థ యొక్క కార్యక్రమాలు 1,73,000 మంది లబ్ధిదారులపై ప్రభావం చూపాయని, వీటిలో యువతకు సేల్స్, మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం, డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల ద్వారాహౌమహిళలకు సాధికారత కల్పించటం వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. హెచ్సిసిబి పలు పాఠశాలల్లో వాటర్ ఏటిఎంలు, స్మార్ట్‌బోర్డ్‌లను ఏర్పాటు చేయడంతో స్వచ్ఛమైన నీరు, విద్యకు అవకాశాలను మెరుగుపరిచిందన్నారు. అదనంగా, పర్యావరణ అనుకూల వ్యవసాయం, పారిశుద్ధ్యం, ఆరోగ్యంలో సంస్థ యొక్క ప్రయత్నాలు వేలాది స్థానిక కుటుంబాలకు గణనీయంగా ప్రయోజనం చేకూర్చాయని, హెచ్సిసిబి వ్యూహాత్మక భాగస్వామ్యాలను సైతం హౌఏర్పాటు చేసిందని తెలిపారు. వీటిలో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) భాగస్వామ్యంతో హౌక్యాంపస్ టు కార్పొరేట్ ప్రోగ్రామ్ కిందహౌ10,000 మంది కళాశాల విద్యార్థులకు ఉద్యోగ సన్నద్ధతలో శిక్షణ ఇవ్వనుందని, వీరిలో, గ్రామీణ ప్రాంతాల నుంచి 70 శాతంకు పైగా ఉండనున్నారని స్పష్టం చేశారు.హౌఅలాగే తెలంగాణ ప్రభుత్వంతో ఎమ్ఒయు కుదుర్చుకుని నీటి నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నైపుణ్యాన్ని పెంపొందించడంలో దీర్ఘకాలిక కార్యక్రమాలు సైతం హెచ్సిసిబి నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమగ్ర ప్రయత్నాల ద్వారా, తెలంగాణ అంతటా ఉన్న కమ్యూనిటీలకు శాశ్వత సానుకూల ప్రభావాన్ని నిర్ధారిస్తూ, ఈ ప్రాంతం యొక్క స్థిరమైన వృద్ధికి హెచ్సిసిబి దోహదపడుతోందని తెలిపారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**- జిల్లాలోని ఎమ్మెల్యేల వైఫల్యాలపై బిజెపి చార్జ్ షీట్**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):- ఎన్నికల హామీలు అమలు చేయకుండా జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు ప్రజలను మోసం చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. జిల్లాలోని ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో చార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం పై, జిల్లాలోని ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడంతో చార్జ్ షీట్ విడుదల చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రైతులను, మహిళలను, నిరుద్యోగ యువతను, వృద్ధులకు అనేక హామీలు ఇచ్చి, ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. జిల్లాలోని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టిస్తూ, అల్లర్లను ప్రేరేపిస్తూ ఉన్నారని, అభివృద్ధి పేరుతో ఎలాంటి నోటీసులు లేకుండా, నిబంధనలు ఉల్లంఘించి మంచిర్యాల పట్టణంలో వ్యాపారస్తులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో గెలిచాక 6 నెలల్లో మంచిర్యాలలో టూ టౌన్ రైల్వే వంతెన, 100 రోజుల్లో ఎల్లంపల్లి భూ నిర్వాసితుల పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమి అయ్యిందని ప్రశ్నించారు. మంచిర్యాల జిల్లా పెద్దపల్లి జిల్లాల మధ్య గోదావరి పై రైల్వే వంతెన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు కాలయాపన చేసి, టెండర్ పిలిచి, పనులు ప్రారంభిస్తే, ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కమీషన్ కోసం ఆ కాంట్రాక్టును రద్దు చేయడంతో రెండు జిల్లాల ప్రజలు రవాణాకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎన్నికల సమయంలో 40,000 ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసి, అతని కొడుకు గడ్డం వంశీకృష్ణ కు మాత్రం ఎంపి ఉద్యోగం ఇచ్చాడని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో నష్టపోతున్న గ్రామాలకు కర కట్ట నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీ ఏమి అయిందని ప్రశ్నించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రజలకు అందుబాటులో ఉంటానని మాట ఇచ్చి, ప్రజలకు అందుబాటులోనే ఉండడం లేదని వాపోయారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. బీజేపీ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, రజనీష్ జైన్, ఆరుముళ్ల పోషం, కృష్ణ, గుండా ప్రభాకర్, అమరరాజుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, అక్కల రమేష్, రాచర్ల సంతోష్ వాణిశ్రీ లు పాల్గొన్నారు.

## వైద్యశాఖ ఆధ్వర్యంలో లేప్రాసి కేసు గుర్తింపు

**డాక్టర్ రత్న మనోహర్ వెల్లడి..!**



తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ (డిసెంబర్ 2) మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాలలో కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం సర్వేను వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రారంభం మండలం పరిధిలోని గ్రామాలలో స్థానిక ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం ల ద్వారా ప్రతి డోర్ టు డోర్ వెళ్లి ఎవరికైనా అనుమానాస్పద మచ్చలు శరీరంపై రాగి వర్ణపు స్పర్శ లేని మచ్చలు ఎవరికైనా ఉన్నట్లయితే స్థానిక ఉపకేంద్రముల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి పరీక్షించుకోవాల్సినదిగా మనవి ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్న మనోహర్,స్థానిక వైద్యాధికారి,నీష్మ డిపిఎంఓ శాస్త్రి మరియు పీహెచ్సీ సూపర్వైజర్స్ భాస్కర్,పెద్ద పుల్లయ్య ఝాన్సీ,లక్ష్మి,భద్రమ్మ, ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, శ్రావణి ఆశా కార్యకర్త అరుణ తదితరులు పాల్గొన్నారు

## సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఆర్డీవోకి శాలువాతో సత్కారం

**5 గం. లపాటు నిర్బంధించిన మహిళలు క్షమించాలంటూ వేడుకోలు**




నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 2-తెలంగాణ పత్రిక:- నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో ఇథనాల్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాలంటూ పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పం దించడం లేదని మొన్నీమధ్య దిలావర్పూర్ మండల కేంద్ర ప్రజల తోపాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు జాతీయ రహదారిపై రెండు రోజులపాటు ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే.. అయితే మొదటి రోజు పిల్లాపాపలతో సహా ఇంటికి తాళాలు వేసి మరి బైంసా నిర్మల్ జాతీయ రహదారిపై పురుగుమందుల డబ్బాలతో కూర్చుని ఫ్యాక్టరీ పనులను రద్దు చేయాలని కోరుతూ నినాదాలు చేశా రు ఈ విషయం తెలుసుకున్న స్థానిక నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి ఆందోళనకారుల వద్దకు వెళ్ళినప్పుడు ఎన్ని రోజులపాటు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ స్పందించలేని అధికారులు మాత్రం ఇప్పుడు వచ్చి నచ్చచెప్పే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారంటూ నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి వాహనాన్ని దాదాపు 5 గంటలకు పైగానే మహిళలు నిర్బంధించారు రహదారిపై రెండు రోజులపాటు ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే.. అయితే మొదటి రోజు పిల్లాపాపలతో సహా ఇంటికి తాళాలు వేసి మరి బైంసా నిర్మల్ జాతీయ రహదారిపై పురుగుమందులఅదే వాహనంలో ఐదు గంటలకు పైగా ఆర్డీవో రత్న కళ్యాణి ఉండడంతో ఆరోగ్యం క్షీణించింది దీన్ని గమనించిన పోలీసులు ఎట్టకేలకు అధికారిని ఆస్పత్రికి తరలించారు. అనంతరం రెండవ రోజు సైతం ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ప్రాజెక్టు పనులను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆందోళన విరమించారు దీంతో సోమవారం ఆందోళన కారులో ఉన్న మహిళలు ఆర్డిఓ కార్యాలయానికి వచ్చి మేము మిమ్మల్ని నిర్బంధించిన మాట వాస్తవమేనని అందుకు మమ్మల్ని దయ గుణంతో క్షమించాలని కోరుతూ మీరు చేసిన కృషికి మేమంతా ఆనందంగా ఉన్నామని ఇలాంటి సహాయ సహకారాలు మునుముందు కూడా మాపై ఉంచాలని కోరుతూ క్షమించండి అని అధికారి రత్నకల్యానికి ఆయా గ్రామాల ప్రజలు విన్నవించుకున్నారు.

## పేద బడుగు బలహీన వర్గాలకు అండగా తీన్మార్ మల్లన్న టీం

పాలకుర్తి, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రం లోని పేద,బడుగు బహీన వర్గలు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ లు ఏకం అయ్యి బీసీ రాజ్యధికారం వైపు అడుగులు వేసి విధంగా తీన్మార్ మల్లన్న టీం పని చేస్తుందని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కన్వీనర్ మంద దిలీప్, అలాగే జిల్లా కో కన్వీనర్ బ్రహ్మచారి అన్నారు,బీసీ వర్గానికి రాజ్యాధికారం దక్కినప్పుడు వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి జరిగిన చోట తీన్మార్ మల్లన్న టీం కచ్చితంగా ఉంటుంది, అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేంత వరకు తీన్మార్ మల్లన్న టీం కృషి చేయాలని సూచించారు, రాజకీయ పార్టీలకో ప్రజా ప్రతి నిధులకో బానిసలై ప్రశ్నించే తత్వాన్ని చంపుకోవద్దని , సమానత్వపు భావజాలం,కలిగిన యువత బయటకొచ్చి గొంతు వినపడ్డప్పుడే సామాజిక సమతుల్యత సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, తీన్మార్ మల్లన్న టీం పెద్ద వ%శీ%గర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్, సతీష్,ఎండి. సిరాజుద్దీన్, జిల్లా మహిళా కన్వీనర్ మంద, సరిత,మహిళా పాలకుర్తి మండల కన్వీనర్ గుంటుక నవ్య,శంకర్,సాగర్ , తదితరులు పాల్గొన్నారు



# చలికాలంలో పాములు ఎక్కడికి వెళ్తాయి..?



## ఈ అద్భుతమైన సమాచారం మీకు తెలుసా..?

తెలంగాణ పత్రిక బ్యూరో డిసెంబర్02( తెలంగాణ పత్రిక) వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే పాములు చలికాలంలో ఎందుకు కనిపించవు అని చాలా మంది ఆశ్చర్యపోతుంటారు. సాధారణంగా పాముల నివాసం అడవులు కానీ అవి ఆహారం కోసం నగరాలు లేదా ఇళ్లకు వస్తాయి.ఎలుకలు, కప్పలను పట్టుకోవడానికి పాములు తరచుగా ఇళ్లలోకి ప్రవేశిస్తాయి.

ముఖ్యంగా వర్షాకాలంలో పాములు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ, చలికాలంలో ఇవి ఎక్కువగా కనిపించవు. దీని వెనుక కారణం ఏమిటో చూద్దాం.

చలికాలంలో పాములు కనిపించకపోవడానికి కారణాలు:

ఈ విషయంపై హజారీబాగ్ వన్యప్రాణుల ఔత్సాహికుడు మురారీ సింగ్ మాట్లాడుతూ, పాములు చలికాలంలో ఎక్కడికీ వెళ్లవు. కానీ అవి చాలా అరుదుగా కనిపిస్తాయి. సాధారణంగా, చాలా పాములు ఎండాకాలం, వర్షాకాలంలో ఎక్కువ చురుకుగా ఉంటాయి, కాబట్టి అవి అడవులు, మానవ నివాస ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తాయి.చలికాలం వచ్చిందంటే పాములు 'హైబర్నేషన్' అనే నిద్రావస్థలోకి వెళ్తాయి. ఈ స్థితిలో, పాములు సౌర వెచ్చదనం లేదా ఆహారం కోసం అవసరమైనప్పుడు వాటి బొరియల నుండి బయటకు వస్తాయి. లేకుంటే నిద్రలోనే ఉండిపోతాయి.ఈ 3 – 4 నెలల్లో పాములు తమను తాము రక్షించుకోవడానికి,అదృశ్యం కావడానికి స్థలాలను ఎంచుకుంటాయి. అందువలన, వాటికి ఎటువంటి ప్రమాదం లేదు.

చలి కాలంలో, పాములు మునుపటి రోజుల వేట నుండి నిల్వ చేయబడిన కేలరీలను భౌతిక శక్తిగా మారుస్తాయి. ఇది వాటి శరీరంలో నిల్వ ఉండే కొవ్వును తగ్గిస్తుంది. కాబట్టి, శీతాకాలం ముగిసినప్పుడు,పాములు మళ్లీ వేటాడడం ప్రారంభిస్తాయి అప్పుడు అవి మరింత చురుకుగా ఉంటాయి.

సూర్యుని వెతుక్కునే పాములు:

హైబర్నేషన్ సమయంలో, పాములు అప్పుడప్పుడు మాత్రమే వాటి బొరియల నుండి ఎండలో కి వస్తాయి, కానీ అవి చాలా నెమ్మదిగా కదులుతాయి. అప్పుడు శీతాకాలపు ఈ సానుకూల స్వభావం పాము యొక్క పర్యావరణ వ్యవస్థకు అవసరమైన సమతుల్యతను తెస్తుంది" అని మురారి సింగ్ తెలిపారు .



## నిజాయితీని చాటుకున్న జగిత్యాల ఆటో డ్రైవర్స్

తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 2:

వరంగల్ జిల్లా మహబూబాబాద్ నుండి ధర్మపురి వెళుతుండగా దారిలో మహిళ అండ్ బ్యాక్ కనిపించడం కూడా పోయిందని గుర్తించి బ్యాగులో ఫోన్ డబ్బులు బంగారి ఆభరణాలు ఉన్నాయని ఆటో డ్రైవర్లకు చెప్పగా వెంటనే ఆటోడ్రైవర్లు గ్రూపులో మెసేజ్ పెట్టి బాధితురాలు ఫోనుకు ఫోన్ చేయగా జగిత్యాల కు చెందిన ఓ ఆటో డ్రైవర్ కు దొరికిందని చెప్పి బస్టాండు తీసుకువచ్చి ఆటో డ్రైవర్ల సమక్షంలో బాధితురాలకు అందజేయడం జరిగింది

# సీఎం సభ వద్ద రసాభాస.!

## - సీఎం ఫ్లెక్సీ ధ్వంసం... - పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాట.

## - డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అడ్డుకున్న పోలీసులు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా ములుగు మండలం తిమ్మాపూర్ లో నిర్మించిన హిందుస్థాన్ కోకో కోల బేవరేజెస్ యొక్క అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సభా ప్రాంతంలోకి వెళుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో ఒక్కసారిగా కార్యకర్తలు ఆగ్రహానికి లోనయ్యారు. ఏళ్ల తరబడి పార్టీ పగ్గాలు చేత పట్టుకొని కష్టన ష్టాలకోర్చి కృషిచేసిన నాయకునికి అవమానం కలగడంతో సహించుకోలేకపోయారు. ఇటీవల పార్టీలో చేరిన కొత్త వాళ్ళకు ప్రాధాన్యత లభించడం.. నర్సారెడ్డిని సభా ప్రాంగణంలోకి వెళ్లకుండా అడ్డుకోవడమేంటని మండిపడ్డారు. తమ సొంత జిల్లాలో తమ నాయకునికి ప్రాధాన్యత లభించకపోవడంతో కార్యకర్తలు తీవ్ర అసహనానికి లోనై సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కొంత సేపు తోపులాట జరిగి ఘర్షణ వాతావరణం నెలకొంది. నర్సారెడ్డి జిందాబాద్, గజ్వేల్ టైగర్ నర్సారెడ్డి అంటూ.. కార్యకర్తల నినాదాలు హోరెత్తాయి. ఎట్టకేలకు సమాచారం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డిని వేదికపైకి ఆహ్వానించడంతో టెన్షన్ టెన్షన్ గా ఉన్న వాతావరణం సద్దుమణిగింది.







## 'జై హనుమాన్' అప్‌డేట్ వచ్చేసింది..

సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని ముడిపెట్టి ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హను–మాన్' ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. దీనికి కొనసాగింపుగా 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని చిత్ర బృందం పంచుకుంది. 'జై హనుమాన్' ఫస్ట్‌లుక్‌ను అక్టోబరు 30న విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రకటించింది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న ఈ మూవీలో హనుమంతుడి పాత్రను ఎవరు పోషిస్తారు? అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. 'కాంతారా'
ఫేమ్ రిషభ్‌శెట్టి సహా పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో ఫస్ట్‌లుక్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి రెట్టింపు అయింది. మరికొన్ని గంటల్లో ఆ ఉత్కంఠకు తెరపడనుంది. 'హను–మాన్'కి మించి వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇప్పటికే ప్రకటించారు. సీక్వెల్‌లో తేజసజ్జా హీరోకాదని, సీక్వెల్‌లోనూ అతడు హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. కానీ, ఆ సినిమా హీరో ఆంజనేయ స్వామి అని, ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారని తెలిపారు. ఇక ఈ మూవీతో పాటు, 'అధీర', 'మహాకాళి' చిత్రాలు కూడా తన సినిమాటిక్‌యూనివర్స్‌లో విడుదల కానున్నాయి. మరోవైపు నందమూరి నట వారసుడు, బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ పరిచయ చిత్రానికీ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తుండటం గమనార్హం.

## అధికారిక లాంఛనాలతో

# సైనికుడి అంత్యక్రియలు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా సిద్దిపేటరూరల్ మండలం రావురూకుల గ్రామానికి చెందిన బండి రాము (35) అంత్యక్రియలు సోమవారం అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. బండి రాము గత 10 సంవత్సరాలుగా న్యూఢిల్లీ ఎయిర్ ఫోర్సులో ఆటో టెక్ విభాగంలో సార్జెంట్ సైనికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ న్యూఢిల్లీలో ఆదివారం మరణించారు. రాము మృతదేహాన్ని తన స్వగ్రామమైన రావురులకు తీసుకువచ్చి రాము మృతదేహంపై జాతీయ జెండాను కప్పి, అధికారిక లాంఛనాలతో మూడు రౌండ్లను గాలిలో కాల్పులు జరిపి నివాళులర్పించారు. ఈ మేరకు అవసరం రాము స్వగ్రామంలో అంత్యక్రియలు ముగిశాయి.

## శ్రీలీల పాత్రలో మమితా?

తమిళ అగ్ర హీరో విజయ్ తన చివరి చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తున్నది. బాలకృష్ణ 'భగవంత్ కేసరి' రీమేక్‌గా ఈ సినిమా రూపొందనున్నదని చెన్నై సమాచారం. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మమితా బైజు ప్రధాన భూమిక పోషిస్తున్నది. తెలుగులో శ్రీలీల చేసిన పాత్రనే తమిళంలో మమితా బైజు పోషిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వినిపిస్తున్న వార్తలు కూడా దానికి బలాన్నిస్తున్నాయి. బాలయ్య సినిమాలో శ్రీలీల తన నటనతో ఆకట్టుకున్నది. యాక్షన్ సీన్స్‌లోనూ అదరగొట్టేసింది. మరి మమితా ఆ స్థాయిలో ఆకట్టుకుంటుందా?
అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరి విజయ్, పూజా, మమితా కాంబో ఆడియన్స్‌కి ఎలాంటి ట్రీట్ అందిస్తుందో చూడాలి.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

### అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమం :మధిర మున్సిపాలిటీ పరిధిలోని 13వ డివిజన్ నందు ఆదివారం రాత్రి యాదవ బజార్ లో వివిధ పార్టీల నుంచి70 కుటుంబాలు వారు కరివేద సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని అన్నారు. అభివృద్ధిలో తెలంగాణని ముందుకు తీసుకెళ్లడంలో భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారన్నారు.త్వరలో పేదలకు ఇచ్చే పెన్షన్లను పెంచడం జరుగుతుందని,కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుం దని,అలానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయడం జరుగుతుందని మదిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి మల్లు బట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, 15 వార్డు కౌన్సిలర్ కోనధని



కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగ హనుమంతరావు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు టీవీ రెడ్డి పారుపల్లి విజయ్ కుమార్, రంగా శ్రీను, అనిల్ నెహ్రూ, తన్నీరు రామకృష్ణ డివిజన్ అధ్యక్షులు ఎస్కే రబ్బాని, మాగం ప్రసాద్, బండారి నరసింహారావు వారితో పాటు వివిధ హోదా ల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

### తెలంగాణ రైజింగ్ నంబర్ వన్

# లోగోను అన్నిచోట్ల,ప్రదర్శించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



.తెలంగాణ పత్రిక,నలగొండ డిసెంబర్ 02: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం ఆమోదించిన ప్రజా పాలన విజయోత్సవాల అధికారిక లోగోను అన్ని ప్రింట్, డిజిటల్ ప్లాట్ఫామ్స్ లో ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజా పాలనపై సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "తెలంగాణ రైజింగ్ నంబర్ వన్" లోగోను అన్నిచోట్ల, అందరికీ బాగా కనిపించే విధంగా ప్రదర్శించాలన్నా రు. అన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో, ఛాంబర్లలో నెంబర్ వన్ లోగో స్టాండీస్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు .ఆయా శాఖల వారిగా గత సంవత్సర కాలం లో సాధించిన అభివృద్ధిపై విజయ గాథలను రూపొందించి సోషల్ మీడియా,డిజిటల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని, పోస్టర్లు, కరపత్రాల రూపంలో ప్రచారం చేయాలని చెప్పారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండల స్థాయిలో స్థానిక ప్రజాప్రతి నిధులను, ప్రజలను ,అధికారులను భాగస్వామ్యం చేస్తూ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాల్సిందిగా ఆమె ఆదేశించారు.ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 1న ఆదివారం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని,అంతేకాక 2 కె రన్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల్ కళాశాలలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభిస్తారని, అలాగే 213 కొత్త అంబులెన్సులను, 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్లను జిల్లాకు ఒకటి చొప్పున ప్రారంభించనున్నారని తెలిపారు. డిసెంబర్ 3న మున్సిప ల్ అడ్మినిస్ట్రేషన్ డెవలప్మెంట్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన,పట్టణ ప్రాంతాలలో అన్ని కార్యాలయాల్లో విద్యుత్ దీపాల అలంకరణ, వైద్య శిబిరాల నిర్వహణ ,పారిశుధ్య కార్మికులకు కిట్ల పంపిణీ ఉంటుందని తెలిపారు.డిసెంబర్ 4న అమృథ్ పనుల ఫౌండేషన్,పెద్దపల్లిలో 9007 మంది ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమాలు ఉ ంటాయని తెలిపారు డిసెంబర్ 5న పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, సంక్షేమ శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, అదేవిధంగా నల్గొండ తో పాటు ,మేడ్చల్, మల్లేపల్లిలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల ప్రారంభం ఉంటుందని తెలియజేశారు. డిసెంబర్ 6 న యాదా ద్రి పవర్ స్టేషన్ కమిషనింగ్, 2004 సబ్ స్టేషన్ లో శంకుస్థాపన కార్యక్ర మాలు ఉంటాయని, డిసెంబర్ 7న హైదరాబాదులో రాష్ట్ర విపత్తు నిర్వహణ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం ,పోలీస్ బ్యాండ్ ప్రదర్శన, ప్రజా పాలన గ్రాండ్ ఫినాలే ఉంటాయని తెలిపోయారు.డిసెంబర్ 8 న హైదరాబాదులో పారిశ్రామిక శాఖకు సంబంధించిన కార్యక్రమాలు ఉ ంటాయని,డిసెంబర్ 9న హైదరాబాద్లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, డ్రోన్ షో, ఫైర్ షో ఉంటాయని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరెందర్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి అండర్-14 ఆర్చరీ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన

## కనబరిచిన విద్యార్థులను అభినందించిన-కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్–2–తెలంగాణ పత్రిక:– కడెం మండలం అల్లంపల్లి లోని జీయర్ గురుకులం విద్యార్థులు నవంబర్ నెల 19వ తేదీ నుంచి 21వ తేదీల మధ్యలో గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అండర్ 14 జాతీయస్థాయి ఆర్చరి పోటీలలో పాల్గొన్నారు. ఈ ఆర్చరీ పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు పి. జగన్, ఎం. హరి ఓం, బి శశివర్ధన్ లు ఉ త్తమ ప్రదర్శన ఘనపరిచి వెండి పతకాలను సాధించడంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం తన ఛాంబర్ లో వారిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి భూక్య రమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్షయపాత్ర భోజనం బాగుండడం లేదని జిల్లా

## కలెక్టర్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ బాలురుల పాఠశాలలో అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్





తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (డిసెంబర్ 2) ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బాయ్స్ లో ఎస్ఎఫ్ఐ



నాయకులు అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్ గారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అక్షయపాత్ర భోజనం విద్యార్థులకు నాణ్యతంగా భోజనం పెట్టలేకపోతున్నారు. ఉ డికి ఉడకని పప్పు అలాగే కూరగాయలు కోయకుండానే వంట చేసి పెడుతున్న పరిస్థితి అక్షయపాత్ర లో ఉంది. విద్యార్థులు అక్షయపాత్ర భోజనం బాగోలేదని చాలామంది విద్యార్థులు తినలేకపోయారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్ గౌడ్ , నవీన్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# జీవో నెంబర్ 81 ప్రకారం వీఆర్ఏ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన వీఆర్ఏ ఉద్యోగస్తులు





తెలంగాణ పత్రిక ప్రతినిధి.3 మహబూబ్నగర్ జిల్లా. తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 81 ప్రకారం రాష్ట్రంలో మిగిలిన 3797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ విఆర్ఏ జేఏసీ పిలుపుమేరకు మహబూబ్నగర్ జిల్లా వీఆర్ఏలు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముందు ధర్నా చేపట్టారు వీఆర్ఏల జిల్లా సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వారసత్వ వీఆర్ఏలు ముందు ధర్నా నిర్వహించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టాలని జీవో నెంబర్ 81 ప్రకారం వరసత్వ ఉ ద్యోగులను నియమించాలని,నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేసే జిల్లాలో పనిచేసే వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు

## వేలకు వేలు ఫీజు తీసుకుంటూ మా పిల్లలని కొడతారా

# ప్రిన్సిపాల్‌ను నిలదీసిన విద్యార్థి తల్లిదండ్రులు

### - మరొక సారి కొట్టనని ఎస్ఐకి లేఖ వ్రాసిచ్చిన ప్రిన్సిపాల్- వేలకు వెళ్లి ఫీజు తీసుకుంటూ మా పిల్లల్ని కొట్టడం న్యాయమైనా - హోంవర్క్ చేయకపోతే పిల్లల్ని మందలించాలే గాని - ఇలా గొడ్డును బాదినట్టు కొడతారా





(తెలంగాణ పత్రిక) వట్టిపల్లి సంగారెడ్డి డిసెంబర్ 2హోం వర్క్ చేయలేదని విద్యార్థిని ప్రిన్సిపాల్ చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వట్పల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో చిల్వెర గ్రామానికి చెందిన నవీన్ ఏడవ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో ఇచ్చిన హోం వర్క్ చేయలేదని ఆ విద్యార్థిని ప్రశ్నించడంతో ఆ విద్యార్థి ఇచ్చిన సమాధానానికి ప్రిన్సిపాల్ షేక్ ఆహ్మద్ సంతృప్తి చెందకుండా పాఠశాల ఆవరణలోని చెట్టుకు కోదండం వేసి శిక్ష విధించారు. ఈ సంఘటన గత రెండు రోజుల క్రితం జరిగింది. విద్యార్థి ఇంటికి వెళ్లిన తర్వాత తనను కొట్టిన విషయాన్ని తెలియజేయడంతో ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఫోన్ చేసిన ప్రిన్సిపాల్ స్పందించపోవడంతో సోమవారం విద్యార్థి తల్లిదండ్రులు వచ్చి ప్రిన్సిపాల్‌ను నీలదీశారు. ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ విఠల్‌తో పాటు కానిస్టేబుల్‌లు వచ్చి తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. ప్రిన్సిపాల్ కూడా జరిగిన సంఘటనకు విచారాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరకుండా జాగ్రత్త పడతానని, ఏ ఒక్క విద్యార్థిని కూడా కొట్టనని ఎస్ఐకి ప్రిన్సిపాల్ షేక్ ఆహ్మద్ లిఖిత పూర్వకంగా లేక వ్రాసి ఇచ్చారు.

## కుల దురహంకార హత్య

## నిందితున్ని కఠినంగా శిక్షించాలి:పాలడుగు నాగార్జున డిమాండ్

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 02:కులాంతర వివాహం చేసుకుం దని అగ్రకుల దురహంకారంతో కానిస్టేబుల్ నాగమణిని తన సోదరుడు పరమేష్ కుల దురహంకార హత్య పాల్పడ్డాడు తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఈ మేరకు కేవీపీఎస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకుంద. నాగమణికీ తల్లి తండ్రి లేరు. తక్కువ కులం వాడిని పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీ కి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణి తోబుట్టువైన తన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేట కోడవలితో నరికి చంపాడు. ఈ దారుణ ఘటన అగ్రకులదురహంకారం తో జరిగింది. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సహ%శీ% లేక పోవడంతో ఇలాంటి కులదురహంకారహత్యలు బహిరంగంగా జరుగుతున్నాయని



అన్నారు.గతంలో మిర్యాలగూడకు చెందిన మారుతి రావు తన బిడ్డ అమృత తక్కువ కులానికి చెందిన ప్రణయ్ ని పెళ్లి చేసుకుంటే అతికిరాతకంగా చంపాడు, అదే రూపంలో నాగమణి తమ్ముడు పరమేష్ కూడా కులదురహంకార హత్యకు పాల్పడ్డాడు కేవీపీఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారులు నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్టూడియో 18 న్యూస్ ఛానల్ జిల్లా రిపోర్టర్ జె. రాజశేఖర్ తన దరఖాస్తులో జిల్లాలోని బెల్లంపల్లి పరిధిలో గల కాసిపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల సమీపంలో గ్యాస్ గోదాము ఉన్నందున ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి కళాశాలను మరొక ప్రాంతానికి తరలించాలని, విద్యార్థులను ప్రమాదాల బారి నుండి కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సీలం మల్లమ్మ తాము కూలి పని చేసుకుంటూ జీవించే నిరుపేదలమని, తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి డి. శ్రీకాంత్ తన దరఖాస్తులో జిల్లాలోని విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్ మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయాలని, వసతి గృహ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ కళాశాలలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. చెన్నూర్ మున్సిపాలిటీకి చెందిన మెప్మా రిసోర్స్ పర్సన్స్ తమకు రావలసిన గౌరవ వేతనం 7 నెలలుగా అందడం లేదని, వేతనంతో పాటు డ్రెస్ కోడ్ ఇప్పించాలని, సమావేశ గది, కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలానికి చెందిన తరాల కాంతయ్య తన తండ్రి పేరిట గల భూమిని పార్టిషన్ చేయాలని జారీ చేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి ((గ్రామానికి చెందిన ఇర్సుల భీమయ్య తనకు భీమిని మండలం భీమిని శివారులో గల భూమికి సంబంధించి బ్లాక్ ఎత్తివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.నయీమ్ మందమర్రి పట్టణంలోని ఊరు మందమర్రి చెరువులో





నిర్మించిన అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు తమ దరఖాస్తులో జి.ఓ.81 ప్రకారం 61 సంవత్సరాల వయసు పైబడిన వి.ఆర్.ఎ.ల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. కన్నెపల్లి మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన మడుగుల కుమార్ తాను గ్రామ శివారులో గల భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకున్నానని, ఇట్టి భూమి రిజిస్ట్రేషన్ కానందున స్లాట్ రద్దు చేశానని, సంబంధిత సొమ్ము ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోకాకోలా ఫ్యాక్టరీ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...

## -సీఎంకు హెలిప్యాడ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికిన నీలం మధు ముదిరాజ్.





, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 2 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోగజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజేస్ పరిశ్రమకు చెందిన అవిన్యా బెవరేజెస్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంకు నీలం మధు తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నేతలందరితో కలిసి పరిశ్రమను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత హైదరాబాద్ కు తిరుగు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, సిద్ధిపేట్ డీసీసీ ప్రెసిడెంట్ నర్సా రెడ్డి, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ ఇంచార్జ్ రాజీ రెడ్డి, దుబ్బాక ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి,సిద్దిపేట ఇంచార్జ్ హరికృష్ణ, మెదక్ గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,ఎలక్షన్ రెడ్డి, భూంరెడ్డి,చక్రధర్ గౌడ్,చిట్టి దేవేందర్ రెడ్డి,ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 02:**ఫిర్యాదుదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ అనవసరంగా కాలయాపన చేయకుండా ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె పునరుద్ఘాటించారు.కాగా ఈ సోమవారం (66) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదును సమర్పించారు.ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం వ్యక్తిగత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అందులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు,భూములకు సంబంధించిన అంశాలు ,తదితర ఫిర్యాదులు ఉన్నాయి.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ అమరెందర్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** ఖమ్మంనేలకొండపల్లి పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబరు మూడున ఎన్నికల ఫలితాలు వచ్చాయి మీదీవెనలతో మంత్రి ని అయ్య ఎన్నికల వరకే రాజకీయాలు, ఆతర్వాత నేను అభివృద్ధి పైనే దృష్టి సారిస్తానుప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు మళ్లీ నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వరురైతును రాజును చేయాలని అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారు ఎప్పుడు రైతుల మంచి ఉండాలని తను కోరుకుంటారుఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా 2800 కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ కి విడుదల చేసాం వీటితోపాటు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు250 రూపాయలు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమే అలాగే ఈనాడు 500 బోనస్ కూడా ఇస్తున్నాం సంక్రాంతి తరువాత రైతు భరోసా తప్పకుండా ఇస్తాం ఈనెల 5 న తెలంగాణ రాష్ట్రంలో యాప్ ఒకటి ఒపెన్ చేస్తున్నాం ప్రతి గ్రామానికి బృందాలు వస్తాయి ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు ఇస్తాం గడిచిన పదేళ్లలో పాలించిన ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టింది. ఇందిరమ్మ రాజ్యంలో అలా జరగదు రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఇళ్లు లేని వారు ఉండరు. అందరికీ వచ్చేలా చూడటమే మా బాధ్యత అం టూ తన ప్రసంగించ సాగారు ఈ కార్యక్రమాలలో మండల నాయకులతో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్యాపురం డాక్టర్ యమున ఆధ్వర్యంలో

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని, గిరిజన ఆశ్రమ పాఠశాల బాలుర లో అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. యమున ఆధ్వర్యంలో, ప్రత్యేక వైద్య శిబిరము నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరం లో వాతావరణ మార్పుల వల్ల వచ్చే చిన్న చిన్న జబ్బులతో, బాధపడుతున్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో 62 మంది పిల్లలకు గాను, 36 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఇందులో ఒక్కరిని జ్వర పీడితులగా గుర్తించి, మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. మిగతా 35 మంది పిల్లలకు వివిధ రకాల దురద, జలుబు, దగ్గు వంటి జబ్బులుగా గుర్తించారు. అనంతరం డాక్టర్ యమున మాట్లాడుతూ.. పిల్లలు తమ వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించి తగు సూచనలు ఇచ్చారు. తదానంతరం ఆశ్రమ పాఠశాలలోని కిచెన్, స్టోర్ రూమ్, డార్మెంటరీ, మరుగు దొడ్లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో పల్లె దావఖాన డాక్టర్ ప్రతిభ, పాఠశాల ప్రిన్సిపాల్ ఈసం సుధాకర్, వార్డెన్ సురేందర్, హెచ్ ఈ ఓ లోక్య నాయక్, సూపర్వైజర్ గణేష్, హెల్త్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ మాధవపురం విద్యార్థి

# రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



**మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక)**శని, ఆదివారాల్లో స్థానిక మోడల్ స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 లో మాధవపురం ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లెబోయిన ఉదయ్ కిరణ్ గణిత నమూనా సీనియర్ విభాగంలో సరూప త్రిభుజ నియమాలను ఉపయోగించి ఎత్తును కనుగొనుట అనే ప్రాజెక్టును గైడ్ టీచర్ చొల్లేటి పరమాత్మ చారి పర్యవేక్షణలో ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ ప్రాజెక్టులోని ప్రధాన నియమాన్ని ఉపయోగించి ఎంతటి గరిష్ట ఎత్తునైనా ఒక దర్పణం మరియు మెజరింగ్ టేప్ సహాయంతో కనుగొనవచ్చును. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ, విద్యార్థిని మరియు గైడ్ టీచర్ ను అభినందించి సత్కరించారు . అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని మూస ధోరణిలో కాకుండా అన్వేషణ పద్ధతిలో అభ్యసిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సమాజానికి ఉపయోగపడే కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య , రమాదేవి , బాబు రెడ్డి, సుజాత , సౌభాగ్య , హైమావతి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వీస్ రివాల్వర్‌లో కాల్చుకుని ఎస్సై మృతి





**వాజేడు మండల తెలంగాణ పత్రిక డిసెంబరు 2.** ములుగు జిల్లా: డిసెంబర్ 02 సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఓ ఎస్సై ప్రాణాలు విడిచిన విషాద ఘటన ములుగు జిల్లా లో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రుద్రారపు హరీశ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తు న్నాడు. ఈ క్రమంలోనే ఏటూరు నాగారం మండల పరిధిలోని ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలో ఉన్న ఓ రిసార్ట్ లో హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచాడు. ములుగు జిల్లాలో నిన్న ఉదయం జరిగిన భారీ ఎన్ కౌంటర్ తర్వాత వాజేడు ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవడం కలకలం లేపుతుంది, ఉన్నంత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారుఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# జననీ హాస్పిటల్ డాక్టర్ వేణుగోపాల్. డాక్టర్ తో కె అరుణ దేవి సౌజన్యంతో

## అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ నిర్వహణ.




**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీహరి హర పుత్ర అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ.జనని ఆస్పటల్ డాక్టర్ వేణుగోపాల్.%ఎ% అరుణాదేవి సమక్షంలో. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములకు మురళి స్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసరణ వితరణ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జనని హాస్పిటల్ సిబ్బంది మరియు. స్వాములు వెల్లంకి మురళి జగన్ గురు స్వామి అరూరు నరసింహ దాసుజు వెంకటాచారి దాసోజు విష్ణు చారి బ్రదర్స్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# ఎంఆర్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

## - చిన్నకోడూరు మండల ఇంచార్జీ జంగపల్లి రాజు



**చిన్నకోడూరు/ సిద్దిపేట, డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కేంద్రంలో డిసెంబర్ 4 న జరిగే ఎంఆర్పీఎస్ మండల సమావేశాన్ని విజయవంతం చేయాలి మండల ఇంచార్జీ జంగపల్లి రాజు పిలుపునిచ్చారు. సోమవారం చినకోడూరు మండలం లోని అన్ని గ్రామాల ఎంఆర్పీఎస్ కార్యకర్తలకు, రామంచ అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, మాదిగలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో రామంచ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి మాదిగ, యాదగిరి మాదిగ, జంగపల్లి యాదగిరి , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థి

## - అభినందనలు తెలిపిన ఎంజేఎస్ నాయకులు




**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్02(తెలంగాణ పత్రిక)**దుబ్బాక మండలం పెద్దచీకొడ్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన పెద్దమాతరి బాబు లత దంపతుల కుమార్తె మయూక ఎంతో కష్టపడి చదివి ఇటీవలే ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ విషయం తెలుసుకున్న ఎంజెఎస్ నాయకులు సోమవారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎస్ జిల్లా నాయకులు మల్లికార్జున్ మహారాజ్ , రాజన్ మహారాజ్ , భాస్కర్ , ప్రవీణ్ రాజ్,స్వామి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్థాయి వ్యాస రచన పోటీలకు మహమ్మద్ ఆఫ్రా ఎంపిక

## జిల్లా స్థాయి వ్యాసరచనలు మొదటి స్థానంలో నిలిచిన కేసముద్రం హై స్కూల్ విద్యార్థిని ఆఫ్రా




**కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక)** ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో 9వ తరగతి విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రా మొదటి స్థానంలో నిలవడం జరిగింది. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం మీద జిల్లా స్థాయిలో నిర్వహించినటువంటి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి మహబూబా జిల్లా డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతిని పొందడం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు విద్యార్థినిని మరియు గైడ్ టీచర్ ని అభినందిస్తూ రేపు హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించడం జరిగింది.

# సైబర్ క్రైమ్, డయల్ 100, రోడ్ యాక్సిడెంట్స్ లపై

# విద్యార్థిని విద్యార్థులకు అవగాహన




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,** కామారెడ్డి పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, డయల్ 100, రోడ్ యాక్సిడెంట్స్ తదితర అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ఉపయోగం, మహిళల భద్రతకు పోలీసులు చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఎస్సై శ్రీరామ్, ఎఎస్ఐ రంగారావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఆటల పోటీల నిర్వహణ



**పాలకుర్తి డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక):**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు వివిధ పాఠశాలల్లో క్రీడలు నిర్వహించడం జరిగింది. పొట్ట బత్తుల శ్రీనివాస్ తహసిల్దార్ ఎంఈఓ పోతుగంటి నరసయ్య కార్మెల్ కాన్వెంట్ స్కూల్ ,ప్రగతి విద్యా నిలయం,

సిద్ధార్థ విద్యాలయం పాఠశాలల్లో క్రీడలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో కార్మెల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లిస్బెత్ , ప్రగతి ప్రిన్సిపల్ వీరమనేని వెంకటేశ్వరరావు, సిద్ధార్థ ప్రిన్సిపల్ జక్కుల రవీందర్, పిఈటిలు దేవేందర్ ,శ్రీనివాస్, రానా, వేణు, హమీద్, రవి, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**చంద్రుగొండ మండలం డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ నందు ఉప్పతల బసవయ్య దశదిన కార్యక్రమం పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసి కొడగండ్ల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బాలు, బెండాలపాడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లా జానకి రాములు, తేజావత్ వెంకన్న , చల్లా రంగయ్య చల్లా సంపత్, రాయల్ వెంకటేష్, మల్లం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.బి.ఐ సహకారంతో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం

**నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా, మదన్నపేట మహిళ సమాఖ్య భవనంలో ఈరోజు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ.. అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎప్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే.వై.సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి-ఐ.ఒ.ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి.బి.పి.ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని,



సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో

వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. మహేందర్, ఏ.ఇ.ఓ.శ్యామ్, యూనియన్ బ్యాంక్ బి. సి. స్రవంతి, సెంట్రల్ బ్యాంక్ బి. సి. అనిత సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్ మరియు సి. సి. శోభా, మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.ఏ అధ్యక్షులు కమల, వరలక్ష్మి మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళ అదృష్యం.. ఆచూకీ తెలపండి..

కుకునూరుపల్లి, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల పరిధిలోని రామునిపల్లికి చెందిన చింతల పోశవ్వ భర్త లక్ష్మయ్య (65) సంవత్సరాల మహిళ గత మూడు రోజులుగా కనబడుట లేదు. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరని ఆమె కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. 9912754485, 9000263885.



## గోశాలకు ఎండు గడ్డి కావలెను



**పాలకుర్తి డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ గౌరీ గోశాల నందు గోవులు, నందులకు వరి గడ్డి అవసరం ఉన్నది. రైతులు ట్రాక్టర్ లోడ్ ఎండు గడ్డి గోశాల కు ఇచ్చి, ట్రాక్టర్ లోడ్ దేశవాళీ ఆవుపేడ తీసుకెళ్లగలరు. ఆసక్తి ఉన్న రైతులు దేవగిరి సోమన్న ఫోన్ నంబర్ 9010638658 ని సంప్రదించగలరు.

# ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల కు బోనస్ ఇచ్చి ఆదుకోవాలి

**డి బి ఆర్ పి ఇమ్మడి బాబు**

**నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు విశిష్ట సేవ రత్న నేషనల్ అవార్డు గ్రహీత ఇమ్మడి బాబు ఈరోజు నర్సంపేట మార్కెట్ లోని నెలరోజుల నుండి రైతులు పోసుకొని రాత్రి తడిసిన వానకు ముద్దైన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పరిశీలన చేసినారు ఈ విషయము అగ్రికల్చర్ ఏడి వచ్చి సందర్శించాలి మరి ఈరోజు చూసుకుంటే రైతే రాజ్యానికి రాజు అని ఉపన్యాసాలు చెప్తున్నారు తప్ప నెల రోజుల నుంచి ఆరబోసుకున్న ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఈ మధ్యనే కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది, దానికి రైతులు ధాన్యం తడవడం మూలాన

చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనుక ఇప్పటికైనా ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల కు బోనస్ ఇచ్చి ఆదుకోవాలని మా డి బి ఆర్ పి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డిపిఆర్పి వరంగల్ జిల్లా కమిటీ మెంబర్ రాపర్తి జగన్నాథం తదితరులు ఉన్నారు తదితరులున్నారు.

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన దిర్శన పల్లి గ్రామ నాయకులు

**తుంగతుర్తి: డిసెంబర్ 2.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** నూతనకల్ మండలం దిర్శనపల్లి గ్రామకాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున నూతనకల్ మండల కేంద్రంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి గారిని కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దిర్శనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల లింగన్న,కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్య,పిల్లలమర్రి అశోక్, గంట సైదులు గంట రామకృష్ణ, వెంకన్న, యువజన నాయకులు హరికృష్ణ, సమ్మెట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడికి నిరసనగా రేపు ధర్నా కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్-2-తెలంగాణ పత్రిక:-** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న భౌతిక దాడులను నిరసిస్తూ శాంతియుతంగా హిందూ ఐక్యవేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 4 వ తేదీన జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అందుకు హిందూ బంధువులు అందరూ పెద్ద మొత్తంలో హాజరై "ఓ హిందూ మేలుకో-నీ ధర్మాన్ని కాపాడుకో.. హిందూ బంధువులు అందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.




# ప్రతిపక్షాలను అరెస్టు చేసి రాక్షసానందం పొందింది బిఆర్ఎస్ పార్టీ

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని)**



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 02: ప్రతిపక్షాలను అరెస్టు చేసి రాక్షసానందం పొందింది బిఆర్ఎస్ పార్టీనే అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడుజలగం ప్రవీణ్ (టోని)ఆరోపించారు. సోమవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులకు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టు ఉందని ఎద్దేవాచేశారు. దళితులను కించపరుస్తూ నానాబూతులు తిట్టినా నువ్వా నీతులుమాట్లాడం అంటూ మండిపడ్డారు. ఒక ఇసుక మాఫియా లీడర్ ను అరెస్టు చేస్తే నీకేం నొప్పి..!, అతను ఉద్యమకారుడా..? అంటూ ఫైర్ అయ్యారు. తప్పు చేసిన వారిని కచ్చితంగా అరెస్టు చేసే అధికారం పోలీసులకు లేదా అని ప్రశ్నించారు మీ లీడర్ ను అరెస్ట్ చేస్తే ఏదో స్వతంత్ర సమరయోధుడిని అరెస్టు చేసినట్టు, జిల్లా ఉద్యమకారున్ని అరెస్టు చేసినట్టు మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. చట్టాలు ఏ పార్టీలకు అతీతం కాదు.. ఎవ్వరికి ప్రత్యేక చట్టాలు లేవు అని తెలిపారు. తోట హైమమతి పేరు మీద ఉన్న ప్రభుత్వ భూములు ఎక్కడి నుండి, ఎలా వచ్చాయో ఆగయ్య చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి అందినకాడికి దోచుకున్నది మీరు కాదా అని, రాబోయే కాలంలో అన్ని బయట పెడుతామన్నారు. ప్రజా పాలన స్ఫూర్తితో జరుగుతున్న ప్రజాపాలన దినోత్సవాలను నిర్వీర్యం చేయడానికే బిఆర్ఎస్ కుట్ర పన్నుతోందని పేర్కొన్నారు. కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురి చేసే సంస్కృతి కేకే మహేందర్ రెడ్డి కి లేదని స్పష్టం చేశారు. స్థానికుడు కాబట్టే ఈ ప్రాంతానికి మంచి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తున్నాడని, మీ కేటీఆర్ ఎక్కడి వ్యక్తి మీరే చెప్పాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, జిల్లా కమిటీ నాయకులు లింగాల భూపతి, గుంటుక మహేష్, మండల కమిటీ నాయకులు బైరనేని రాము, ఆసాని సత్యనారాయణ రెడ్డి, పొన్నాల పరశురాం, అరెపల్లి బాలు, మిరాల శ్రీనివాస్ యాదవ్, ఇగ్బాల్, బాలసాని శ్రీనివాస్, ఎగుర్ల ప్రశాంత్, కోలా శంకర్, గుగ్గిల భరత్, చిలక శ్రీనివాస్, గట్టు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే అరెస్టులు

**అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష నేతల గొంతు నొక్కలేరు**

**రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మాట్ల మధు**



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 02: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష నేతలు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనమని, అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష నేతల గొంతు నొక్కలేరని రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మాట్ల మధు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నవంబర్ 29న దీక్ష దివాస్ ఏర్పాటు చేసుకొని ఉద్యమకారులను, తెలంగాణ అమరవీరులను స్మృతించుకుంటూ దీక్షా దివస్ ను ఘనంగా నిర్వహించడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకే కుట్రపూరిత చర్యలకు పల్పడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ ని అక్రమ కేసుతో అరెస్టు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి వచ్చిన వాళ్లకి కేసులు కొత్తేమీ కాదని, కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోని ప్రజా సమస్యల పైన, గురుకుల విద్యార్థులపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. విద్యార్థులు ఫుడ్ ఫాయిజన్ తో చనిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు. సిరిసిల్ల ప్రాంతాన్ని కేటీఆర్ ఎంతో అభివృద్ధి చేశాడని, దాంట్లో సగమైన కేకే మహేందర్ రెడ్డి చేసి చూపించాలన్నారు. నాడు కేకే మహేందర్ రెడ్డి టూరిస్టుల సిరిసిల్ల ప్రాంతంలో పర్యటించారన్నారు. ఇకనైనా ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ సిరిసిల్లాను అభివృద్ధి చేయాలని బ్లాక్ మేయిల్ రాజకీయాలు మానుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్,బిఆర్ సీనియర్ నాయకులు నక్క కొమురయ్య, చిలువేరి చిరంజీవి, బండి జగన్, కురుమ రాజయ్య, కుంటయ్య, అమర్ రావ్, గుండు ప్రేమ్, ఆసాని శ్రీకాంత్ రెడ్డి, బొడ్డు శ్రీధర్, అఫ్రోజ్, కడారి నవీన్ రెడ్డి, జంగపల్లి శేఖర్, చంద్రకాంత్, పూర్ణచందర్, తిరుపతి, బాల్రెడ్డి, ఎడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# పంటలపై ఆగని గజదాడులు

కల్లూరు,:: పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పాళెం, పాతపేట, ఆవులపెద్దిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో రాత్రి నుంచి వేకువజాము వరకు ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేసింది. ముందుగా పాళెంలోని చలపతికి చెందిన అర ఎకరా వరి, సోమశేఖర్‌కు చెందిన అర ఎకరా టమోటా పంటను నాశనం చేశాయి. అక్కడినుంచి ఆవులపెద్దిరెడ్డి గారిపల్లె సమీపానికి చేరుకుని నాగరాజుకు చెందిన అర ఎకరా వరిని తొక్కేశాయి. తర్వాత పాతపేట పంచాయతీ పూరేడువారిపల్లె వద్దకెళ్లి సత్యనారాయణకు చెందిన 50 అరటిచెట్లు, 10 కొబ్బరిచెట్లు, పశుగ్రాసం, వాసుకు చెందిన అర ఎకరా వరిని ధ్వంసం చేశాయి. కల్లూరులోని శ్రీనివాసులుకు చెందిన 5 మామిడిచెట్లు, రైతు మురళికి చెందిన 3 కొబ్బరిచెట్లను విరిచేశాయి. పాతపేట సమీపంలోని చాకిరేవు వంక వద్దకు చేరుకుని పగలంతా తిష్ఠ వేశాయి. ఈ ఏనుగుల గుంపును సదుం మండలం మీదు గా పలమనేరు కౌండిన్య అడవివైపు మళ్లించాలని ఎఫ్ఆర్‌వోలు థామస్ సుకుమార్, బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ రేంజర్ కుప్పుస్వామి, ఎఫ్ఎసవో షఫి, ఎఫ్‌బీవోలు మున్నా, శ్రీదేవి తమ సిబ్బందితో ప్రయత్నం



చేశారు. అయితే సాయంత్రానికి మళ్లీ పులిచెర్ల మండలం వైపు అడుగుల వేశాయి. అటవీశాఖ అధికారులు టపాకాయలు కాల్చినా రాత్రి ఏడు గంటల సమయానికి కల్లూరు సమీపంలోని ఎద్దలవారిపల్లె వద్దకు చేరుకున్నాయి. కల్లూరు సమీపానికి ఏనుగుల గుంపు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ రాత్రికి పాళెం పంచాయతీ సమీపంలోని తూర్పు అటవీ విభాగంలోకి ఏనుగుల గుంపును రానీయకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# కుంకీలతో గజదాడులను అరికడతాం



కల్లూరు, : జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల దాడులను అరికట్టేందుకు త్వరలో కుంకీ ఏనుగులతో రక్షణ చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ అజయ్‌కుమార్ నాయక్, తిరుపతి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం తెలిపారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ సమీపంలోని తూర్పు అటవీ ప్రాంతాన్ని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా డీఎఫ్‌వోలు భరణి, వివేక్, జగన్నాథసింగ్‌లతో కలిసి వారు పరిశీలించారు. పలమనేరు కౌండిన్య అటవీప్రాంతం నుంచి రెండేళ్ల క్రితం పులిచెర్ల మండలంలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో ఏనుగులు దాడులు చేస్తున్న తీరు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఏనుగుల గుంపు సంచరించే అటవీ ప్రాంతాలను మ్యాప్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ ఏనుగుల గుంపు జనారణ్యంలోకి వస్తుండడంతో జరుగుతున్న నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గజదాడులను కుంకీ ఏనుగుల సాయంతో అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ఏనుగుల గుంపును కౌండిన్య అటవీప్రాంతం వైపు తీసుకెళ్లేందుకు కుంకీ ఏనుగులను తీసుకొస్తామని తెలిపారు. ఫ్లయింగ్‌స్కాడ్ డీఎఫ్‌వో గురుప్రభాకర్, మదనపల్లె సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు, ఎఫ్ఆర్‌వోలు థామస్ సుకుమార్, ప్రియాంక, వేణుగోపాల్, మాధవి, ఫ్లయింగ్ స్కాడ్ ఎఫ్ఆర్‌వో చంద్రశేఖర్,

డిప్యూటీ రేంజర్ కుప్పుస్వామి, ఎఫ్ఎస్‌వో మహ్మద్ షఫీ, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీలో శుక్రవారం రాత్రి పంటలపై గజదాడులు కొనసాగాయి. కొబ్బరి, వరి, మామిడి పంటలకు అపారనష్టం వాటిల్లింది. కుమ్మరపల్లిలో సి. కృష్ణయ్యకు చెందిన 11 కొబ్బరిచెట్లు, 3 మామిడిచెట్లు, ఎం. కృష్ణయ్యకు చెందిన 3 మామిడిచెట్లతో పాటు పశుగ్రాసాన్ని ఏనుగులు ధ్వంసం చేశాయి.వంకాయలపాటివారిపల్లిలో రవీంద్ర నాయుడికి చెందిన ఎకరా వరిపంటను ధ్వంసం చేసిన ఏనుగులు 20 మామిడిచెట్లను విరిచేశాయి.

# బాధ్యత తీసుకోండి...బాగు చేయండి

అనంతపురం:కరవు జిల్లాలో 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగునీరు అందించే తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) ఆధునికీకరణ పనులను గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. ఐదేళ్లలో కనీసం తాత్కాలిక మరమ్మతులూ చేయించలేదు. డిస్ట్రిబ్యూటరీలు, పంట కాలువల్లో కంపచెట్లు పెరిగి నీరు చివరి ఆయకట్టుకు అందని పరిస్థితి నెలకొంది. ప్రధాన కాలువ ఎక్కడికక్కడ గండ్లుపడి బలహీనంగా మారింది. ఫలితంగా తుంగభద్ర నీరు 2,600 క్యూసెక్కులకు గాను 1,800 క్యూసె క్కులే తీసుకుంటున్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మల్లి మాజి సర్పంచ్ సర్పంచ్ జట్గొండ మారుతి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 02 జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ఆదేశాల మేరకు మల్లి గ్రామ మాజి సర్పంచ్ జట్గొండ మారుతి మల్లి గ్రామానికి చెందిన హామీల్పూర్ నాగప్ప కి రూ.15,000/- విలువ గల చెక్కును లబ్ధిదారునికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే %ు% మాజి సర్పంచ్ కు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు

## మాజీ జెడ్పిటిసి కుటుంబ సభ్యులకు పరామర్శించిన మండవ



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 02: ఇటీవల రోడ్డు ప్రమాదంలో కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి శివరాజ్ దేశాయ్,వారి కుమారుడు రాజు దేశాయ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే మండవ వెంకటేశ్వరరావు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ వేణిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సుధీర్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు గంగాధర్ దేశాయ్, స్థానిక నాయకులు తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూల బోకెతో స్వాగతం పలికినా మెదక్ జిల్లా ఎస్పీ



(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 2 గుమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మనోరా బాద్ మండలం కాళ్లకల్ గ్రామం ఎలిఫ్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పూల బొకేతో స్వాగతం పలికిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సిద్దిపేట కలెక్టర్, మను చౌదరి,ఐ జి చంద్రశేఖర్ రెడ్డి, మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ నగేష్,సిద్దిపేట సిపి. అనురాధ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, నర్సారెడ్డి, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, మెదక్ సిద్దిపేట జిల్లాల ప్రజా ప్రతినిధులు.

## కే జే యల్ కోళ్ల ఫామ్ అనుమతిని రద్దు చేయాలి



**- పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన రైతులు**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,బీబీపేట్ గ్రామ శివారులోని సిరిగాదా రోడ్డు కు గల శెలక ప్రాంతంలో నిర్మించబోయే కె జె ఎల్ ఫామ్ అనుమతిని రద్దు చేయాలని కోరుతూ బీబీపేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రాంతంలో హైటెక్ కోళ్ల ఫారం ఉందని దని ఇబ్బందులే మేము పడలేకపోతున్నామని, ఈ కోళ్ల ఫారాలను ఏర్పాటు చేయడంవల్ల చుట్టుపక్కల భూముల్లో పంటలు పండించుకునేందుకు రైతులము పంట పొలాల్లోకి పంట పండించుకునేందుకు వస్తే ఈగలు, వాటి ధూళి వల్ల మాకు శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ యొక్క అనుమతిని రద్దు చేయాలని రైతులు వినతి పత్రంలో కోరారు..

## ఏఐటీయూసీ నే శ్రామిక జీవులకు భరోసా

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక కొత్తగూడెం : నాడు,నేడు కార్మికవర్గానికి ఎర్ర జెండానే అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ అండగా ఉండబోతోందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పెద్ద బజార్ హమాలీ కార్మికుల సిపిఐ 2025 సభ్యత్వ పునరుద్ధరణ రుసుమును సోమవారం పెద్దబజారులో జరిగిన సమావేశం సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు సందర్భంగా అయన మాట్లాడుతూ రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు తమ సమస్యల పరిస్కారంకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చాలీచాలని వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న హమాలీ కార్మికులు పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, భావన నిర్మాణ కార్మికుల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టం రూపొందించాలని అసంఘటిత కార్మికులు ఆందోళనలు నిర్వహిస్తుంటే కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు.

# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆద్యక్షులు డాక్టరు యుగంధర రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ అద్వర్యం లో మంచిర్యాల లో నిన్న ముగిసిన తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఆథ్లెట్లు 8 పతకాలు గెలుపొందారని అందులో రెండు బంగారు పతకాలు ,మూడు రజిత పతకాలు ,మూడు కాంశ్య పతకాలు అని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .భద్రచలం కు చెందిన బి .పృధివిక జవెలిన్ త్రో లో బంగారు పతకం ,కొత్తగుడెం కు చెందిన వి .సంజన శ్రీ 100 మీటర్ల పరుగు పందెం లో బంగరు పతకం ,దమ్మపేట కు చెందిన కె.వెంకన్న బాబు 400 మీటర్ల పరుగు పందెం లో రజిత పతకం ,ముల్కపల్లి కి చెందిన జి .హర్షిని 400 మీటర్లు లో రజిత పతకం మరియు 600 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకాలు ,భద్రచలం కు చెందిన బి .కార్తీక జావెలిన్ త్రో లో రజిత పతకం ,బి.స్వాతీ 400 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,చీపురిగూడెం కు చెందిన ఎం.సంతోష్ ,షాట్ పుట్ లో కాంశ్య పతకం గేలుపొందారని తెలిపారు .ఈ సందర్బముగా విజేతలు మరియు జిల్లా అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ పి .నాగేందర్ మరియు భద్రచలం అథ్లెటిక్ కోచ్ జన్ను గిరిప్రసాద



లను బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆద్యక్షులు డాక్టరు గంగిశెట్టి యుగంధర రెడ్డి అభినందనలు తెలుపుతూ చిన్న వయసు లో మంచి ప్రతిభ చూపి రాష్ట్ర పతకాలు గేలుపొందారని ,కోచ్ లు తల్లితండ్రులు ఈ విజేతలు కు మరింత శ్రద్ధవహిస్త జాతీయ స్థా యి లో పతకాలు గెలుపొందుతారు అని అన్నారు . జిల్లా లో అథ్లెట్లు కు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఈ విషయం ల జిల్లా కలెక్టరు జితేష్ వి పాటిల్ ని కలవగా వారు చాలా అనుకూలం గా స్పందించి త్వరలో 400 మీటర్ల ఆథ్లెటిక్ ట్రక్ నిర్మాణం చేస్తామని తెలిపారు.

# కే జే యల్ కోళ్ల ఫామ్ అనుమతిని రద్దు చేయాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2:బీబీపేట్ గ్రామ శివారులోని సిరిగాదా రోడ్డు కు గల శెలక ప్రాంతంలో నిర్మించబోయే కె జె ఎల్ ఫామ్ అనుమతిని రద్దు చేయాలని కోరుతూ బీబీపేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రాంతంలో హైటెక్ కోళ్ల ఫారం ఉందని దని ఇబ్బందులే మేము పడలేకపోతున్నామని, ఈ కోళ్ల ఫారాలను ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల భూముల్లో పంటలు పండించుకునేందుకు రైతులము పంట పొలాల్లోకి పంట పండించుకునేందుకు వస్తే ఈగలు, వాటి ధూళి వల్ల మాకు శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ యొక్క అనుమతిని రద్దు చేయాలని రైతులు వినతి పత్రంలో కోరారు..

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 తెలంగాణ పత్రిక జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై వచ్చిన వచ్చిన ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను డిఆర్ఓ భుజంగరావు స్వీకరించారు. జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి ప్రజల నుండి పించన్ -04, ధరణి-37, ఇందిరమ్మ ఇండ్లు,-02 ఇతర సమస్యలు-29 మొత్తం -72 దరఖాస్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని పరిష్కారం కాని అంశాన్ని క్షుణ్ణంగా వివరించి ప్రజావాణి పై ప్రజలకు నమ్మకం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవేసేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రజల వద్ద నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వర పరిష్కారానికి సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో రామన్నకుంట తండాలో చోటుచేసుకుంది చెందిన గుగులోతు తరుణ్ తేజ్ (7) కి గత రెండు రోజులుగా జ్వరం రావడంతో తన తండ్రి భాస్కర్ అమీనాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు వైద్యం కోసం తన బైక్ పై ఇంటికి వస్తుండగా ఈ క్రమంలో నెక్కొండ నుంచి నర్సంపేట వైపుకు స్పీడ్ గా వెళుతున్న బొలె రోను హెవీ వెహికల్ ఎదురుగా వచ్చి బైక్ను ఢీకొట్టడంతో ఈ ఘటనలో బాలుడు నిఖిల్ తలకు తీరమైన గాయాలతో హాస్పిటల్ కు తరలించగా మార్గమధ్యలోని బాలుడు మృతి చెందాడు.

# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి :డిఎస్పీ తిరుపతి రావు

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక) పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను అయన పరిశీంచారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ.పి.ఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం



జరిగింది అన్నారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే అధికారుల నుండి క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు. ఈ తనిఖీల్లో తో రూరల్ సీఐ సరవయ్య, ఎస్.ఐ దీపిక తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.బి.ఐ సహకారంతో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం

నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా, మదన్నపేట మహిళ సమాఖ్య భవనంలో ఈరోజు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ.. అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. మహేందర్, ఏ. ఇ. ఓ. శ్యామ్, యూనియన్ బ్యాంక్ బి. సి. స్రవంతి, సెంట్రల్ బ్యాంక్ బి. సి. అనిత సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్ మరియు సి. సి. శోభా, మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.ఏ అధ్యక్షులు కమల, వరలక్ష్మి మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) డిమాండ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి) :- కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసిన పంటలను, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ.. ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో, అనేక గ్రామాలలోని రైతుల వరి ధాన్యం తడిసి పాడైందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతుకు ధైర్యాన్ని ఇచ్చే విధంగా తడిసిన పంటను కూడా కొనుగోలు కేంద్రాలే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా దొడ్డు ధాన్యానికి కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు కావాల్సిన ఎరువులతో పాటు పురుగు మందులను కూడా ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని గ్రామాలలో ప్రైవేట్ వ్యాపారుల దోపిడి అరికట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా, నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు సోమ నర్సయ్య, నవీన్, యాకయ్య, రైతులు మురళి, మల్లికార్జున్, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోవడంతో తోట ఆగయ్యకు మతిభ్రమించింది

## ..కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 2) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి రోజున ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అధికారం కూలిపోవడంతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మతిస్థిమితి కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారు వేములవాడలో గెలిచిన ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ పది సంవత్సరాల దొరల గడీలను బద్దలు కొట్టి వేములవాడలో ఆది శ్రీనివాస్ విజయకేతనం ఎగురవేశారు ఆది శ్రీనివాస్ కూడా బీసీ బిడ్డ నీవు ఒక బీసీ బిడ్డ అయి ఉండి ఇలాంటి అనేచిత వ్యాఖ్యలు చేయడం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం మళ్లీ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు అయితే రానున్న రోజులో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుంది అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తోట ఆగయ్య తీరు మార్చుకోవాలని లేకపోతే రానున్న రోజులలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం మా ప్రభుత్వం ఏర్పడిన నుండి 50 వేల ఉద్యోగాలు ఇచ్చినటువంటి ఘనత మా ముఖ్యమంత్రి ప్రభుత్వాని కే దక్కుతుంది మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు చేసుకుంటే ప్రజల నుంచి వచ్చే స్పందన చూసి కడుపు మంటతో బిఆర్ఎస్ నాయకులు ఇలా మాట్లాడుతున్నారు మా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసాం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కి గ్యాస్ సిలిండర్ 2 యూనిట్లోపు ఫ్రీ విద్యుత్ ఇలా చెప్పుకుంటూ పోతే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని మా ప్రభుత్వం నెరవేస్తుంది అందుకే మా ప్రభుత్వ పనితీరును ప్రజలు మెచ్చుకుంటే చూడలేక ఎక్కడ తన ఉనికిని కోల్పోతామని భయంతో ఓర్వలేక మతిభ్రమించి తోట ఆగయ్య ఆయనతో పాటు కొంతమంది వ్యక్తులు ఇలా మాట్లాడుతున్నారు కానీ వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని హమీద్ అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రం మండల బిసి సెల్ అధ్యక్షులు రాజు గౌడ్ సీనియర్ నాయకులు లచ్చయ్య మహేందర్ మల్యాల రాజ్వీర్ జంగం రాజు లక్ష్మీనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ గరిగంటి రాజనర్సు సోషల్ వారియర్ గౌరీ శంకర్ యువ నాయకులు రాజశేఖర్ బంగ్లా రాజు గౌడ్ లక్కం నాంపల్లి కొడెల్లి లక్ష్మణ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్టీసీ ఆర్ఎం



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 02 నిజామాబాద్ జిల్లాలో ఆర్టీసీ ఆర్ ఎం గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోష్న సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ హన్మంత్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొక్ అందజేశారు. ఆమె వెంట డిప్యూటీ.రీజినల్ మేనేజర్ (ఏం) శంకర్ మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎన్. సరస్వతి పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి రామ్ మందిర్ దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం,





## -హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్డిసెంబర్2( తెలంగాణ పత్రిక) హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా బాబు రావు, సభ్యులుగా విపిన్ అగర్వాల్ ,రఘు సింగమనేని , మల్లాది రమాకాంత్ రెడ్డి ,అమర వాణి మేక ,ధర్మ రాజు ,రాఘవేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది అగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు విజయ్ ,కంది శ్రవణ్ రెడ్డి ,ధర్మేందర్ నాయక్ ,రాజన్న ,ఉపేందర్ రెడ్డి ,రాం ,నర్సింగ్ రావు జావీద్ సాయి,టింకు,లక్ష్మి నారాయణ, రాహుల్,విజయ్ భాస్కర్ మహేందర్,యాదగిరి,విసు, పాల్గొన్నారు

# భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలనే పార్టీలకు బుద్ధి చెప్తాం..

## -ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం..



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 02భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలనే పార్టీలకు బుద్ధి చెప్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం అన్నారు.సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సిద్ధం.రాజేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ..డిసెంబర్ 1న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో నిర్వహించిన మాల సింహ గర్జన విజయవంతం అయినందుకు గాను సహకరించి కష్టపడిన మాల సోదర సోదరీమణులకు,ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా వాహనాలు ఆహారం సమకూర్చుకొని విచ్చేసిన మాల బంధువులందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సికింద్రాబాద్ కు విచ్చేసి మాలల సత్తా చూపించినందుకు మాల కార్యకర్తలు,కర్షకులకు కార్మికులకు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.వీరి సహాయ సహకారాలు మర్చిపోలేమన్నారు.సింహ గర్జనకు బస్సులు ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యాలకు స్థానిక ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుఆర్టికల్ 341 వ్యతిరేకమని నిరసిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు ద్వారా మాల మాదిగలను విడదీసి రిజర్వేషన్లను రద్దు చేయాలని చేసే కుట్రను మేము ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలని పార్టీలకు, నాయకులకు బుద్ధి చెప్తామన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం మాల మహానాడు పివి.రావు మార్గదర్శకముగా తీసుకొని వర్గీకరణ ఎట్టి పరిస్థితుల్లో కానివ్వమన్నారు.ఎం అర్ పి ఎస్ నాయకులు ఆదివారం మాల నాయకులను,మాల ఎమ్మెల్యే లైన గడ్డం వివేక్, నాగరాజుల దిష్టిబొమ్మలను తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మా నాయకుల రాజీనామాలకు డిమాండ్ చేసిన దానిని ఖండిస్తూ మాదిగ ఎమ్మెల్యే నాయకుల రాజీనామాలకు మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మాదిగలు చేస్తున్న అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తామన్నారు.ఈ కార్యక్రమంలోకో-కన్వీనర్లు నీరడి లక్ష్మణ్,కేశ్ పల్లి రవి,భీంరావ్ గైక్వాడ్ కోర్టు లక్ష్మణ్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్,జిల్లా ఉపాధ్యక్షులు సక్కీ ప్రభంజన్, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్,సుంకరిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 02ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఇంటర్ విద్యాధికారి రవి కుమార్ అధ్యాపకులకు సూచించారు. నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు 95 రోజులే మిగిలి ఉందన్నారు. అనంతరం ప్రయోగశాలను పరిశీలించారు. ఆయన వెంట కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ ఫయుముద్దీన్ ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు శ్రీపతి రెడ్డి మృతి బాధాకరం

## -బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి శ్రీపతి రెడ్డి కృషి మరువలేనిది...

## - శ్రీపతి రెడ్డి మృతదేహం వద్ద ఘన నివాళు లర్పించిన బిఆర్ఎస్ నాయకులు..

చిగురుమామిడి,డిసెంబర్02(తెలంగాణ పత్రిక):భారత రాష్ట్ర సమితి నాయకుడు,తాజా మాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని,పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో ఎంతో కృషి చేశారని,వారి సేవలు మరువలేనివని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన తాజామాజీ వార్డు సభ్యుడు,బిఆర్ఎస్ నాయకుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీపతి రెడ్డి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను తెలుసుకొని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మక్బుల్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమన్ల సత్యనారాయణ, మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయిని మనోజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు,నాయకులు కూతురు శరబందన్ రెడ్డి,దొనపాటి కృష్ణారెడ్డి,కూతురు రాజిరెడ్డి,తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిత్యవసర సరుకులు పంపిణీ



గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్ 2: గంగాధర మండలం చిన్న ఆచంపల్లిగామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గ కార్యదర్శి పొత్తూరి సురేష్ ఉపాధ్యకులు గజ్జెల సతీష్ ఆధ్వర్యం లో ఈ రోజు గంగాధర మండలం చిన్న అచంపల్లి గ్రామం లో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్న ఆహార భద్రత లో భాగంగా 10 కుటుంబాలకి ఈ రోజు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గంగాధర మండల ఎం సి ఓ, గజ్జెల సతీష్ కొడిమ్యాల మండల ఎం సి ఓ ,దీకొండ కళ్యాణ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం.

## -గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,సిరిసిల్ల, డిసెంబర్ 02.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంనిర్వహిస్తామనిజిల్లాఎస్పీతెలిపారు. ఈసందర్భంగాఎస్పీమాట్లాడుతూ. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్లోని దర్గాలో ఉర్స్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ డిసెంబర్ 2(తెలంగాణ పత్రిక )చిలుకానగర్ డివిజన్లోని హజరత్ బదిరుద్దీన్ అహ్మద్ కబూల్ మదర్, హజరత్ జిందా షా మదర్ దర్గాలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ప్రార్థనలు ఊరేగింపులో పాల్గొన్నారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బాబా ఆశీస్సులు అందరి పై ఉండాలని చిల్కానగర్ డివిజన్ ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండే విధంగా ఆ బాబా ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారుకార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మహమూద్, అశోక్ చారి ,ఎండీ షఫీ, ఎండీ గౌస్, నర్సింగరావు , హమీద్ , శ్యామ్, మొదలగువారు పాల్గొన్నారు

# 6గ్యారంటీ లు ఇప్పటి వరకు సంవత్సరం గడుస్తున్న

## -బిజెపి నాయకులు మండిపడ్డారు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక 02 న్యాల్ కల్ మండలం లోని స్థానిక న్యాల్ కల్ లో బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ లు ఇప్పటి వరకు సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ కి బీజేపీ సవాల్ చేస్తుంది ఈ రోజు న్యాల్ కల్ మండలం రైతుల కు రైతు కూలీలకు కలిసి సమస్యను తెలుకుంటూ ఈ రాష్ట్ర ప్రభుత్వని బుద్ధి వచ్చేలి ఈ రాష్ట్ర ప్రభుత్వని కి వ్యతిరేకంగా నీరసం తో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని బీద ప్రజలకు 6గ్యారంటీలు 66అబ్బదలతో సరిపెట్టుకుంది చేతకాని హామీలు ఇచ్చి మోసపూరిత కుట్రలు చేస్తూ ప్రజలకు ఇస్తాను అన్న రైతు భరోసా రైతు రుణ మాఫి లాంటి 6 గ్యారంటీ లకు గండి పెట్టి రైతు లకు మోసం చేస్తూ ఉంటే బీజేపీ పార్టీ ఉట్టిగా చూస్తూ కూర్చోదు చేయడం చేతకాకపోతే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలనీ వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో మండలం ప్రధాన కార్యదర్శులు మల్లేష్ గంగ్వర్ పలింకార్ రాహుల్ కుమార్ మండలం బీజేవైఎం అధ్యక్షులు విష్ణు సునర్ సీనియర్ నాయకులు బస్వారాజ్ గోరక్ నాథ్ అరుణ్ గౌడ్ చిన్న ముదిరాజ్ శివ యాదవ్ తదితరులు ఉన్నారు

# ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో ఘన విజయం సాధించిన విద్యార్థులు





## -హర్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ

సూర్యాపేట జిల్లా డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక) :బెయిలినేట్ ఒలిమ్ విద్యాసంవత్సరం2024-25 విద్యా సంవత్సరానికి గాను విజయ విద్యా మందిర్ హై స్కూల్ హుజూర్ నగర్ నందు సెప్టెంబర్ నెలలో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో భారతదేశ స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్ ఒలింపియాడ్ లో నాలుగవ తరగతి విద్యార్థి బయ్యారపు అభిషేక్ చిత్రీకరించిన చిత్ర పటానికి 36/50 మార్కులతో గోల్డ్ మెడల్ సాధించినాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ గోల్డ్ మెడల్ విన్నర్ బయ్యారపు అభిషేక్ ప్రతిభను మెచ్చుకొని అభినందనలు తెలిపి ప్రతిభ అవార్డ్ మరియు ఒలింపియాడ్ సర్టిఫికేట్ అందించారు. మరియు ఆయా తరగతులలో మరి కొంతమంది విద్యార్థులు వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా తల్లి దండ్రులు తమ ప్రతిభని చూసి సంతోషం వెలిబుచ్చారు.తోటి విద్యార్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, క్రాంతి,శ్రీకాంత్, శ్రీధర్, నాగులు పాషా,ఫరీనా అనుష, రమ, భవాని, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

# 61,సంవత్సరాల వయస్సు పైబడిన విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలి

## - కలెక్టర్ కార్యాలయం ముందు వీఆర్ఏల ధర్నా

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాల వయస్సు పైబడిన విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్ఏలకు కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చి మిగతా వారికి ఉద్యోగాలు ఇవ్వలేదని జీఓ నెం.81, 85 ప్రకారం విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 16 నెలలుగా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామని జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా వీఆర్ఏ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 280 మందికి పైగా వీఆర్ఏలు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యాలకు గురవుతున్నాము. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా యొక్క వారసత్వ ఉద్యోగాలు మాకు ఇప్పించాలని కోరారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతుల సమావేశం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2, కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవాని పేట గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులందరూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కిసాన్ సన్ గ్రామ అధ్యక్షులు నా రెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శి గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ఇచ్చినటువంటి హామీని రెండు లక్షల రూపాయల హమిని పూర్తిగా అమలు చేయడం లేదని ఇచ్చిన హామీని రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతులందరికీ కూడా రుణమాఫీ చేయాలని అదేవిధంగా ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని భారతీయ కిసాన్ సంఘు ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగిందిని తెలిపారు ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూడకుండా రుణమాఫీ కానీ రైతులకు



తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కిసాన్ సంగ్ రైతులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ లు 66 మోసాలు,





## -మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్

డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక)ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఈ సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో సోమవారం భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా శిల్పా రెడ్డి , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి , మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , షామీర్పేట ధర్మారెడ్డి రావుల బాలకృష్ణ గౌడ్ , ఏసూరి యాదగిరి , మర్నేని ఫణిందర్, రేవెల్లి రాజు, తీగ విట్టల్ రావు, వర్కల రాజేందర్ గౌడ్, గొరిగే వెంకటేష్ బసవరాజ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఉప్పు శంకర్ గుప్తా, నర్సింహా, ఈదులకంటి నవీన్ గౌడ్ ,గొరిగి శ్రీకాంత్, రావుల అఖిలేష్ గౌడ్, పరశురాం, మేనక, అనిత కాయ సత్యనారాయణ, ఉప్పల్ హిల్స్ యువత తదితర నాయకులు పాల్గొనడం జరిగింది,

# ప్రజావాణికి 80 ఫిర్యాదులు

నిజామాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 02ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సహాయ కలెక్టర్ (యూ. టీ) సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ. సీ. పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ



సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా నుంచి ఖమ్మం జిల్లా విద్యార్థి మృతదేహాన్ని తెప్పించేందుకు ఎంపీ విశేష కృషి.

ఇప్పటికే..ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి అమెరికా చికాగోలోని కాన్సులేట్ కార్యాలయం ద్వారా..వేగిర%శీ%,ఎన్ఆర్ఐ, తానా విభాగాలతో సంప్రదింపులు ఖమ్మం: అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. అనే ఎంఎస్ విద్యార్థి దుర్మరణం చెందగా.. అతడి మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. భారత కాలమాన%శీ% ప్రకారం శనివారం తెల్లవారుజామున దు%శీ%దగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని.. ఎంపీ సత్వరమే స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ సూచనతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. అమెరికాలోని భారత రాయబార కార్యాలయ(



ఇండియన్ హై కమిషన్ ) అధికారులతో సంప్రదించారు. వీలైనంత త్వరగా.. సాయి తేజ మృతదేహాన్ని భారత్ కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే.. ఎన్ఆర్ఐ విభాగం ద్వారా, ఉత్తర అమెరికా తెలుగు సంఘం( తానా) ద్వారా కూడా. ఎంపీ రఘురాం రెడ్డి అమెరికాలో వేగంగా చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. శనివారం, ఆదివారం అమెరికాలో వారాంతపు సెలవులు ఉన్నప్పటికీ.. మానవీయ కోణంలో.. జాప్యం లేకుండా వీలైనంత త్వరగా సాయి తేజ మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేలా.. రెండు రోజులుగా కృషి చేస్తున్నారు. మృతుడి తండ్రి.. నూకారపు కోటేశ్వరరావు తో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఇప్పటికే ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎంపీ రఘురాం రెడ్డి అభయమిచ్చారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి.

## -పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి 3 మహబూబ్నగర్ జిల్లా. ప్రజా పాలన విజయోత్సవాలకార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఎన్నుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయవలెనని తెలియజేసినారు. ఇలాంటి ఉపన్యాస వ్యాసరచన పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని స్నేహ భావాన్ని పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని కాబట్టి విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొనవలెనని తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ కూడా ఆకలింపు చేసుకొని తమ దైనందిన జీవితంలో కూడా విద్యార్థులు మరియు తల్లిదండ్రులచే కూడా



ఇలాంటి ఇంధన శక్తిని ఉపయోగించుకునేలా ప్రయత్నం చేయవలెనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ బాలు యాదవ్ బై కానీ సాయిబాబా రమాదేవి మరియు సాంఘిక శాస్త్ర ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు. నాలోని అన్ని మండలాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న జగిత్యాల ఆటో డ్రైవర్జగిత్యాల ఆటో డ్రైవరన్న కు సలాం చేసిన మైబాద్ మహిళ

జగిత్యాల కొత్త బస్టాండ్ కు చెందిన రాజు అనే ఆటో డ్రైవర్ తను ధర్మపురి వెళ్లి వచ్చే దారిలో వెల్గొండ స్టేజ్ రోడ్డు పై తనకి ఒక బ్యాగ్ దొరికింది అ బ్యాగ్ లో విలువైన బంగార%శీ% తులం నర కుతికట్టు మరియు ముబాయిల్ ఫోన్ నగదు కూడా ఉండటం తో మైబాద్ కు చెందిన మహిళ ధర్మపురి గంగ, లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి దర్శనకి వచ్చిన మహిళ తమ బ్యాగ్ కోసం వెతుకుతు తమ ఫోన్ కి ఫోన్ చేయడం తో తనతో మాట్లాడి తమాదే అని నిర్ధారించిన పిదప కొత్త బస్టాండ్ అడ్డా పెద్ద వఅకీ



రుణపడి ఉంటాం అని అర్షం వ్యక్తం చేసింది

# ప్రజా సమస్య పరిష్కారానికే ప్రజావాణి





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,ప్రజల సమస్యలపరిష్కారానికిప్రజావాణికార్యక్రమాన్నినిర్వహిస్తున్నామనిసోవ ంవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూసంబంధ సమస్యలు, రుణాలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు వంటి వాటిపై అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి. విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాల రహిత భారత్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయ వాయు కాలుష్య దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

# ఇసుక క్వారీ లలో అర్దరాత్రి సబ్ కలెక్టర్ హంగర్గ ఇసుక క్వారీ, మంజీర చెక్ పోస్టులనుతనిఖీ....

## -సబ్ కలెక్టర్ వికాస్ మహతో.

పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 2. పోతంగల్ మండలంలోని హంగర్గ ఇసుక క్వారీ పోతంగల్ మంజీరా చెక్ పోస్టును బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహంతో అర్ధరాత్రి తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ ఇసుక క్వారీ నడిపే పాయింట్లు తవ్వకాలపై వివరాలను తహసీల్దార్ మల్లయ్యకు అడిగి తెలుసుకున్నారు. అనుమతి ఉన్న ఇసుక పాయింట్లు ద్వారా ఇసుకను తరలించాలన్నారు. అనంతరం మంజీరా చెక్ పోస్ట్ వద్ద అక్రమ ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ మల్లయ్య ఉన్నారు.



# ఒక సంవత్సరం ఎన్నో విజయాలు పోస్టర్ ఆవిష్కరణ

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2,పశు సంవర్థక, మత్స్య శాఖ, పాడి పరిశ్రమ ద్వారా చేపట్టిన ఒక సంవత్సరం. ఎన్నో విజయాలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. పశు సంవర్థక, మత్స్య , పాడిపరిశ్రమ ద్వారా మెరుగైన పశు సంరక్షణ, చేపల ఉత్పత్తి పెంపకం, పాడి రైతులకు లాభదాయక పాల ధర, అభివృద్ధి పథంలో కోళ్ళ పరిశ్రమ లతో పాటు వైద్య సేవలు అందించేందుకు పశువైద్యుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని అధికారులు తెలిపారు.




# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా సంకల్పం.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 3 మహబూబ్నగర్ జిల్లా,బాలానగర్ లో ప్రభుత్వ బాలుర మరియు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలోనీ విద్యార్థులకు బూట్లను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పంపిణీ చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎమ్మెల్యే కానుకగా ఉచితంగా అందిస్తున్న షూ ను నేడు బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల పాఠశాలలలోని విద్యార్థులకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి షూ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాభ్యాసం కొనసాగించాలననే సంకల్పంతో నా సొంత నిధులతో వారికి ప్రోత్సాహంగా షూ ను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాభ్యాసం లభిస్తుందని అన్నారు. ఐదు రోజుల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాలానగర్, మిడ్జిల్ మండలాలకు డిగ్రీ కళాశాలలు మరియు రాజాపూర్ మండలానికి ఇంటర్మీడియట్ కళాశాలని మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. అందులో ముఖ్యమంత్రి గారు రాజాపూర్ మండలానికి ఇంటర్మీడియట్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. సిఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభను





కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు షూతో పాటు స్కూల్ బ్యాగు, వాటర్ బాటిల్ నీ ఇస్తానని తెలిపారు.

# జర్నలిస్ట్"చంద్రమౌళికి"పరామర్శ..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 2: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన నవ తెలంగాణ దినపత్రిక నెల్లికుదురు సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ కిడ్నీ సంబంధిత డిసీజ్ తో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నాడు. నెల్లికుదురు పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, కాంగ్రెస్పార్టీప్రధానకార్యదర్శిఅశోక్సోమవారంచంద్రమౌళివద్దకువెళ్లిప రామర్శించారు. ఆరోగ్యపరిస్థితినిఅడిగి తెలుసుకున్నరు.



# జనవాసాల మధ్య వడ్ల రైస్ మిల్

## -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కాలనీవాసులు.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుంచివడ్లరైస్మిల్వల్లఇక్కడఉన్నస్థానికనివాసప్రజలుతీవ్రఇ బ్బందులు,ఎదురుకుంటున్నారు దుమ్ము ,ధూళి , ఉనుకవల్ల, గాలికి ఇండ్లపై వ్యాపిస్తూ ఉండలేని పరిస్థితులలో అలాగే తీవ్ర అనారోగ్యాల పాలై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ కార్యదర్శికి, మండలాధికారులక దృష్టికి తీసుకు వచ్చిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి



గాని ఈ వడ్ల రైస్ మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని వడ్ల రైస్ మిల్ డస్ట్ పైకి లేవకుండా మరమ్మత్తులు చేపట్టుకునెలా వడ్ల రైస్ చవిజ్ఞప్తి

# తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి గారికి ఆత్మీయ సన్మానం.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ అంటే అందరికి గుర్తుకు వచ్చే పేరు కేసీఆర్, బీఆర్ఎస్అంటేఅందరికిగుర్తుకొచ్చేపేరుకేసీఆర్తెలంగాణభవన్అంటేఅ ందరికిగుర్తుకొచ్చే పేరు శ్రీనివాస్ రెడ్డి జలదృశ్యం టు తెలంగాణ భవన్ కేసీఆర్ పార్టీ పెట్టిన మూడవ రోజు శ్రీనివాస్ రెడ్డి, అయిన సోదరుడు రాంమోహన్ రెడ్డి వచ్చారు పార్టీ పెట్టిన మూడవ రోజు నుంచి ఇప్పటి వరకు ఆయన ఎంతో సేవ చేసారు 25 ఏండ్ల నుంచి చూస్తున్నాను అయనలో ఎప్పుడు కోపం చూడలేదు 1969 లో వెటర్నరీ కాలేజీ అధ్యక్షుడు గా పని చేసారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని బలంగా ఆయనలో ఉంది కాబట్టి బీఆర్ఎస్ లో పని చేసారు కేసీఆర్ చెప్పింది తు. చ తప్పక అమలు పర్చారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు, ఆ కష్టాన్ని కళ్లారా శ్రీనివాస్ రెడ్డి చూసారు కేసీఆర్ పోరాటాన్ని, త్యాగాన్ని, విజయాలను, కామన్ మినిమం ప్రోగ్రాములో పెట్టడం, ఇలాఎన్నోవిషయాలనుఆయనచూసారు2001పార్టీపెట్టినప్పటినుంచి ఇప్పటివరకుఅనుభవాలతోఒకపుస్తకంరాయలనికోరుకుంటున్నాం,పు స్తకాన్ని ఇక్కడ ఆవిష్కరిద్దామా, అమెరికాలో ఆవిష్కరిద్దామా అనేది నిర్ణయించుకుందాం లోకల్ బాడీ ఎలక్షన్స్ అప్పుడు శ్రీనివాస్ రెడ్డి తయారు చేసిన బి ఫామ్ ల మీద కెసిఆర్ సంతకం పెట్టే వారు, శ్రీనివాస్ రెడ్డి వెళ్లిపోతుంటే కేసీఆర్ చాలా బాధపడ్డారు, కేసీఆర్ సన్మానం చేయమని చెప్పారు,ఇది శ్రీనివాస్ రెడ్డికి సన్మానం కాదు పార్టీ కార్యకర్తలు అందరికి సన్మానం, శ్రీనివాస్ రెడ్డి ఖచ్చితంగా పుస్తకం రాయాలి రావుల చంద్రశేఖర్ రెడ్డి భవన్ కి దొరకడం అదృష్టంగా భావిస్తున్నాం కరోనా టైం లో కూడా ప్రతి రోజు తెలంగాణ భవన్ కి వచ్చారు,పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు జనరల్ సెక్రటరీ గా ఉన్నారు.

# కాలుష్య నియంత్రణ, ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక) జాతీయ వాయు కాలుష్య నియంత్రణ దోనోత్సవ ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంపై హనుమకొండ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయ అర్చ్ ఆవరణ నుంచి కేఎంసీ వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జెండా ఊపి కార్యక్రమానికి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ప్రజా పాలన విజయోత్సవాల నియోజకవర్గం పర్యవేక్షకులు అరపెల్లి మోహన్ ఈ కార్యక్రమలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పెంబర్తి గ్రామంలో ఇల్లు దగ్ధం!

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన సూర గంగాధర్ కుటుంబానికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో డబ్బులతో సహా ఇంటి సామాగ్రి పూర్తిగా కాలి బూడిద కావడం జరిగింది ఇట్టి సంఘటనను తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు, నాయకులు సందర్శించి సంఘటనకు దారి తీసిన వివరాలను తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగువిధంగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక హసన్పర్తి ఎస్సై మిన్నలపురం సిద్దయ్య, ఆర్ఐ ఎండి పజీల్, నాయకులు, చాతల్ల వేణుగోపాల్, తాళ్ల పెల్లి, కుమారస్వామి, జోరిక పూల, కార్యదర్శి, హేమలత, కారోబార్ సదానందం తదితరులు



ఉన్నారు.

# ఇల్లులు కొనిస్తానని చెప్పి దంపతులు ఘరానా మోసం!

**-హన్మకొండలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**-15 మంది బాధితుల దగ్గర మూడు కోట్లు కాజేసిన దంపతులు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక) మధ్యతరగతి కుటుంబాలకి ఇల్లు కొనుక్కోవాలని కోరిక ఉంటుంది. ఆ కోరికనే ఆసరాగా చేసుకొని హన్మకొండ గోపాలపురం కు చెందిన ఇస్లావత్ స్వామి అతని భార్య ఇస్లావత్ సునీత అదే తండాకు చెందిన వారి బంధువులకు హనుమకొండలో ఇల్లులు ఇప్పిస్తామని చెప్పి సుమారు 15 మంది దగ్గర రూ..3 కోట్ల రూపాయలను కాజేశారు. తాము మోస పోయమని గ్రహించిన బాధితులు.. పోలీస్ లను ఆశ్రయించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...ఇస్లావత్ స్వామి ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పని చేస్తుండగా, అతని భార్య ఇస్లావత్ సునీత బట్టల దుకాణం ఏర్పాటు చేసుకొని అక్కడికి వచ్చే మధ్యతరగతి మహిళలే టార్గెట్ గా పెట్టుకొని వారికి మాయమాటలు చెప్పి వారి దగ్గర 118 మంది బాధితుల నుండి సుమారు రూ. 24 కోట్ల రూపాయల డబ్బులను కాజేశారు. కాజేసిన డబ్బుతో హైదరాబాద్, హన్మకొండ ప్రాంతాల్లో విలాస వంతమైన భవనాలు తీసుకొని ఎంజాయ్ చేస్తున్నారు...ఈ కిలాడి దంపతుల ద్వారా మోసపోయామని గ్రహించిన బాధితులు



మొత్తం 118మంది కలిసి వారి ఆచూకీ కోసం వెతక సాగారు... హనుమకొండలోని వడ్డేపల్లిలో రహస్యంగా నివాసం ఉంటున్నారని తెలుసుకొని బాధితులు... మోసకారి దంపతుల ఇంటికి వెళ్లి ప్రశ్నించగా బాధితులపై దురుసు ప్రవర్తన చేయగా తక్షణమే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు... అనంతరం బాధితులు మాట్లాడుతూ..తక్కువ ధరకే ఇండ్లు ఇప్పిస్తా అంటూ..మాయ మాటలు చెప్పి, కోట్లలో డబ్బులు వసూల్ చేశారు. తమకు న్యాయం చేయాలని... బాధితులు కోరుతున్నారు.

# నిందితులను రిమాండ్ చేయాలనీ మంగళవారం కలెక్టర్ కు డి.ఎస్.పి ఆధ్వర్యంలో వినతిపత్రం.

నవంబర్, 02గద్వాల్ తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల తహసీల్దార్ పై దాడి చేసి నెల రోజులు కావచ్చిన నిందితులను రిమాండ్ చేయలేదు. నిందితులను రిమాండ్ చేయాలనీ రేపు అనగా మంగళవారం గద్వాల జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయలల్లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు వినతిపత్రాలు ఇవ్వనున్నారు. అనంతరం 3 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని నిరసన చేసిన అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. భాధితులు నిందితులుగా నిందితులు భాదితులుగా మారిన ఈ కేసును గద్వాల డి.ఎస్.పి విచారణ చేసిన నేటికీ రిమాండ్ చేయలేదు. నిర్లక్ష్యం చేస్తున్న ఈ కేసు విషయంలో ప్రభుత్వ అధికారులకు న్యాయం చేయాలనీ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వనున్నాము. ప్రభుత్వం మరియు ప్రజలకు సంధానకర్త ఉన్న ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం సమాజమే తల దించుకోవలసిన విషయం.



# నెల్లికుదురు లో నేడు మెగా హెల్త్ క్యాంప్..

**- ప్రగతి కో-ఆర్డినేటర్ వెంకన్న**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 2: మండల నెల్లికుదురు గ్రామపంచాయతీ వద్ద ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో రుద్రమదేవి లయన్స్ క్లబ్ సహకారంతో నేడు( మంగళవారం) మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సమితి కో-ఆర్డినేటర్ చెడపాక వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గుండె సంబంధిత ఇసిజి, కళ్ళు, నడుము,కీళ్లు,కాళ్లు తదితర నొప్పుల కు హనుమకొండ కు చెందిన ప్రముఖ హజార,శరత్ ఆసుపత్రుల వైద్యులు ఉచితంగా పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.ఉ.9-మ.2 గం. వరకు జరిగే క్యాంపుకు మండలంలో అన్ని గ్రామాల వారు పరీక్షలు చేయించుకోవచ్చున్నారు.

# ఆటో డ్రైవర్లకు రూ.12000 చెల్లించాలి.టియుసిఐ-రవి.

**-ఆటో డ్రైవర్లకు రూ.12000 చెల్లించాలి.టియుసిఐ-రవి.**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 2: ఆటో డ్రైవర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ వెంటనే రూ.12000 చెల్లించాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 7న, ఆటోల బంద్ పోస్టర్లు మండలంలోని ఆలేరు స్టేజి వద్ద సోమవారం సంబంధిత నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులకు గురై ఈఎంఐ ఫైనాన్స్ లు కట్టలేక పోతున్నారన్నారు.దీంతో మరిన్ని ఆత్మహత్యలు పేరుగాయన్నారు. వెంటనే కార్మిక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.సట్ల నరేష్ కోరి శ్రీనివాస్ ముత్తయ్య అమీర్ జలంధర్ సాయిలు వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రసూతి ఆసుపత్రి ల్యాబ్ లో గత 5 నెలలుగా బాత్రూం రిపేర్ లో ఉంది..!?

**-ప్రసూతి ఆస్పత్రి ల్యాబ్ లో కనిపించే దృశ్యం..**

**-దాదాపు 5 నెలలు గడుస్తున్న లేబరేటరీలో మూత్రశాల తెరుచుకోలేదు..**

**-మూత్ర పరీక్ష కోసం వెళ్లే మహిళలకు తప్పని ఇక్కట్లు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్-2-తెలంగాణ పత్రిక ఒకవైపు అధికారులు ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్సలు చేయడంలో ఎలాంటి అలసత్వం వహించకుండా ఉండాలని ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు మాత్రం ఆస్పత్రుల్లో లేకపోవడం గమనార్హం. నిదర్శనం ఎప్పుడు వివాదాలు చిక్కుకునే నిర్మల్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో రక్త పరీక్షలు మూత్ర పరీక్షల కోసం ఉన్న లేబరేటరీ లో మూత్ర పరీక్ష చేయించుకోవాలంటే మహిళలు జంకుతున్నారు. ఎందుకంటే ఓపి చీటీ రాయించుకొని డాక్టర్ వద్దకు వెళ్తే గర్భస్థ మహిళకు లేదా ఇతర రోగులకు పరీక్షల కోసం రక్త పరీక్ష మూత్ర పరీక్ష పలు పరీక్షల కోసం పక్కనే ఉన్న ల్యాబ్ కి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తుంటారు. అలా చాలామంది మహిళలు రక్త పరీక్షలు అంటే ఓకే కానీ మూత్ర పరీక్ష అంటే మాత్రం చేతిలో డబ్బా ఇచ్చి లోపల ఎక్కడైనా బాత్రూం ఉంటే అందులోకి వెళ్లి పట్టుకొచ్చి తీసుకొచ్చి ఇక్కడ పెట్టండి అని ల్యాబ్ లో పనిచేసే సిబ్బంది మహిళలతో ప్రతిరోజు చెప్పే మాటలు ఇవి. మూత్ర పరీక్ష చేయించుకోవాలి అని అంటే దాదాపు ప్రధాన ద్వారం వద్ద ఉన్న మూత్రశాల వరకు ల్యాబ్ నుండి మహిళలు ఆ డబ్బాను పట్టుకొని అంత మందిలో నడుస్తూ వెళ్లి మూత్రాన్ని పట్టుకొని వచ్చి ల్యాబ్లో పెట్టాల్సి ఉంటుంది అలా దాదాపు ఆగస్టు నెలలో ఈ బాత్రూం రిపేర్ లో ఉంది అని పెట్టిన బోర్డు ల్యాబ్ లో 12వ నెల గడుస్తున్నప్పటికీ అది అలాగే ఉంది.




చాలామంది మహిళలు ప్రెగ్నెన్సీ పరీక్షల కోసమని మరి కొంతమంది గర్భిణీ స్త్రీలు మూత్ర పరీక్షల కోసం ల్యాబ్ కి వెళుతుంటారు అయినప్పటికీ ల్యాబ్ లో ఉన్న సిబ్బంది మాత్రం అక్కడికి వెళ్లాక తీరా చేతిలో చిన్నపాటి డబ్బాని ఇచ్చి అక్కడ ఎక్కడైనా బాత్రూం ఉంటే వెళ్లి పట్టుకొచ్చి ల్యాబ్ లో పెట్టండి అనే మాట పదే పదే వినిపిస్తులు ఉంటుంది దానికోసం చాలామంది మహిళలు వెనుతీరుతున్న వైనం మరోవైపు ఎటు వెళ్లాలో ఆ నొప్పితో ఎక్కడికి తిరిగాలో తెలియని పరిస్థితిలో మరి కొంతమంది గర్భిణీ స్త్రీలు నాన్న అవస్థల పాలవుతున్నారు ఇప్పటికైనా అధికారులు ల్యాబ్ లో ఉన్న మూత్రశాలను పునరుద్ధరించి రోగులకు అందుబాటులోకి తెచ్చేలా చూడాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.

# విద్య, వైద్యం, ఇల్లు, భూమి, ఉపాధి నీ ప్రభుత్వం కల్పించాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక)ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వమే 90% పేద, మధ్యతరగతి ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, ఇల్లు, భూమి, ఉపాధి ఐదు గ్యారంటీ లు కల్పించాలని హనుమకొండ కేంద్రం లోని ఏకశీల పార్క్ వద్ద రిలే నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ను బీసీ సంఘాల జాక్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ శేషు గారు మద్దతు తెలియాజేస్తూ ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్లను పూర్తిగా సమర్థిస్తూ మాట్లాడడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు 02/12/24 నుండి 06/12/24 వరకు కొనసాగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్, ప్రధాన కార్యదర్శి బరిగాల బాబు, కోశాధికారి కొట్టే యేసేబు, కార్యదర్శి కొగిలా రూప మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు



# ప్రభుత్వ మైనార్టీ, గురుకులాల విద్యార్థుల సమస్యలపై పోరాడుతాం...

**- బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్..**

హుజురాబాద్ డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)సోమవారం రోజున బిఆర్ఎస్వి పోరుబాట కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, ఆధ్వర్యంలో ఇందిరానగర్ మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించారు, విద్యార్థులను వారి యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, మెరుగైన పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని బాలికలను అడిగారు అనంతరం ఉపాధ్యాయుల తో మాట్లాడుతూ పిల్లలకు ఇవ్వాల్సిన నాణ్యమైన ఆహారం నీటి వసతులను, టాయిలెట్ల శుభ్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ 8522044336 గల ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో కొమ్ము నరేష్ మాట్లాడుతూ గురుకులాల పోరుబాటపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండలాల లోని అన్ని గురుకుల పాఠశాలలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటామని కెసిఆర్, కేటీఆర్,ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాటపై కమిటీ వేసిందని, రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు



శ్రీనివాస్,జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్,నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, ఆదేశాల మేరకు గురుకులాలను సందర్శించి, విద్యార్థుల సమస్యపై పోరాడుతామని అన్నారు,ఈ కార్యక్రమంలో కొమ్ము నరేష్ తో పాటు విద్యార్థి నాయకులు నల్లగాషా హరీష్,పాతకాల అజయ్,ఎండి రెహమాన్, రేణిగుంట్ల ప్రవీణ్, అఖిల్ మరియు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత, శిరీష, వార్డు అధ్యక్షులు ఎండి సలీం, పానికారి రమేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు..

# అదుపుతప్పి ట్రాక్టర్ ఇంజన్ మీద పడి యువకుడి మృతి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 2 మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిధిలోని కిష్టారం రాయికుంట మధ్యలో గల వాగులో రాయికుంట గ్రామానికి చెందిన తానెం యాదయ్య సన్నాఫ్ చిన్న నాగయ్య రైతు వరి చేనుపంట దిగుబడి చేసుకొని వడ్లు తీసుకోని రావడానికి వెళు తుండగా మార్గమధ్యంలో వాగు దాటుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి ఇసుక దిబ్బలో ట్రాక్టర్ ముందుకు సాగకపోవడంతో రివర్స్ తీసుకొని మళ్ళీ వెళదామని సమయంలో అనుకోకుండా ఇంజన్ తో సహా ట్రాక్టర్ పైకి లేచి వెనుకకు తిరిగి మీద పడటంతో తానం యాదయ్య అక్కడికక్కడే మృతి చెందిన ఘటన అంబటాపూర్ లో చోటుచేసుకుంది. మృతుని గ్రామస్తుల వివరాల ప్రకారం వాళ్ల సొంత పొలంలో పండిన వరి ధాన్యాన్ని తీసుకురావడానికి ట్రాక్టర్ తీసుకొని చేనుకు వెళుతుండగా మధ్యలో వాగు నుండే వారి చేనుకు దారి ఉండటంతో వాగు మార్గంలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు



చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

# సోమవారం టీజీఎంసీ అధికారుల తనిఖీలు,నకిలీ వైద్యుడు గుట్టురట్టు,

**-మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్**

డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక)హైదరాబాద్ రామంతాపూర్ లో రిజిస్టర్డ్ వైద్యుడి పేరు మీద చికిత్స చేస్తున్న నకిలీ వైద్యుడి గుట్టురట్టు చేసిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ డాక్టరు గా పేర్కొని ప్రెస్క్రిప్షన్ రాస్తూ టీజీఎంసీ అధికారులకు పట్టుబడ్డ రామంతాపూర్ ఆర్.ఎం.పి / పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి డిస్టిల్ వాటర్ నే మందుగా పేర్కొంటూ ఇంజెక్షన్స్ ఇస్తున్న నకిలీ వైద్యుడు యాదగిరి ఉప్పల్ లోని బీరప్పాగూడ లో అంజలి క్లినిక్ లో డాక్టరు అని పేర్కొంటూ చిన్న పిల్లలకు సైతం స్టెరోయిడ్స్, ఆంటీ బయోటిక్ సిరప్స్ ఇస్తున్న నకిలీ వైద్యుడు బి.శ్రీను అంజలి క్లినిక్ లో వందల సంఖ్యలో నొప్పి నివారణ ఇంజక్షన్స్, ఆంటీ బయోటిక్ సిరప్స్ స్వాదీనం.మెడికల్ స్టోర్ లైసెన్స్ లేకున్నా నకిలీ వైద్యులకు , అనుమతి లేని క్లినిక్ లకు మందులు సప్లై చేస్తున్న బోడుప్పల్ లోని మెడికల్ ఏజెన్సీలు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమలహాసన్ రెడ్డి కి వెంటనే ఫిర్యాదు చేసిన డా నరేష్ కుమార్ బీరప్పాగుడా లో అనుమతి లేని మరో డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు అయిన ల్యాబ్ టెక్నీషియన్స్ పైన కూడా కేసు నమోదు. తెలంగాణా వైద్య మండలి అధికారులు నకిలీ వైద్యులు అయిన ఆర్ఎంపి / పీఎంపీ సెంటర్స్, అనుమతి లేని డయాగ్నోస్టిక్ సెంటర్స్ పైన తనిఖీల వేగం పెంచారు.హైదరాబాద్ మహా నగరం లో కూడా నకిలీ వైద్యులు గల్లీ గల్లీ కి శంకర్ దాదా లు ఎక్కువై పోయారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కి వచ్చిన ఫిర్యాదుల మేరకు కౌన్సిల్ మెంబెర్స్, పి ఆర్




కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్, సి పి డి కమిటీ చైర్మన్ డా ప్రతిభ లక్ష్మి, హెచ్ ఆర్ డి ఏ రాష్ట్ర నాయకులు డా బి. వంశీ కృష్ణ లు హైదరాబాద్ లోని ఉప్పల్ దగ్గర లో ఉండే రామంతాపూర్, బీరప్ప గూడ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. 1.రామంతాపూర్ నెహ్రు నగర్ ప్రాంతంలో ఎస్ వి ఎల్ క్లినిక్, డా నర్సింహా చారి, ఎం బి బి ఎస్ పేరు మీద అనుమతి తీస్కొని నకిలీ వైద్యుడు ఆవంచ సురేష్ మాత్రమే రోజూ ఉంటూ తానే డాక్టరు గా చెప్పుకుంటూ మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో వైద్య పరంగా ఎటువంటి విదర్హత లేకుండా చికిత్స చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు, డా నర్సింహా చారి కి నోటీసు ఇవ్వడం తో పాటు నకిలీ వైద్యుడు ఆవంచ సురేష్ పై కేసు నమోదు చేయనున్నారు. 2.అదే ప్రాంతంలో శ్రీ బాలాజీ ఫస్ట్ ఎయిడ్ నిర్వాహకుడు తురగా నాగేశ్వర్ రావ్ నొప్పి నివారణ ఇంజెక్షన్స్, ఇతర షెడ్యూల్ హెచ్ మందులు చట్ట విరుద్ధంగా ఆశాస్త్రీయంగా పేషెంట్లకి ఇస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేయనున్నారు. 3.రామంతాపూర్ లోని రామ్ రెడ్డి నగర్ లో రామంతాపూర్ ఆర్ఎంపి అసోసియేషన్ ప్రెసిడెంట్, ఉషోదయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు యాదగిరి డాక్టరు అని పేర్కొంటూ, ప్రెస్క్రిప్షన్స్ రాస్తూ చట్ట విరుద్ధంగా మందులు రాయడం తో పాటు డిస్టిల్ వాటర్ వయల్స్ ని వందల సంఖ్యలో నిల్వవుంచి వాటినే సూది మందులాగ ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు, వాటితో పాటు ఆంటిబయోటిక్ ఇంజెక్షన్స్, స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ పేషెంట్స్ కి వాడుతున్నట్టు తగు ఆధారాలు సేకరించారు. 4.ఉప్పల్ ప్రాంతంలో బీరప్ప గూడా వద్ద నకిలీ వైద్యుడు బి. శ్రీను డాక్టర్ అని పేర్కొంటూ మందుల ప్రెస్క్రిప్షన్ రాయడం తో వందల సంఖ్య లో నొప్పి నివారణ ఆంపుల్స్, పిల్లలకి వాడే ఆంటిబయోటిక్స్ సిరప్ లు, స్టేరాయిడ్ వయల్స్ డ్రగ్ కంట్రోల్ అథారిటీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా వి ఐ ఈ ఈ ఎల్ ఏ సి గ్రూప్ హెల్త్ కేర్ ఏజెన్సీ, బోడుప్పల్ నుండి చట్ట విరుద్ధంగా తీసుకోచ్చి నిల్వ ఉంచి వాడుతున్నట్లు గుర్తించామని సదరు మెడికల్ ఏజెన్సీ పైన డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమల్ హాసన్ రెడ్డి కి వెంటనే ఫిర్యాదు చేశామని వారు కూడా సత్వరమే స్పందించారని డా నరేష్ కుమార్ తెలియ చేసారు.

# పారామెడికల్ కళాశాల ప్రారంభం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు జిల్లాలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రోజు ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పారామెడికల్ కళాశాలలను ప్రారంభించారు. ఇందులో భాగంగా కామారెడ్డి మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శివ ప్రసాద్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ లక్ష్మి పలు శాఖల అధికారులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**
**-జిల్లాలో నాలుగు చోట్ల హెచ్ఐవి పరీక్ష కేంద్రాల ఏర్పాటు**
**-వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి- డిసెంబర్ 2-తెలంగాణ పత్రిక:- డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హెచ్ఐవి, ఏయిడ్స్ పై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. డిసెంబర్ 01, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సహాయర్థమై జిల్లాలో నాలుగు ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కోసం ఉచిత మందులతో పాటు ఆసరా పెన్షన్ అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రత్యేక వర్గాలను గుర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు సత్వర చికిత్స అందించాలని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవసరమైన








మెడికల్ సదుపాయాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీ వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. అందరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ర్యాలీ సందర్భంగా కళాకారులు డప్పు పాటలతో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు. అనంతరం జడ్పీ హాల్ లో డీఎంహెచ్ఓ రాజేందర్ నేతృత్వంలో జిల్లాలోని ఏఎన్ఎం, ఆశా వర్కర్ల తో పాటు ఏఆర్టి సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు అందులో భాగంగా ముఖ్యంగా గర్భస్థ మహిళలకు తప్పకుండా హెచ్ఐవి పరీక్షలు చేయించాలని దగ్గరలోని పిహెచ్సి లో చేయించిన తర్వాత మరో మారు జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిలోనూ పరీక్షలు చేసి నిజ నిర్ధారణ జరిగిన తర్వాత తల్లికి పుట్టబోయే పాపకి ఎలాంటి మందులను వాడాలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది అనే కోణంలో డాక్టర్లు సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు ఇంతకు మునుపు హెచ్ఐవి పరీక్షల కోసము ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా నడిచేదని కానీ ప్రస్తుతం నిర్మల్ జిల్లా ఏర్పడిన తర్వాత ఖానాపూర్, నిర్మల్, భైంసా, ముధోల్ లలో హెచ్ఐవి పరీక్ష సెంటర్లను అందుబాటులోకి తెస్తున్నట్లు అందుకు జిల్లాలోని ఐ సి టి ఎస్ సెంటర్లలో తప్పకుండా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేయించిన తర్వాతే ప్రసవానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ రవీందర్ అన్నారు అనంతరం ఎయిడ్స్ నియంత్రణ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన మరియు క్విజ్ పోటీలలో గెలుపొందిన ఆయా ప్రభుత్వ పాఠశాలల మరియు కాలేజీల విద్యార్థులకు జిల్లా వైద్యాధికారి రాజేందర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, తహసీల్దార్లు రాజు, సంతోష్, ఆశా కార్యకర్తలు, కళాకారులు, విద్యార్థులు, వైద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో పరువు హత్య



**- లేడీ కానిస్టేబుల్‌ను నరికి చంపిన తమ్ముడు**

రంగారెడ్డి జిల్లా : తెలంగాణ దినపత్రిక ప్రతినిధి ఇబ్రహీంపట్నంలో కానిస్టేబుల్ నాగమణిని నరికి చంపిన తమ్ముడు పరమేష్కులాంతర వివాహం చేసుకున్న కానిస్టేబుల్ నాగమణికారుతో ఢీకొట్టి కత్తితో నరికి చంపిన తమ్ముడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ నాగమణి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్య%శీ**

% గంగాధర టౌన్, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా , ఈ నేల 4 వ తేదిన పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నిదానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు



కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జీ.జీ.హెచ్ లోని మైత్రి ట్రాన్స్ క్లినిక్ వర్చువల్ విధానంలో ప్రారంభం**
**-మెడికల్ కాలేజి నుండి హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల, డిసెంబర్ 02.(తెలంగాణ పత్రిక):ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం రాజన్న సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో అలాగే ఆయా జిల్లాల్లో నర్సింగ్ కళాశాలలు, మైత్రి ట్రాన్స్ క్లినిక్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ వసంత రావు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, డీ.సీ.హెచ్.ఎస్ పెంచలయ్య, జీజీహెచ్ వైద్యులు సంతోష్ కుమార్,డాక్టర్లు హాజరయ్యారు. వర్చువల్ పద్దతిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఈ



కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా దవాఖానలోమైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. దవాఖాన లోని మొదటి అంతస్తులోని 116 రూం నెంబర్ లో ముగ్గురు వైద్యులతో క్లినిక్ సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి బీరువా వితరణ

( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 2): నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తనయుడు బాణాల తరుణ్ పుట్టినరోజు సందర్భంగాలి అంగన్వాడీ కేంద్రాలలో ఉండే పిల్లల వస్తువులు పుస్తకాలు నిత్యవసర సరుకులు తడవకుండా, పాడవకుండా ఉండేందుకు బీరువాలను వితరణ గా ఇవ్వటం జరిగింది.. గతంలో కూడా ఇదే విధంగా ఈ యొక్క అంగన్వాడీ కేంద్రాలకు సహాయ సహకారాలు అందించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు ఈ సంవత్సరం కూడా పుట్టినరోజు నాడు బీరువాను అంగన్వాడీ కేంద్రానికి అందించడం జరిగింది. అనంతరం చిన్నపిల్లలు, పేరెంట్స్ మధ్య బిస్కట్లు,స్వీట్స్ పంచి పుట్టిన రోజు వేడుక నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ రమ,ఆయా మరియు పిల్లల తల్లి,తండ్రులు,



డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, కాంగ్రెస్ నాయకులు గోనేల రవి శంకర్ , మరాఠీ బీరేష్, ఎమ్మ రామ కృష్ణ, రేపాకుల అశోక్, ఆరూరి నరేష్, మేకల అశోక్, తదితరులు పాల్గొన్నారు..

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ గంగాధర్.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 2.కోటగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక రచ్చగల్లీ పాఠశాలను తహసిల్దార్ కాంబ్లీ గంగాధర్ సందర్శించారు. ఆయన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ... విద్యార్థులకు సరైన సమయంలో సిలబస్ ను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు రోజు వారి మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు వడ్డన చేస్తూ భోజనాన్ని అందించాలన్నారు. వంట గదిలో పరిశుభ్రతను పాటించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ గుడ్లను బాలా ఆమృతం సరైన సమయంలో పిల్లలకు పంపిణీ చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ భాస్కర్, ఉపాధ్యాయుడు కృష్ణ మోహన్, అంగన్వాడి టీచర్ ఉన్నారు.



# గాలి కాలుష్యాన్ని నియంత్రించండి...

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి డిసెంబర్ 02 జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినం సందర్భంగా స్థానిక దుబ్బ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం అవగాహన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్:వినీత్ రెడ్డి మాట్లాడుతూ...పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మొక్కల్ని చెట్లను విరివిగా పెంచుతూ గాలి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, అదేవిధంగా కమ్యూనిటీలో పాఠశాలల్లో కళాశాలలో విరివిగా గాలి కాలుష్య నియంత్రణపై చైతన్యం కలిగించే సదస్సులు నిర్వహించడం ప్రజల్లో వంట చెరుకు ద్వారా వంట చేసే విధానానికి స్వస్తి చెప్పా విధంగా,చైతన్యం కలిగిస్తూ ఎల్పిజి గ్యాస్ ని వంట కోసం వాడేలా చూడడం. అదేవిధంగా వాహనాల కాలుష్యాన్ని పొగ త్రాగడం ద్వారా కలిగే కాలుష్యాన్ని పరిశ్రమల ద్వారా విలువడే కాలుష్యాన్ని నియంత్రించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చని,పంట వ్యర్థాలను దహనం చేయడం ఇలాంటివి డంపింగ్ యార్డుల్లో ఎక్కడబడితే అక్కడ చెత్తకుప్పలను కాల్చి వేయడం లాంటివి చేయకూడదని కోరారు.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కొరకు ఎలక్ట్రానిక్ అప్లియన్సెస్ ని ఆఫ్ చేసి ఉంచడం విద్యుత్ దీపాలను అవసరం లేని వద్దా ఆఫ్ చేయడం ప్లాస్టిక్ చారి బ్యాగులర్ నిషేధించడం, వస్త్రములతో చేయబడిన క్లాత్ బ్యాగులను వాడడం, ప్యాకేజీలు పడును నియంత్రించడం,ఎలక్ట్రానిక్ వాహనాలను



ఉపయోగించడం,ఆహార పదార్థాల వేదాలను నిషేధించడం,విరివిగా చెట్లను నాటించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ని పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎన్ పీసీసి హెచ్ హెచ్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఘనపూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ గాలి కాలుష్యం వల్ల కలిగే అనర్థాలపై తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.ఇంకా ఈ కార్యక్రమంలోఎన్సిడి కో-ఆర్డినేటర్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,బాలరాజు,సుధం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘణంగా బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుక

**- అవార్డు అందుకున్న సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు**
**- విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుకలో పాల్గొన్న సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు అవార్డును అందుకున్నారు.ఆదివారం హైదరాబాద్లో ప్రొఫెసర్ డా ఆనంద రావు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆద్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 2024 బెస్ట్ అవుట్ గోయింగ్(పదవ తరగతి)విద్యార్థుల వేడుక లో రాష్ట్ర నలువైపుల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుకలో ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామానికి చెందిన సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థి అవార్డును పాఠశాలకు చెందిన కొండోజు సాయి సాహితి,సింగపురం వరుణ్ అను విద్యార్థులు డా మునీష్ జిందాల్ ఫౌండర్ సీఈవో హవర్ రోబోటిక్స్ ,డా జోష్ణ రావు ఆల్ ఇండియా



ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ తెలంగాణా ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.అవార్డులు అందుకున్న విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాజారపు ప్రతాప్,కరస్పాండెంట్ ప్రభుదేవ్ అభినందించారు. కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ పాఠశాల ప్రిన్సిపాల్ వేల్పుల అశోక్,వైస్ ప్రిన్సిపాల్ చాడ రాధిక రెడ్డి, అడ్మిన్ ఇన్చార్జి రేసు మధు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల పాఠశాలల చైర్మన్లు,ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ సమగ్రంగా విచారణ జరపాలి

**- పిడిఎస్‌యు , యుఎస్ఎఫ్ఐ,ఏఐఎస్‌బి**

వరంగల్ జిల్లా డిసెంబర్2(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ హన్మకొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా పి డిఎస్ యు, యుఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ బి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ టీం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి ఎఐఎస్బి రాష్ట్ర కన్వీనర్ హాకీమ్ నవీద్ లు మాట్లాడుతూ విద్యా కమిషన్ విచారణ జరిపే ముందు సమాచారం ఇచ్చి వెళ్లడం వల్ల పూర్తి సమగ్ర సమాచారం రాదని కాబట్టి విద్యా కమిషన్ ఏ హాస్టల్ కైనా పాఠశాలకు ఆకస్మిత తనిఖీలు చేసినప్పుడు మాత్రమే విషయాలు బయటకు వస్తాయని విద్యా కమిషన్ కి సూచించడం జరిగింది. అదేవిధంగా అనేక ప్రభుత్వ పాఠశాలలో సరైన వంటగదు లు లేకపోవడం మరియు పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనానికి చార్జీలు పెంచకపోవడం వల్ల నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందలేకపోవడం వలన అనేక పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు.తక్షణమే విద్యా కమిషన్ మౌలిక వసతులపై పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచినప్పుడు మాత్రమే సమస్య పరిష్కారం అవుతుందని వారికి వివరించారు అలాగే గురుకులాల్లో సంక్షేమ హాస్టళ్లకు కాంట్రాక్టర్లు నాసిరకం సరుకులను మరియు తేదీ అయిపోయిన సరుకులను సరఫరా చేయడం వల్ల విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని దాదాపు ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 చోట్లలో ఈ ఘటన జరిగాయని దీనికి బాధ్యులైన కాంట్రాక్టర్లను మరియు కాంట్రాక్టుతో



కుమ్మక్కైన అధికారులను తక్షణమే విధుల నుండి రిమూవ్ చేసి వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే కొన్నిచోట్లలో ప్రధానోపాధ్యాయులు మరియు వార్డెన్ లో విధులు సరిగా నిర్వహించకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. విద్యా కమిషన్ ఇప్పటికైనా సమగ్ర రిపోర్టర్ రూపొందించి దాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఈ సందర్భంగా కోరారు. విద్యా కమిషన్ నామాత్రంగా సర్వేలు చేస్తే మాత్రం విద్యా కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో మాలోత్ రాజేష్ నాయక్ యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వంశీకృష్ణ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏ ఎస్ బి జిల్లా నాయకులు మోహన్ నాయక్ యుఎస్ఎఫ్ఐ నాయకులు బాలగోని రాకేష్ డి చందు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రోగి కుటుంబ సభ్యులు ఉండగా మాకేం సంభంధం..!??

**- నొప్పితో బాధపడుతున్న బాలింతను నడిపించిన వైనం.**
**- స్ట్రెక్చర్ పై తీసుకురాలేదు కనీసం వీల్ చైర్ పైన కూడా తీసుకురాలేదు.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్-2-తెలంగాణ పత్రిక:- నిర్మల్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కోసం బాలింతను వేరే హాస్పిటల్ కి తీసుకెళ్తున్న సమయంలో ఒక చేతిలో మూత్రానికి సంబంధించిన బ్యాగ్ తో పాటు మరోవైపు కడుపునొప్పితో బాధపడుతూ నిమిషానికో అడుగు వేసుకుంటూ అలానే నడుచుకుంటూ వచ్చి 108 వాహనంలో ఎక్కే ప్రయత్నం చేసింది కానీ ఆ నొప్పులను భరించలేకపోవడంతో తనతో ఉన్న తన భర్త బాలింత తండ్రి దగ్గరే ఉండి అతి కష్టం మీద 108 వాహనంలో ఎక్కించారు ఆస్పత్రిలో పనిచేసే వారు మాత్రం బాలింత మరో చోటికి వెళుతున్న తరుణంలో తనకున్న నొప్పిని ఏమాత్రం ఆలోచించకుండా మాకేం సంబంధం లేదు అన్నట్లు నడిపించుకుంటూ 108 వాహనం వరకు తీసుకొచ్చారు. అప్పటివరకు అంతా బాగానే ఉన్నా 108 వాహన సిబ్బంది సైతం ఆ బాలింతను ముట్టలేదు కదా ఆ



వాహనంలో ఎక్కించే సహాయం సైతం చేయకపోవడం అక్కడ వారిని బాధకలిగించింది. ఈ తతంగమంతా మా హాస్పిటల్ నుండి వెళ్లిపోతున్న వారే కదా.. మాకేం సంబంధం..! అనే రీతిలో ప్రసూతి ఆసుపత్రి సిబ్బంది వ్యవహరించిన తీరు మాత్రం బాగోలేదని ఈ చిత్రం చూస్తేనే తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి ఘటనల వల్లే అనర్థాలు జరుగుతున్నాయని తెలిపేలా సిబ్బందికి తెలియజేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సెకండ్ నేషనల్ ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో మాంటిసోరి విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి) అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గ్లోబల్ సోటోకాన్ ఇండియా బిఎంఆర్ వరంగల్ వారి ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కరాటే మాస్టర్స్, మరియు 2000 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో నర్సంపేట మాంటిసోరి విద్యార్థులు 12 సంవత్సరాల విభాగంలో పెండ్యాల



హన్సిక గోల్డ్ మెడల్ సాధించగా, 7 సంవత్సరాల విభాగంలో కూసా హరిణి కాంస పథకం సాధించారు, ఇట్టి విద్యార్థులను స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఎర్ర ఊర్మిళ వ్యాయామ ఉపాధ్యాయుడు విజేందర్, సర్టిఫికెట్, బహుమతులతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పెండ్యాల రమేష్ లావణ్య, కూస బిక్షపతి రాధిక ఉపాధ్యాయులు సామెల్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.....

# దుబ్బ మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్న ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణం ధర్మారం లో జరిగిన దుబ్బ మల్లిఖార్జున స్వామి వారి జాతరలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం

**- మాస పత్రికకి పంపేందుకు ముహూర్తం ఖరారు కాలేదేమో..!**
**- మండలాలకి పంపే పుస్తకాలని జిల్లా పంచాయతి కార్యాలయంలో డంప్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 2-తెలంగాణ పత్రిక:- డిసెంబర్ నెల వచ్చినప్పటికీ అక్టోబర్ మాసపత్రిక ఇప్పటికీ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోనే గుట్టలుగా పడి ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రతినెల తెలంగాణ ప్రభుత్వం 20 రూపాయలు ఒక పుస్తకంపై ఖర్చుపెట్టి ముద్రణ చేసి ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాల తీరు అభివృద్ధి పనులు ప్రదేశాలతో పాటు మరికొన్ని అంశాలను జోడిస్తూ ఆ నెలలో జరిగిన పనులను శంకుస్థాపనలను వివరించే విధంగా ముద్రణ చేసి అధికారులకు తెలిసేలా ఉండాలని తెలంగాణ మాస పత్రికను విడుదల చేస్తుంటుంది అలా అక్టోబర్ మాసపత్రిక డిసెంబర్ రెండవ తేదీ వరకు జిల్లా పంచాయతీ కార్యాలయంలోనే డంపు చేసి ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్రస్థాయిలో జరిగిన పలు అంశాలను కింది స్థాయిలో పనిచేసే అధికారులకు తెలియాలి అనే ఆలోచనతో ప్రభుత్వం మాసపత్రికను విడుదల చేస్తూ ఉంటుంది అలా ఇప్పటివరకు ప్రతి మండలానికి పంపించాల్సిన పుస్తకాలు నవంబర్




నెల గడిచిపోయి డిసెంబర్లోకి అడుగుపెట్టినప్పటికీ ఇప్పటివరకు ఆయా మండలాలకు పంపిణీ చేయకపోవడం పట్ల అధికారుల అలసత్వం ఏంటి అన్నది స్పష్టంగా కనిపిస్తోంది అని సోమవారం వచ్చిన పలువురు ప్రజలు వాటిని చూసి అనుకుంటున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 2. రుద్రూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్ అందజేశారు.56 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు స్కేలు పంపిణీ చేశారు. గతంలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేసిన వనజ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీంద్రబాబు, ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు దస్తగిరి, భవాని పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**-జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-02 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 10న ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న తొమ్మిది వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 6 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్, 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టుల నో కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు డిసెంబర్ 10న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు.ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ జనరల్ మెడిసిన్, మత్తు వైద్య నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రుగొండ బాంబో క్లస్టర్ ను పరిశీలించిన ఇండస్ట్రీ ఫౌండేషన్ వారి బృందం





చంద్రుగొండ మండలం డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఉన్న చంద్రుగొండ బ్యాంబో క్లస్టర్ ను పరిశీలించన ఇండస్ట్రీ ఫౌండేషన్ పూణె మహారాష్ట్ర , ఇండస్ట్రీ ఫౌండేషన్ తరఫున డాక్టర్ శ్రీకాంత్ వాసుదేవ్ (సీనియర్ సైంటిస్ట్ ప్లాంటేషన్) మరియు వారి బృందం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వారి ద్వారా చంద్రుగొండ బ్యాంబో క్లస్టర్ ను బ్యాంబో క్లస్టర్ సభ్యులు మరియు స్థానిక ఎంపిడిఓ తో కలిసి సందర్శించడం జరిగింది. స్థానికంగా దొరుకుతున్న వెదురు రకాలు మరియు వాటి ఉత్పత్తులు, ఉపయోగాలు గురించి తెలుసుకోవటం జరిగింది. వెదురు నర్సరీ ను పరిశీలించి వెదురులో గల రకాలు మార్కెట్ కు అనువైన వెదురు ఉత్పత్తులు గురించి పరిచయం చేసి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎంపిడిఓ అశోక్ , భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, కలెక్టర్ సిసి గణేష్ , బెండాలపాడు బ్యాంబో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, మల్లం కృష్ణయ్య, కారం అన్వేష్, పద్ధం భద్రయ్య, ఉపాధి హామీ ఫీల్డ్ మరియు టెక్నికల్ అసిస్టెంట్లు, బెండాలపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి రోహిత్ , పోడియం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చంద్రుగొండ మండలం డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక )అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ నందు ఉప్పతల బసవయ్య దశదిన కార్యక్రమం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోజ్య నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ,కాంగ్రెస్ నాయకులు ఓర్సు రామకృష్ణ తేజావత్ రాంబాబు, ఆంగోత్ రమేష్ , చల్లా నరసింహారావు, బోడ శీను , రాయల నరసింహారావు మరియు ఇతర



కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న సదరం స్లాట్ బుకింగ్

-డి.ఆర్.డి.ఓ. - రవీందర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-02 (తెలంగాణ పత్రిక): దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం డిసెంబర్ 3న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, సదరం క్యాంప్ మొదటి గురువారం డిసెంబర్ 5న, మూడవ గురువారం డిసెంబర్ 19న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో, రెండవ గురువారం డిసెంబర్ 12న, చివరి శుక్రవారం డిసెంబర్ 27న గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పెద్దపల్లి జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు డిసెంబర్ 5న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు డిసెంబర్ 19న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు డిసెంబర్ 12న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు డిసెంబర్ 27న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దివ్యాంగులు డిసెంబర్ 3న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్ష కాపీ,ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని అన్నారు.కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు డిపార్ట్మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ (ఎస్.ఎం.ఎస్.) ద్వారా వస్తాయని, అట్టి మొబైల్ ఫోను తప్పనిసరిగా క్యాంపుకు తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉన్నత విద్య.. ఉత్త ముచ్చటేనా?

- ఇంటర్‌తోనే అటకెక్కుతున్న చదువులు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం విద్యార్థుల నిరీక్షణ
- చదువు'కొనే' స్థోమత లేక మాధ్యమిక విద్యతోనే సరి

చరకలు విలేఖరి, ముస్తాబాద్, డిసెంబర్ 2ముస్తాబాద్ మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అనేకమంది పేద విద్యార్థులు ఇంటర్‌తోనే చదువును ఆపేస్తున్నారు.ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. పట్టణ ప్రాంతాలకు దూరంగా ఉన్న మండలాల్లో డిగ్రీ కళాశాలలను నెలకొల్పుమని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు పోస్ట్ కార్డులతో, కరపత్రాలతో ,బ్యానర్లతో నిరసనలు తెలిపినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో అనేకమంది విద్యార్థులు డిగ్రీ చదువు'కొన'లేక ఇంటర్‌తోనే ముగించేస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తల్లి దండ్రులు కష్టపడి ఇంటర్ వరకు చదివించినా అందుబాటులో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అక్కడి వరకే చదువును ఆపివేయిస్తున్నారు. ఇంటర్ తర్వాత చదువుకోవాలని ఉన్నా అందుబాటులో కళాశాల లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక ఇంటికే పరిమితమవుతున్నారు. కాస్త ఆర్థికంగా ఉన్న విద్యార్థులు పట్టణ ప్రాంతాలైన సిద్దిపేట, సిరిసిల్ల, కామారెడ్డి, దుబ్బాక ,హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లి చదువుతున్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలు రాసి ఇంటర్‌లో ఉత్తీర్ణుల య్యారు. వీరంతా డిగ్రీలో చేరేందుకు ఆసక్తి ఉందంటూ తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. మండలంలో 16 గ్రామపంచాయతీల్లోని గ్రామాల వారు మండల కేంద్రానికి చేరుకోవాలంటే సరైన సదుపాయాలు లేవు. ఇక పట్టణాలకు వెళ్లి చదువుకోవాలంటే ఇబ్బంది అవుతుందంటూ విద్యార్థులు వాపోతున్నారు. ఇటువంటి చోట డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద,గిరిజన విద్యార్థులకు ఎంతగానో మేలు చేకూరే అవకాశం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కొందరు విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో చదువును కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా బాలికలు మాత్రం చదువును ఇంటర్‌తోనే ఆపేస్తున్నారు. ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రులు పట్టణప్రాంతాల్లో బాలికలను చదివించలేక ఇంటి వద్దనే ఉంచుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. చదువుకోవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం అవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతోనే గ్రామాల్లో బాలికలు చదువుకు దూరం అవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన కమిటీ చైర్మన్ చింతోజ్ బాలయ్య డిమాండ్ చేస్తున్నారు. అనంతరం పద్మ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నత విద్యను ప్రోత్సహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో విద్యాకుసుమాలు వికసించే అవకాశాలు ఉన్నాయి. అయితే పాలకులు పలుసార్లు



విన్నవించుకున్న ఉన్నత విద్య పట్ల ఆచరణలో అమలు చేయడం లేదని అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతూనే ఉన్నారు. మారుమూల మండలమైన ముస్తాబాదులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే మండలాలతో పాటు పలు గ్రామాల వారికి సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషిచేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలంటూ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చింతోజ్ బాలయ్య,మాజీ ఎంపీటీసీ కామిటికారి పద్మ,హరిబాబు, చింతోజు భాస్కర్,ఎదునూరి రామచంద్రం,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- డిమాండ్ కు అనుగుణంగా అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లను సిద్ధం చేయాలి
- ముఖ్యమంత్రి సభ నిర్వహణ స్థలంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-02 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం వద్ద విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద రంగంపల్లి సబ్ స్టేషన్ సమీపంలో) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ ఎం.డి వరుణ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లక్ష మంది ప్రజలతో భారీ బహిరంగ సభ డిసెంబర్ 4 సాయంత్రం పెద్దపెల్లి జిల్లాలో జరుగనున్నందని, ఈ కార్యక్రమానికి ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి హాజరవుతారని, ఇక్కడ అవసరమైన విద్యుత్ సంబంధిత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పార్కింగ్ వద్ద అవసరమైన లైటింగ్ ఉండేలా చూడాలని, కార్యక్రమ నిర్వాహణకు వీలుగా అవసరమైన లోడ్, డిమాండ్ తట్టుకునేలా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. లైటింగ్ కు వైరింగ్ పనులు సజావుగా పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. సభాస్థలి వద్ద అదనపు ట్రాన్స్ ఫార్మర్లను సిద్ధం చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం కల్గకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమం సాయంత్రం జరుగుతున్న నేపథ్యంలో వెలుతురుకు ఎటువంటి సమస్య లేకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని అన్నారు. స్టేజ్ పై బ్యాక్ గ్రౌండ్ లో ఎల్.ఈ.డి స్క్రీన్, ఆడియో సిస్టం లకు విద్యుత్ కనెక్షన్ పక్కాగా అందించాలని అన్నారు.ముఖ్యమంత్రి పాల్గొనే సభలో (గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్



తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభాస్థలి వద్ద పార్కింగ్ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ గంగయ్య, కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ %ద%బి భావ్ సింగ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 2) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ వి.విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ కాలుష్య- నియంత్రణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమం రసాయన శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి. వి.వాణి యొక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ వాతావరణ కాలుష్యం ఎలా ఏర్పడుతుంది, కాలుష్య రకాలు కాలుష్యం నివారించడంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.కాలుష్యాన్ని నివారించుటలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచి కాలుష్య రహిత భారతదేశాన్ని నిర్మించాలని,విద్యార్థి విద్యార్థుల చేత కాలుష్య-నివారణ కు సంబంధించిన పోస్టర్లు విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ కుమార్ కే.వీ బిక్షమయ్య,,శ్రీనివాస్, మనోహర్, శైలజ, భార్గవి, దీపిక, మహేష్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్య పడిపూజ పుష్పాభిషేకం...

- మాలె సుజాత కనకయ్య

నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు ఈరోజు డిసెంబర్ 2 2024 సోమవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్ష కార్యవర్గ బృందం కార్య నిర్వహణలో దివ్య పుష్పాభిషేక పడిపూజ దాతలు మాలే సుజాత కనకయ్య దంపతుల కుమారులు రవి సరిత, రాజేష్ సునీత, సంతోష్ లక్ష్మి నరేష్ దంపతుల కూతురు అల్లుడు రజీన్ సుమలత కుటుంబ సభ్యులు ఆలయం నుండి నూతన వస్త్రాలు ధరించి స్వామివారి విగ్రహాన్ని దాతల శిరస్సుపై అలంకరణ చేయగా పదునెట్టాంబడి పై ఆశన్నం చేయగా దివ్య పడిపూజ నెయ్యి పాలు పెరుగు, పంచామృతం, చందనం, విభూది అభిషేకలతో అభిషేకం చేయగా రకరకాల పుష్పాలచే అభిషేకం చేయగా స్వామివారి నైవేద్యం శిరస్సుపై ధరించి స్వామివారికి ఆరగిస్తూ మాలాధార స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. అన్న ప్రసాద దాతలు బుచ్చ మాలతి ప్రసాద దంపతుల కుమారుడు సిద్ధార్థ జన్మదిన వేడుక ఉమాశంకర్ ఇండస్ట్రీస్ రాజపేట కోమండ్ల భూపాల్ రావు మాదాని వెంకటేశ్వర్ ఆచార్య డిగ్రీ కాలేజ్ చైర్మన్ జీజుల సాగర్ ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య చెకలం కృష్ణమూర్తి పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామనారాయణ భజన శింగిరికొండ వేణుగోపాల్ పెళ్లి శ్రీనివాస్ ఆకుల ప్రభాకర్ దొడ్డ వేణు మల్యాల రాజు ఆలయ అర్చకులు గురుస్వాములు ఆలయ గుమస్తా దేశి రాము శ్రీధర్ మద్రి రాజు



దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అటవీ చట్టాలపై అవగాహన సదస్సు..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 2) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరింటాల గ్రామములో అటవీ ప్రాంతంలో వ్యాపించే మంటల నివారణ పైన చర్చలు. వన్యప్రాణి సంరక్షణ కొరకు అటవీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ లో జరిగే సంఘటనలపై వివరిస్తూ వాటి అనుగుణంగా ఉన్న చట్టాలను ఆ ప్రాంత ప్రజలకు వివరించారు ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ అంజలి అటవీ బీట్ అధికారి ఈ రమేష్ మరియు వారి సిబ్బంది తోపాటు ఆ ప్రాంత ప్రజలు పాల్గొనడం జరిగింది

# హమాలీల కూలీ రేట్లు పెంచాలి...

- రైస్ మిల్లులలో ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి
- మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత

నర్సంపేట డిసెంబర్ 2( తెలంగాణ పత్రిక ప్రతినిధి) మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో ధర్నా నిర్వహించి మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యం దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా





అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావడం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెల్టుకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి, 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు, నాయకులు బలయ్య, వసయ్య, సాగర్, రవి బిక్షపతి, దేవరాజు, ప్రశాంత్, మధు, రవి, లింగయ్య కుమార్, అశోక్, బాబు, అఖిల్, సునయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రావీణ్య నాటిన మొక్కను నేడు సంరక్షిస్తున్న ప్రేమికుడు సమ్మయ్య



నర్సంపేట డిసెంబర్2( తెలంగాణ పత్రిక ప్రతినిధి) జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నాడు కలెక్టర్ ప్రావీణ్య తో మేడిపండ్ల మొక్కను తన బాల్య మిత్రులు పనస పండ్ల మొక్కను వారితో నాటడం జరిగింది. నేడు జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మొక్కలు ఏపుగా పెరగడం కోసం సంరక్షణ చేసి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ.. కాలుష్యం నివారించడానికి దుర్వాసనను ఆకర్షించుకుని స్వచ్ఛమైన గాలి రావడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు.నాడు నాటిన ఈ మొక్కలు భవిష్యత్ తరాలకు ఫల వృక్షాలు కావాలని మంచి వాతావరణం అందించాలని భగవంతుని వేడుకుని వన ప్రేమికుడు సమ్మయ్య ప్రజలందరికీ కాలుష్య నియంత్రణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా ఆశీర్వాదంతో గెలిచి ప్రజలను మోసం చేస్తావా..?

### - రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### - కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో చార్జి షీట్ విడుదల

నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక):ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రజలనే మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. సోమవారం బైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టి బడుగు బలహీన వర్గాల వారికి మోసం చేశారన్నారు. మూసి ప్రక్షాళన అంటూ, ఆర్ఆర్ టాక్స్ పేరుతో రేవంత్ రెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారని మండిపడ్డారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ అవినీతి చేస్తే హైడ్రా, మూసి ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ తో పోటీ పడీ మరీ అవినీతికి పాల్పడుతున్నారన్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి సీటులో కూర్చునే అర్హత లేనే లేదని తక్షణమే పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో గిరిజనులకు చెందిన 20 ఎకరాల భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, గుంట భూమి ఇవ్వకుండా చూస్తామని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. రైతు రుణమాఫీ ఇప్పటివరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహారాష్ట్రలో లాడ్ కి బహన్ పేరుతో మహిళలకు 1500 రూపాయలు ఇస్తే, మహాలక్ష్మి పథకంతో నెలకు 2,500 ఇస్తానన్న సీఎం మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మహిళల వద్దకు వెళితే కాంగ్రెస్ నేతలకు వారే గుణపాఠం చెప్తారన్నారు.

### మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పై మండిపడ్డ పటేల్...

ముధోల్ నియోజకవర్గంలో గుండెగాం వాసులు 18 సంవత్సరాలుగా పునరావాసం లేకుండా ఉంటే మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన విఠల్ రెడ్డి మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బాసర ఆలయ అభివృద్ధికి 42 కోట్ల నిధులు తెచ్చామని మంత్రి సీతక్కముందు ఫోటోలకు ఫోజులు ఇచ్చి మాజీ ఎమ్మెల్యే చేతులు దులుపుకున్నారన్నారు. నెల రోజులు గడుస్తున్నా నిధుల జాడ లేదన్నారు. 2027లో పుష్కరాలు వస్తున్నాయని బాసర ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు. తాను శాసనసభలో నియోజకవర్గానికి చెందిన అనేక సమస్యలను ప్రస్తావించడం జరిగిందని, బాసర ట్రిపుల్ ఐటీ, గుండెగాం పునరావాసం, 28 ప్యాకేజీ పనుల విషయమై మాట్లాడమన్నారు. 28 ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

### ముధోల్ నియోజకవర్గానికి రానున్నవి మంచి రోజులు ...

బిజెపి ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్ష చూపుతు, అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఈ విషయమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు అంతా కలిసి 30 నిమిషాల పాటు ప్రధానమంత్రికి



సమస్యలు వివరించడం జరిగిందన్నారు. వచ్చే బడ్జెట్ తర్వాత కేంద్ర ప్రభుత్వం బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తుందన్నారు. ఇక్కడ బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో వివక్ష చూపుతూ, ఢిల్లీలో ప్రధానికి, కేంద్ర మంత్రులను కలుస్తూ నిధుల కోసం వంగి దండాలు పెడుతున్నారన్నారు.

### ప్రభుత్వం వైఫల్యాలపై ఈనెల 5న భారీ బహిరంగ సభ...

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతటా నిరసనలు తెలిపి ఈనెల 5న ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ రాజేష్ బాబు, జిల్లా సహా కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన హామీలు మరచి 6 అబద్ధాలు 66 మోసాలు చేసింది..

### - బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు.

హుజురాబాద్ డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని గంగిశెట్టి రాజు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా కమలాపూర్ నుండి హుజురాబాద్ టౌన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించటం జరిగింది. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని గంగిశెట్టి రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి కరుణాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి,



నల్ల సుమన్, కమలాపూర్ అధ్యక్షులు అశోక్రెడ్డి, వీణవంక అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ అశోక్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్,హుజూరాబాద్ పట్టణ కమిటీ, బూత్ అధ్యక్షులు జిల్లా పదాధికారులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం సి.ఎం ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి

పాలకుర్తి,డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి అక్క బాగున్నావా అంటూ ఝాన్సీ రెడ్డిని అప్యాయంగా పలకరించారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిని పలకరిస్తూ యంగ్ లీడర్ అంటూ సంబోధిస్తూ పాలకుర్తి ఐలమ్మ అని ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం..సంక్షేమం కోసం చేయూతను అందించాలని, పెండింగ్ లో ఉన్న పనులు, రైతుల రుణ మాఫీ, కెనాల్ కాలువలు,పూర్తి రోడ్ల మరమత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే



యశస్విని రెడ్డి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# కూతకుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరం

### 27 పురుషులకు ఆపరేషన్లు

వేములవాడ, డిసెంబర్ 02.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో కూతకుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్(%చీూఎ%) శిబిరం లో వేములవాడ ఏరియా హాస్పిటల్ యందు పురుషులకు డాక్టర్ పెంచలయ్య%ఙజనూ%, డాక్టర్ వసంతరావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమేష్ లతో కలిసి జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన 27 మంది పురుషులకు%చీూఎ% ఆపరేషన్లు సోమవారం రోజున చేసినారు.



# ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం..

### -ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం..

### - గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

( గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 2) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ ఒకటవ తారీఖును పురస్కరించుకొని "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం"ను జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్. కె.వి. బిక్షమయ్య ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయలక్ష్మి అధ్యక్షతన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, ఎయిడ్స్ వ్యాధి రహిత భారతదేశం గా తీర్చిదిద్దుటలో మీ యొక్క పాత్ర ఎంతో అవసరము అని, అందుకు ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సూచించారు. అదేవిధంగా జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్.కె. వి బిక్షమయ్య మాట్లాడుతూ ఈ వ్యాధిపై అవగాహన కోసం 1988 నుంచి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను జరుపుకోవడం జరుగుతుందని, ఈ వ్యాధి ఏ విధంగా విస్తరిస్తుందో, నివారణ, పాటించవలసినటువంటి



జాగ్రత్తలు తదితర అంశాల గురించి వివరించి ప్రతి ఒక్కరు ఈ వ్యాధి పై శాస్త్రీయ అవగాహన కలిగి ఉండి,సమాజంలోని అపోహలను తొలగించి, ఎయిడ్స్ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలని విద్యార్థులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడే జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

### - ముంపు గ్రామాల ఐక్యవేదిక

సిరిసిల్ల, డిసెంబర్ 02. (తెలంగాణ పత్రిక):ముంపు గ్రామాల నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు కృతజ్ఞతగా ఆత్మీయ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ముంపు గ్రామాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. రేపు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు నిర్వహించే సన్మాన సభకు ముంపు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.వేములవాడ విలీన గ్రామం నాంపల్లి ఫంక్షన్ హాల్లో సభ



ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు

# నిజామాబాద్ లో నర్సింగ్ కాలేజ్ ప్రారంభం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక ) ప్రతినిధి డిసెంబర్ 02 నిజామాబాదు నగరంలో కొత్తగా నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మైనార్టీ ఛైర్మెన్ తాహిర్ బిన్ హుందాన్, నూడా ఛైర్మెన్ కేశ వేణు,కాంగ్రెస్ నాయకులు, గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డిరాజిరెడ్డి,ఆసుపత్రి సూపర్డెంట్ ప్రతిమారాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గత పాలకుల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

### - మండల పార్టీ అధ్యక్షులు ముఖ్య మంజీ నాయక్

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి సింగారపు సైదులు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 02గత పాలకుల అవినీతిపై విచారణ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ అన్నారు.మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన మన్యం శ్రీనివాస్ రెడ్డి అవినీతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ మాజీ జెడ్పిటిసి సింగారపు అరుణ సైదులు మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పరిపాలన చేసిన టిఆర్ఎస్ నాయకులు మండలంలో అరాచక పాలన కొనసాగించారని నాయకుల పై ప్రజలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారని అవినీతి పాలన కొనసాగించారని వారన్నారు. మఠంపల్లి మాజీ సర్పంచ్ గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ ను నాలుగు సంవత్సరాలుగా ఒక పరిశ్రమలో లీజు కుదుర్చుకొని



గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ భర్త ఆరోగ్య రెడ్డి, అప్పటి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముగ్గురు మండల కేంద్రంలోనీ సాగర్ సిమెంట్ పరిశ్రమ వారు మహిళా సంఘాల కోసం వితరణ రూపంలో ఇచ్చిన రెండు కుంటల స్థలాన్ని మన్యం శ్రీనివాస్ రెడ్డి పేరా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూమిని కబ్జా చేశారని అన్నారు గ్రామపంచాయతీ ద్వారా కొనుగోలు చేసిన దోమల పాగింగ్ మిషన్లు డ్రిల్లింగ్ మిషన్లు కాజేసారని ప్రజల సొమ్మును అప్పనంగా మింగి ఏమీ తెలియదు అన్నట్టుగా సోషల్ మీడియా ద్వారా పోస్ట్ పెడుతున్నారన్నారు ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో 90 లక్షలు గ్రామ పంచాయతీ సొమ్మును కాజేశాడన్నారు దానిపై విచారణ నడుస్తోందని అన్నారు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూరి బాబు మా లోతు సక్రు నాయక్ మూడవత్ కొండ నాయక్ మల్లికంటి బుచ్చయ్య కరీం అప్పారావు దుర్గయ్య గౌడ్ తులసి రామ్ నాయక్ లూర్దుమ్మ రెడ్డి అంతోన్ రెడ్డి పిచ్చిరెడ్డి ఎల్లారెడ్డి భూక్య కొండ నాయక్ కృపానందం రాయలు శౌరి గోపయ్య వెంకటేశ్వర్లు ఏసమల్ల రాములు మోడెలింగయ్య రవీందర్ నాయక్ వల్లపు దాసు హనుమంత తదితరులు పాల్గొన్నారు